

శ్రీ సద్గురుభ్యో నమః

పెద్దల వాక్యములు

సేకరణ :

శ్రీ నిరంజనము రేనాటి వీరారెడ్డి గారు

1981



శ్రీ సద్గురుభ్యోనమః

పెద్దల వాక్యములు

సేకరణ :

శ్రీ శ్రీ శ్రీ రేనాటి వీరారెడ్డి గారు

1981

ప్రతులు : 1000

మూల్యం :

రు. 3-00

ముద్రణ :

శ్రీ అంబికా ప్రింటర్స్
కడప - 516 001



శ్రీ నిరంజనము రేనాటి వీరారెడ్డి గారు

ఎగువ రామాపురము

శ్లో॥ వాచాతీతం మనోతీతం ఆత్మాతీతం నిరంజనం
నాదబిందు కళాతీతం తస్మై శ్రీ గురవే నమః

తొలిపలుకు

మా గురువు గారైన శ్రీ శ్రీ శ్రీ నిరంజనము రేనాటి వీరారెడ్డిగారి కరుణ వలన శిధిలావస్థలో నుండి దొరకని కొన్ని వాక్యములను సేకరించి ముద్రణ చేయడమైనది.

ఇట్లు,

గురుపుత్రులు

వేమన

సీ॥ సకల వేదంబుల సారమై విలసిల్లు
సద్గురు వాక్యంబు సత్యముగను
మదిలోన సద్భక్తి మరువక చేసిన
మమతలు విడునయ్య మహినియందు
చిత్త విభ్రమ బాసి చిన్మాత్ర మందంగ
జేరి కొల్చిన ముక్తి చేరువగును
హరిహరాదులకైన యలవిగానిది బయల్
యనుభవవేద్యమై యలరనగును

గీ॥ అట్టి సద్బోధ మర్మంబు నరయవలెను
మనసులో కల్మషంబులు మానవలెను
శీఘ్రకాలంబులో ఆత్మసిద్ధిగలుగు
విమల గుణరాజ యోగీంద్ర వేమనార్య॥



వలయువారు ।

శ్రీ నిరంజనము రేనాటి వీరారెడ్డి గారు

(వయా) కలసపాడు

బద్వేల్ తాలూకా

కడప జిల్లా - 516 275

* *

శ్రీ వెంకటరామిరెడ్డి గారు

గుడిపాడు గ్రామం మరియు పోస్టు

(వయా) దువ్వూరు

కడప జిల్లా - 516 175

* *

శ్రీ యిాపూరు సుబ్రమణ్యము గారు

38/3-ఏ. మించిన్ బజారు

కర్నూలు - 518 001

పై చిరునామాకు వ్రాసి తెప్పించుకొనవచ్చును.

విషయసూచిక

శ్రీ సద్గురు భ్యోనమః

సాందీప వాక్యములు

1. ఆత్మైక్యా శరీర రహితం యస్త్వాత్మా శరీర మితిశ్యతే-
గురు వాక్యం చేతనే వినేది అనేది చెప్పేది పాయ. యీ శరీర మందు లేనిది అడుగదు వినదు చెప్పదు. వంచన రహితమైన శిష్యుకు వచ్చి అడిగితే మంచివారు యీ శరీరమందు లేక అంతట చెలింపక యుందురు. కాన యీ శరీరమందు లేని స్వరూపాంభర నిర్గుణం వున్నది యిట్టి జీవేశ్వరులకు మూలం లేక పాయ. అంటే మూలం మాయ తోటే పోయినది. అని చూతాము. సార్వకాలం వక్కతీరే ఆయ. సూన్యమనే వాక్యము లేక పాయ. స్వతస్సిద్ధమై అచలమే నిలచెను. తానే తాను అనేఅనుభవము లేక యుండె. యీ శరీరమందు వున్నది లేకపోవడమే పరమ శాంతి.

2. గురు వాక్యము చేత బ్రహ్మ భ్రాంతియు లేక త్రిపుటికి మూలం లేక పాయ. గనుక యిదే భ్రాంతిలేని పరిపూర్ణము. యీ శరీరమందు వున్నది అనే భ్రాంతి లేక తనకు తానే అంతటాయుండె. ఆది మధ్యాంత రహిత మాయ. కాన ప్రయత్నం చేసేది పాయ. గురుస్వామి మహత్తు యేమని చెప్పవలె. శక్యము కాదు. బదులు లేదు.

3. అక్కడ జ్ఞప్తి అంటావా యెరుక లేదు. అజ్ఞానానికి మూలం లేక పాయ. అందుకే యెరుక మరుపులు లేనిది యీ శరీరమందు లేకనే యున్నది. యీలాగు చెప్పినవారే అధికులు. యీ శరీరమందు లేక వున్న వారికంటే అధికులు లేరు. యిదే పరమ రహస్యం.

4. వున్నది అనేది లేదనేది లేక పాయ. వున్నదే వుండె. సార్వ కాలం వక్క తీరే. దేవతా భ్రాంతి వీడి దయ్యం విడిచి పాయ. గురువాక్యం యిటువంటిది. ఎట్లన. వున్నదంటివా యెరుక యెరుగదు. లేదంటివా యెరుకలేదు. యీ శరీర మందు లేక వున్నది మాటే అడదు. చూడటం యెలాగు. వినుట యెవ్వరికి. గాన గురువాక్యం చాత యీ శరీరమందు వున్నది పాయ. లేనిది లేక పాయ. యిక వున్నది ఎన్నటికి చెలించదు. రాదు. పోదు. యిటువంటిది శరీరమందు వున్న ధాని కంటే వేరే. అదే ఆది. అందుకే క్రియాశూన్యం.

5. కర్మానకు మూలం లేదు. గనుక సార్వకాలం క్రియాశూన్యమే. అవస్తలకు మూలం లేదు. కనుక సార్వకాలం ఒక్క తీరే. జగత్ వ్యాపకము జగత్తు తోటే పాయ. వ్యాప్యా వ్యాప్య కానకు వేరే వున్నాడు. ఈ శరీరమందు లేక అంతటా వుండును. అదే ప్రకాశరహితం.

6. బ్రహ్మ విష్ణు మహేశ్వరులకు మూలం లేక అత్యంత విలక్ష ణమే వున్నది. ఈవిలక్షణం సూర్యునియందు చీకటి వున్నట్లు శరీరమందు లేని నిజం వున్నట్లు సార్వకాలం లేక పాయ.

7. విద్యా విద్యలకు వున్నది మూలం గాక వున్నదాని యందు నిప్పుకు చెదులు తగిలినయట్లు విమర్శ రూపిణి అయిన విద్య తగిలియున్నది. అది స్వతసిద్ధమై తనకు తానే యున్నది. అది అక్షర పర బ్రహ్మము కంటే వేరే. అందుకే నిజ స్వరూపం. ఈ శరీరమందు లేక యున్నది. అహం బ్రహ్మం అనే అనుభవము లేనిదే నిజస్వరూపము.

8 యీ శరీరమందు వున్నది లేక వున్నది కనుక గురువాక్యం చాత కల్పనా రహితం అయె. అనుభవము లేని అనుభవము సార్వకాలం వక్క తీరే. అహం బ్రహ్మాస్మి అనే అనుభవము లేక యీ శరీరమందు లేకున్నట్టే వుండును. కాన ఈ వున్నది కార్యము కాదు. కారణము కాదు. ఈ శరీరమందు లేక వున్నది గనుక ఈ శరీరమందు వున్న సాక్షిణి మాయ రహితం అయినది అచలమనే పరిపూర్ణం. ఈ శరీరమందు లేని దాని జాడా ధ్యానం యెన్నటికి లేదు.

9. సకల చింతలు గల పరబ్రహ్మ లేకనే కావలె. యీ శరీర మందు వున్నది అహం బ్రహ్మ అనే అనుభవమే మూల మాయ, చైతన్యం అని యెరిగేది. ఈ సర్వాన్ని గుర్తెరుగనిదె కనుక పరిపూర్ణం. చైతన్యం దానికంటే మాయ వేరు లేదు గనుక యిదే సర్వానకు అదిష్టాణం, సర్వానకు కారణ కార్యమున్ను. వున్నది ఈ శరీరమందు లేక వున్నది. గనుక ప్రకృతి పురుషరహితమైనది అంతటా ఉన్నది గనుక ఈ శరీరమందు యెన్నడూ లేదు. పూర్ణచైతన్యమే మూల మాయ అని గుర్తెరిగే చైతన్యం వున్నదని భ్రాంతి వివర్తనం. వున్నదాని కంటే వేరుగా వున్నట్టు తోస్తోంది కనుక పర బ్రహ్మమే వివర్తనం. ఈ శరీరమందు వికారాలు లేవు. యిక మూల మాయ వున్నట్టు తోచితే వున్నదాని యందు దానికే తోచ వలె. యిట్టి మూల మాయా తీతం శూన్యం చేసినవారే సాంధీపు లని అనుకోవలె. లేకపోయెనా వారి శిష్యుడు భగవానులు కృష్ణుడని అనుకోవలె. వారే గురువులు, శిష్యులు. కాని రాముడు శిష్యుడు కాడు, వష్టసిలు గురువు కాదు. కోటి విధాల విచారించినా వారితో సమం కాదు.

10 బ్రహ్మైక వివర్తనము. ఈ శరీరమందు లేక వున్నదానికి సంకోచము లేదు. వికాసము లేదు. బ్రహ్మమనే తమస్సు తోచెను గాని వున్నదాన్కి తోచేది లేదు. వున్నదానికి బ్రహ్మ సమానము కాదు. ఈ శరిరమందు లేక వున్నది గనుక బ్రహ్మం కాదు. మాయకాదు. ప్రకృతి కాదు. అవిద్య కాదు. అజ్ఞానం కాదు. ఈ గుణములకు మూలం యెన్నటికి లేదు. ఈ శరీర మందు లేక వున్నది సగుణము కాదు. నిర్గుణము కాదు. అదే అది. ప్రకృతి పురుషునికీ వేరు యెన్నటికికాదు. సగుణమే నిర్గుణం. నిర్గుణమే సగుణం. గుర్తెరిగేది మహామాయ. అదే అజ్ఞానత్రయ మని గర్తెరుగుమా. అదే స్వరూప సంధానం—

11 అహం బ్రహ్మాస్మి అనే బ్రహ్మానుభవము అదే మహామాయ. నిజ మందు లేకనే తోచేది వివర్తనం. అదే యేలాగు వున్నదంటే సూర్యుని యందు చీకటి వున్నట్లు వుక్కుస్థంభాన్ని పురుగు తొలచినట్లు తొలుస్తుంది. నిప్పుకు చెదలు పట్టినట్లు తగిలింది. యింతేకాని ఈ శరీరమందు లేక వున్నదానికి వక్కటైనా వికారం లేదు. జన్మకర్మాలు లేవు. గనుక అది సాంధీపునికే యెరుక. తరువాత కృష్ణస్వామికే యెరుక. కాని మరి ఒకరు వున్నారని తోచదు.

12 జ్ఞాన వైరాగ్యాలు భ్రాంతితోనే వున్నట్టు తోస్తుంది. అహం బ్రహ్మాస్మి అనే అనుభవము నిశ్చయమాయెను. బుద్ధిమంతు లైనవారు అదే మూలమాయ అని యెరుగవలెను. బ్రహ్మ భ్రాంతి యంత పర్యంతం వుండునో అంత పర్యంతం మాయా రహితం కాదు. దీని మహిమ చెప్పశక్యంకాదు.లేనిది వక్కటి వున్నది. కనుక ఆ పరబ్రహ్మ వున్నట్టు యిక తోచదు. యిది గురువాక్యం చాత తొలగును.

13 వున్నదానియందు యీ గుర్తెరిగే చైతన్యము లేకవున్నట్లు తోచి, బ్రహ్మాది దేవతలు వున్నారని తనవంటి వారితో చెప్పుచుంచూ యుండును. గురువు చూపితే సూర్యునియందు చీకటి లేనట్లు యెన్నటికి లేకపోవును. లేకున్న వున్నట్లు వుండును. వున్నది పుట్టని చావనిది గనుక వుత్పత్తికి మూలం యెన్నడూ లేదు. గురుకృప గలిగినదాక సృష్టిభ్రాంతి తప్పదు.

14 అటు తర్వాత నిర్ణయము లేదు. రెండోది లేదు. కనుక బోదో వాభయ హేతుః అని వున్నది కనుక. ద్వితీయా ద్వైభయ భవేత్ అని శృతి వున్నది. కాన అబేధమే బేధమని అనుకోండి. బ్రహ్మమే మాయ యగు అహంకార స్వరూపము. గనుక అదిగాక జగద్విలక్షణమైన సాక్షిణి మాయామయమే విశ్వం. బ్రహ్మమే జగత్తు. జగత్తే బ్రహ్మం. అందరూ గుర్తెరిగే చైతన్య స్వరూపులే. అందుకే ఆత్మ అని యున్నది. గురువాక్యం లేక బ్రహ్మ భ్రాంతి పోదు. గురువాక్యం కలిగితే అప్పుడే బ్రహ్మ భ్రాంతితో కూడా జగద్భ్రాంతి సార్వకాలం లేకపోవును అందుకే గురువాక్యం కంటే అధికం లేదు. అటు తర్వాత వున్నదే వున్నది సార్వకాలం వక్క తీరే.

15 యీ శరీరమందు వున్నది తేకవున్నది కనుక అదే నిజ స్వరూపము. యీ గుర్తెరిగే చైతన్య స్వరూపము పుట్టక మునుపే స్వతస్సిద్ధమై చలించక పరిపూర్ణంగా యున్నది. గురు వాక్యం చాత సకల సంశయ రహితము తానే అవుతుంది. అటి వారి శిష్యులదేగాని మరి వకరికి వారి ప్రభావం తెలియదు.

16 చైతన్యమే రెండు సగుణము. నిర్గుణము. సగుణమే వుపాది. నిర్గుణమే చైతన్యమనే మాయ. యీ గుర్తెరిగే మాయోపాది లేనిదే శుద్ధమనే నిర్ణయము శుద్ధము కంటె అధికములేదు. చైతన్యమనే మాయోపాదికే శబల మని సౌజ్ఞ. గుర్తెరిగే చైతన్యమే సగుణ బ్రహ్మ, నిర్గుణ బ్రహ్మమున్ను. యిరువై ఆరోది పరమాత్మ. అదే పరమ పురుషుడు. పురుషుడు ప్రకృతి తోటే పాయ గనుక యీ శరీరమందు వున్నది లేకపోతే యిక సర్వత్రా వున్నదే వున్నది.

17 యీ శరీరమందు యెన్నడూలేదు. వ్యాప్య వ్యాపకము కంటె వేరే కనుక అనుభవము లేకనే స్వతసిద్ధమై వుండును. అదే యస్మాతర మత్ తోహ మక్షరాదపి చోత్తమ అని భగవ ద్వాక్యము వున్నది. గనుక అక్షర పరబ్రహ్మము కంటే వేరే అని సిద్ధాంతం. యింతేకాదు. క్షేత్ర జ్ఞా ఖ్యాత్మన అక్షరాదపి చోత్తమ. మూల ప్రకృతి కంటె వేరే నిజస్వరూపమే ప్రకాశం లేని ప్రకాశము. యిదే నిజానికి స్వభావము. పరబ్రహ్మము నిజమువలెనె అత్యంత గురు సాంప్రదాయ రహితులకు తోచును. ఆ నిజము శబ్దాతీతమై పరబ్రహ్మమై యున్నదానికి యేమి తొచదు. తోచేది శబ్దాతీతమగు పరబ్రహ్మమే కాని నిజము కాదు.

18 ఈ శరీరమందు వున్నది లేకవున్నది గనుక ప్రవృత్తికి నివృత్తికి మూలం లేదు. గురుసామర్థ్యము చేత వున్నదానికి సామర్థ్యము లేదు. అదే అది గనుక ముగ్గురికి మూలం లేదు. యెరుకే పరమేశ్వరుడు. యెరుకే మహాతత్వం. దానికి మూలం సూన్యం.

సకల అవతారాలకు మూలం శూన్యం. యెరుకే అవ్యాకృతం. అందుకే జ్ఞాన సామర్థ్యం యెరుకకే యిచ్ఛాశక్తి క్రియాశక్తి కద్దు. ప్రపంచములో యెరుకకన్న అధికములేదు. జ్ఞానమగు యెరుకకే అన్ని సామర్థ్యములు గలవు. దాని చేతనే వెర్రి దాన్నిజేసె. గురుకృప చేతగాని ఆ వెర్రి తిరుగదు. సాంధీపుని వంటి గురువు కావలె. కృష్ణస్వామి వంటి శిష్యుడు అయితే ఆ వెర్రి తిరుగుతుంది.

19 యెరుకకే త్రిపుటి అనే సాజ్ఞ. సకల సంశయాలు సకల సంకల్పాలు యెరుకకే. యెరుకలోనే సర్వం తోచును. అవస్థలకు మూలం యెరుకే. సర్వం జ్ఞప్తి అని మాయ అని ధృడం. సూర్యుని యందు చీకటి లేనట్టు నిజమందు వక్కటి అనేది రెండు అనేది యెన్నడు లేదు. గనుక గురుకృపచేత యీ మూల మాయ సార్వకాలం లేకపావును.

20 మరియేమి వున్నదంటే అహం బ్రహ్మాస్మి అనే మూల మాయ క్షేత్రజ్ఞ స్వరూపమనే మూలమాయ కనుక యిరువై అయిదో తత్వమనే ఆత్మ. యీ ఆత్మనే పరబ్రహ్మ స్వరూపం అన్నారు. అయమాత్మ బ్రహ్మ అనే శృతి వున్నది. కనుక పంచవింశ త్యాత్మాను భవతి అనే శృతి వుండనే వున్నది. యిరువైఅయిదో వాడు జీవుడున్ను. యీశ్వరుడే జీవుడనే క్షేత్రజ్ఞ జీవాత్మే అక్షర పరబ్రహ్మము. యీ అక్షర పరబ్రహ్మమును యీ శరీరమందు యెవ్వరు లేకుండా చేతురో వారే అక్షర పరబ్రహ్మము కంటె అతీతులు. వారికి బ్రహ్మము వున్నదనే భ్రాంతి యెన్నడులేదు. ఈ శరీరమందు వున్నది లేక వున్నారు. సార్వకాలం వక్కతీరే. పుట్టలేదు. చావలేదు. వక్కటైనా వికారంలేక సార్వకాలం వక్క తీరుగానే యున్నారు.

21 అది యేలాగంటే వున్నది దేహాకారం యెన్నటికి కాదు. కనుక వున్నది వున్నట్టే వున్నది. ఈ శరీరం లేదు గనుక ఈ శరీర మందు యెన్నడు లేదు. స్వతసిద్ధమైన పరిపూర్ణము యెందులో ప్రవేశిస్తుంది. యెక్కడికి పోవును. యెక్కడికి వస్తుంది. గురు వాక్యం చాత ఈ శరీరమందు వున్నదాన్ని సార్వకాలం లేకుండా జేసేది కనుక ఒక్కటైనా భ్రాంతి లేక పోయె. ఇంతకంటే అధికం లేదు.

22 ఈ గుర్తెరిగే మూల మాయ యాలాగు వున్నదంటే సూర్యుని యందు చీకటి వున్నట్లు వున్నది. పుక్కస్తంభాన్ని పురుగు తొలచినట్లు తొలుస్తూ నిప్పుకు చెదులు పట్టినట్లు వున్నది. ఇటు వంటి దానిని లేకుండా చేతామని ప్రయత్నమే వున్నదానికి విఘ్నం. ఏలాగైనాకాని గురువు లేక నివారణ కాదు.

23 అందుకే శ్రీకృష్ణస్వామి సాందీపుని వద్దకు పోయితే దృష్టాంత రాలు చెప్పంగానే ఈ శరీరమందు లేక సర్వత్రా మరలా వున్న వాడై కట్టెల మోపులు మోసినాడు. అలాగే బలరాముడు కుచేలుడు. వసిష్టాదుల కంటే పెద్దలు బ్రాహ్మణులు కనుక సదాచార సంపన్నులు గనుక వారికి తలిదండ్రి లేక దేవతా భ్రాంతి లేక అగ్రవర్ణ సంబంధము లేక వున్నారు గనుక కల వారని దాని చేతనే వెర్రిచేసె. గురు కృపచేత కాని ఆ వెర్రి తిరుగదు. శ్రీకృష్ణస్వామివారికి వివరిస్తే స్వామి అనుకున్నాడు గనుక సాంధీపుని కంటే అధికులు లేరు. స్వామి యేలాగు వున్నాడో ఆలాగే కనుక్కున్నాడు గనుక తమరు ఆలాగే వున్నారు. యిద్దరికి ప్రపంచమున్నదని ఎరుకలేదు. లేదని ఎరుక లేదు. దాని స్పర్శ కూడా లేదు.—

24 ఈ శరీరమందు వున్నది లేక వున్నారు గనుక లేనిది లేక వున్నారు. ఆలాగు ఎవ్వరికి సూచనైతే వారల్లా అటువంటివారే. భావా భావ వర్జితం అని వున్నది గనుక అందుకే యిరువై ఆరో వాడు యాలాగు వున్నాడో ఆలాగే వున్నాడు. సాక్షిణి మాయ సార్వకాలం లేక వున్నాడు. వారికి యిరవై ఆయిదో వాడు సూర్యునియందు చీకటి లేనట్టు సార్వకాలం లేక వున్నాడు. వుక్కుస్తంభాన్ని తొలిచేటందుకు పురుగుకు యేలాగు శక్యము కాదో, నిప్పుకు చెదులు పట్టేటందుకు యేలాగు శక్యముకాదో ఆలాగే ఈ మూల మాయకు వారిని చేదింప చేసేటందుకు గానీ చెడగొట్టేటందుకు గానీ శఖ్యముగాదు.

25 వున్నది వున్నట్టే వున్నది. అది వ్యాపకం కాదు. గనుక అది కారణము కాదు. కార్యము కాదు. ఈ శరీరమందు యెన్నటికి లేదు. అది మధ్యాంత శూన్యం గనుక, జ్ఞానం లేనిది గనుక వ్యవహారానకు మూలం లేక పాయ. వ్యవహారం లేనిది నిజ స్వరూపం. యిట్టి నిజవస్తువు నిత్యనిర్గుణ నిరాకారం గనుక నిజభక్తులకు మోక్షరహితం జేసును.

26 మునిగిన వానిని బైటతీసి వెయ్యవలెను. మేలుకున్నవాడు నిద్ర బోయిన వానిని లేపినట్లు గురువాక్యంచేత మేలుకున్నవాడే నిద్ర లేనివాడు. వానికి నిద్ర లేదు. జాగ్రత లేదు. స్వప్నము లేదు. బ్రహ్మానుభవము లేదు. సార్వకాలం వక్కతీరే గనుక శరీర మందు వున్నది లేక వున్నది. కాన పరిణామ వికారములు లేవు. యీ వున్నది దేహాకారం యెన్నటికి కాదు. యీ శరీరమందు సూర్యునియందు చీకటి లేనట్లు జ్ఞానము యిందు లేదు. అది లేకుంటేనే శుద్ధ సంజ్ఞ మహాద్వైతమే శుద్ధం.

27 యీ గుర్తెరిగే చైతన్యమే అహంకారము. యిది లేకుంటే నిరహంకారము. యీ దేహమువల్ల యెరుక పుట్టెను. గనుక యెరుకే లింగ శరీరము. సత్వాస్సం జాయితే జ్ఞానము వున్నది గనుక యెరుకే అంతఃకరణ కాన ఈ శరీరమందు వున్నది అదే. యెరుక లేదు. కాబట్టి దృష్టాంతము లేదు. వక్కటి లేనిది వక్కటి వున్నది యెరుగదు. కాన యెరుక తాను కాదు. యెరుక సూర్యునియందు చీకటి వున్నట్టు వున్నది. గురు కృప చేత సూర్యునియందు చీకటి పోయినట్లు పోవును. అటు తర్వాత వక్కటైనా వికారం లేదు. కాన అభేద జ్ఞానం లేనిదె శుద్ధం.

28 అవస్థలకు మూలం యెన్నడులేదు గనుక యెరుకే స్వస్వరూప సంధానం. అదే మహా కారణదేహం. సర్వాన్ని గుర్తెరిగే యెరుకే తుర్యావస్థ. ఇట్టి యేరుక నేనుగాను. వికారములేని దేహమందు లేనిది సర్వత్రా వున్నది. వున్నదానికి అభిమానము లేదు. వున్న దానికి స్థానము లేదు. ప్రమాణము లేదు. వున్నది లేదు. గుణాలు లేనిది వున్నది. గురు వాక్యంచేత సర్వం తీసుకపాయ.

29 యెరుక కంటే విశేషములేదు గనుక వక్కటైనా వాసన లేనిది పరమానందము. గురు వాక్యముచేత వాసనక్షయము అయ. గురువాక్యం అటువంటిది. వున్నదానికి వక్కటైనా అవస్థలేదు. సుఖ దుఃఖ రహితం అయ. ప్రత్యగాత్మ అనే యెరుకే అభిమాని. యీ మహామాయ అనే క్షేత్రజ్ఞ స్వరూపము సూర్యుని యందు చీకటి లేనట్లే యీ శరీరమందు ఆత్మజ్ఞాన మనే ప్రత్యగాత్మ యెన్నడులేదో వున్నదానియందు బ్రహ్మం అనే మాట లేదు—

30 యెరుక ఎప్పుడు లేకపోతే అప్పుడే నామరూపములు లేకపోవును. యెరుక లేకుంటే జ్ఞానము లేదు. గనుక సర్వజ్ఞత్వం లేదు, కించజ్ఞత్వము లేదు. జ్ఞానము యెన్నడూలేదు. గనుక యేది వున్నదో అదే శుద్ధం. దానికి మొదలు కొనా లేదు. నామరూపములు లేదు. అదే అది.

31 యీ శరీశమందు వున్నది లేక వున్నది గనుక సార్వకాలం అదే వున్నది. మాట్లాడదు, చూడదు, వినుట ఎన్నడు సంభవించదు. త్రిపుటి యీలాగు వుండును. అందుకే ఈ శరీరమందు వున్నది యెన్నడు లేదు. వున్నదానికి అర్ధమాత్ర సాక్షి వున్నది. కారణము కాదు. కార్యాలకు మూలం యెన్నడులేదు. కనుక యెరుకతోటే నాదం పాయెను. చిత్తేనాదం. చిత్తేకళ. చిత్తే ఓంను. వకట్టి లెకుంటే అనేకాలు యెన్నడు లేవు. యీ శరీరమందు వున్నది లేక వుండడమే శుద్ధ ప్రసాదము —

32 యెంగిలి అన్నము ఎన్నటికికాదు. వున్నది ఎన్నడు తినేదికాదు. కనుక వకట్టీలేదు. అనేకాలు లేదు. బింబము లేదు. కనుక ప్రతిబింబము కాదు. ఈ శరీరమందు వున్నది లేక వున్నది. కనుక వ్యవహారం కించత్తు సంభవించదు. నిరాకార నిరాభాస మైన దానికి యేలాగు చెప్పను శఖ్యములేదు. యేమి చెప్ప కూడదు. సాధనములేని గురు సాక్షి.

33 భ్రమకు మూలం అహం బ్రహ్మాస్మి అనే జ్ఞప్తి రూపము గనుక వున్నదాని యందు సూర్యుని యందు చీకటి లేనట్టె పరబ్రహ్మ స్వరూపము యెన్నడూలేదు. భ్రాంతికి మూలం అదే గనుక గుణత్రయానకు మూలం అదే. వున్నదానికి వికారాలు లేవు

గనుక యీ పరంబ్రహ్మ స్వరూపము వంటిది యెన్నటికి కాదు. యెన్నిచెప్పినా గురు సాంప్రదాయము లేక వున్నట్టు పడదు.

34 యీ గుర్తెరిగే చైతన్యమునకు మాయాజ్ఞాన మని యున్నది. యీ గుర్తెరిగే శరీరము కంటే మునుపే నిజస్వరూపము తానే తానై స్వతసిద్ధమై యున్నది. ముఖ్య అరుంధతి వంటి నిరాలంభం. స్థూల అరుంథతి తోటే ప్రయోజనం వొడిశెను. ఈ శరీరమందు వున్న గుర్తెరిగే చైతన్యము విసర్జిస్తే నిరాలంభమే స్వతః శిద్ధం.

35 సాక్షిత్వం నిషిద్ధమని గుర్తెరిగేది స్థూల అరుంధతీ వంటిది గనుక దాని ప్రయోజనము తీరెను. ముఖ్య అరుంధతి దొరికె. గనుక యిది జ్ఞాపకం వస్తే అదే చైతన్యము. సకల వాసనలు యెరుకకే. అందుకే ఈ గుర్తెరిగే చైతన్యమనే పరబ్రహ్మ నీవు ఎన్నటికి కావు. అదే లేకుంటే యేలాగు వున్నదో అదే నిజ స్వరూపము. అదే అచలం. అదే శుద్ధం. కీర్తి. వక్కాణైనా బాధలేదు. గనుక శుద్ధం గుర్తెరిగే చైతన్యమని నమ్మకుమా. ఇది మహా రహస్యం. యింతకంటే అధికం లేదు.

యితి శ్రీ మద్గురు శివరామనామ దీక్షిత ప్రభావే. వేదాంత విచారణే సాధింప వాక్య ప్రకరణ సమాప్తము.



శ్రీ సద్గురువేనమః

అచలనిర్గుణతత్వ రత్నాకరము

శ్లోకం.

గురుబ్రహ్మగురోర్విష్ణు గురుర్దేవో మహేశ్వరః।
గురుస్సాక్షాత్పరబ్రహ్మం తస్మైం శ్రీగురువేనమః॥ 1

శ్లోకం.

అజ్ఞానతిమిరాంధస్య జ్ఞానాంజనశలాకయా।
చక్షురున్మీలితంయేన తస్మై శ్రీగురువేనమః॥ 2

శ్లోకం.

అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరం।
తత్పదందర్శితంయేన తస్మై శ్రీగురువేనమః॥ 3

శ్లోకం.

మన్నాద శ్రీజగన్నాథఃమద్గురు శ్రీజగద్గురుః।
స్వాత్మైవ సర్వభూతాత్మ తస్మై శ్రీగురువేనమః॥ 4

శ్లోకం.

సంసారవృక్షమారూఢాః పతంతినరకార్ణవే।
యస్తానుద్ధరితే సర్వాన్ తస్మై శ్రీగురువేనమః॥ 5

శ్లోకం.

సచ్చిదానందరూపాయ వ్యాపినే పరమాత్మనే ।
నమః శ్రీగురునాథాయ ప్రకాశానందమూర్తయే ॥ 6

శ్లోకం.

నిత్యానందం పరమసుఖదం కేవలం జ్ఞానమూర్తిం।
విశ్వాతీతం గగనసదృశం తత్వమశ్యాదిలక్ష్యం ।
ఏకంనిత్యం విమలమచలం సర్వదాసాక్షీభూతం ।
భావాతీతం త్రిగుణరహితం సద్గురుం తన్నమామి ॥ 7

ద్విపదార్థ దరువు

శ్రీకరగురుమూర్తి చిరకీర్తి పరుని
ప్రాకటంబుగమనః పద్మంబునందు
వికలతలేకుండ వినుతిజేసెదను.

సకల దైవతములను - సాంగముగ గొల్చు - సుకృత భావముచెల్లును - అకలంకమతితోడ నంబుధిలోగ్రుంక - సకల వాహినులలో స్నానమొనరించినటుల ॥ సకల ॥ 1

గుణయుత మార్గముల్ గొప్పగానున్న
గణయతి ప్రాసలక్షణములజోలి
గణుతింపగానేల ఘనమనస్కులకు.

గుణమేకారణమయ్యాని - గుడమునుబోలి - గుణమేకారణ మయ్యాని - గణయతి ప్రాసలక్షణముల దెందుకు - గుణయతి ప్రాసలక్షణమే భక్తుల కెపుడు ॥ గుణమే ॥ 2

గురుభక్తి నిరతంబు గురిదప్పకున్న
మరిగణమనబడు మహితాత్ములకును
సరిగానిచూట్కని సమరసమెపుడు.

యరయుటయొప్పు దాస్యము - అలాగేతిరిగి - యరయుట యొప్పుప్రాసము - పరమార్థమేవేళ పరిపాలించుట మదిలో - సరి యైన యతులనుచు చక్కగనెపుడు తనలో ॥ నరయుట ॥ 3

యెరకనెరుకైనట్టి యీ విశ్వమెల్ల
నెరుకయుమరపునై యెరుగంగరాని
యెరుకనుదాటిన వరమహాత్ములను.

యెరుకచేతనెవేడెద - యెరుకలోవేరే - యెరుకలేదనుచు గూడెద - యెరుకలోపలిమర్మ మెరుకచేతనెరింగి - యెరుకచేతనే దాని నెరిగింతుననె బుధుల ॥ నెరుకచేతనేవేడెద ॥ 4

పాపలెల్లనుగూడి పటుగతితోడ
నేపగిదినినాట లిలనాడగలరో
యాపగిదిగనేను నచలార్థబోధ.

ద్విపదార్థ దరువుగాగను - గురుశిష్యవాద - గుప్తార్థసార మెల్లను - సకలమనుచుజెప్ప సంకల్పించితీగ్రంథ - ముపముగ నుడునాపై కపటములేని మది ॥ ద్విపదార్థదరువుగాను ॥ 5

జగదుప్రకృతిగాక జనినట్టిపెద్ద
లగణిత గురుశిష్యులయి తామెవెలశి
నిగమార్థములనెల్ల నిటుబోధజేశి.

రిగదాయటంచుదామును - వినుమంచుజెప్పి - రిగదాయ
టంచునేనును - దగశిష్యునకుగురుడు దగబోధజేసేబలు - సొగసై
నదనుచుజెప్పి దగనగషడకజని॥ రిగదాయటంచు ॥ 6

వినవలె ముందరి వివరణమంత
వినినంతలో కోపమునువీడి కొంత
కనవలెజాడలు కల్పితంబంత.

వినుడీవీనులవేడెద - వినికనిమదిలో - గనుడీగతియంచు
బాడెద - వినకనుండుటలేల విననేమిదోషము - వనములెల్లను
తుదకువనధిలోగలయు నిజము॥ వినుడీ ॥ 7

సంసారమున చాలసంతప్తుడగుచు
హింసలపాలై సహించకనొకడు
సంశయంబేరీతి సమయునో యనుచు.

సంసారమునువిడచెను - సద్గురునిదివ్య - సంసర్గమున మిం
చెను - హింసజెందగలేనో హంసపరాత్మనాదు - సంశయములబాప
సరినీవేదిక్కటంచు ॥ సంసారమునువిడచెను ॥ 8

అనిబహురీతిగా నడలుచునుండ
వినయపూర్వకముగా వేడుచునుండ
ఘనభక్తిబాష్పముల్ గార్చుచునుండ.

గనికడకనులతో జూచి - ప్రియపుత్రయిటు - రమ్మనుచు దిగ్గునతాలేచి - గననినుబోలుశిష్యు ననిబల్కి మోదనమున - గొనుము యీగురుబోధ జనశంకలనివాని ॥ గనికడ ॥ 9

యేవాక్యమెరుగుట కేమికావలశి
మావద్దకునువచ్చి మము వేడనేల
నేవర్తనులమనియెంచి యున్నాడ

మీవిచిత్రములెల్లను - యేలాగన్పించే - నీవేదెలుపు మెల్లను - నీవేదెల్పినమాట నిలకడగనుగొని - మేమావలికథయిట్టిదని తెల్ప నూహించెద ॥ మీవిచిత్రములెల్లను ॥ 10

నేనెవ్వడనొకాని నానిజంబెరుగ
నీనిజంబిదియని నిక్కంబెరుంగ
దీనిగోరుచునను తెలివియునెరుగ.

నేనేమి యెరుగకున్నాడ - యెరుగనిదేదో - దానినేనెరుగ కున్నాడ - కాని నేనెరుగకున్న పోనియెరుగనిదేదో - దానియెరుగగా గోరి పూనియున్నాడగాని ॥ నేనేమి ॥ 11

వున్నదియున్నట్టులుండ జూపేదము
యిన్నిత్రోవల బోవనేటికినీవు
నిన్నుదెలియనిదాని నీకుదెల్పెదము.

అన్నా యీజోలి మానకు - యోగసాధన - లెన్నియాజోలికే బోకు - కన్నులుద్రిప్పిముద్ర లెన్నిజూతురోవాటి - కెన్నిరీతులున్నవో నీ-న్నిటి విడువవలయు ॥ నన్నా ॥ 12

అనుభవజ్ఞానంబులవి పనిగావు
ఆనుకూలమగుయుక్తులవి యేమిలేవు
తననుతాతెలిశెడి తత్వముల్గావు.

తననుతానెట్లుదెలిశేని - తనకేతాలేడు - తననుతానెట్లు గలశేని - అనరానికనరాని వినరానిమనరాని - ఘనమైనత్రోవదీని గనుము నీమనమొప్పిన ॥ తనను ॥ 13

అతిసౌఖ్యయగునట్టి యచలభావంబు
మతిలోవిచారించి మర్మంబులెరిగి
సతతమునొకరీతి సరసతనుండు.

గతిజెప్పనమ్మియుందువా - నమ్మకనన్ను - మతిదప్పికమ్మ కుందువా - పతితూలకొక్క తూరి బతిమాలనేదెల్పిన - సతమని నమ్మలేక నతిదుష్టులై తిట్టిరి ॥ గతిజెప్ప ॥ 14

స్వామిమీరిటు బల్క సరసతగాదు
నామనోదేహ ధనంబులుమీకు
ప్రేమతోడను సమర్పించియున్నాడ.

నేమైనా జేసికొనుడు - చేసిన ఋతరు - లేమైనకూయు నియ్యేడు - యేమిజెప్పనదాని నింతైత్రోయననాపై - ప్రేమ నున్న దున్నట్లు స్వామిదెల్పుడుచాలు ॥ నేమైనాజేసి ॥ 15

గురుసేవజేయని గుణవిహీనులకు
గురుభక్తి యెరుగని క్రూరచిత్తులకు
గురుపూజసలుపని కుండగోళులకు.

గురునిందజేయువారికి - నిరతముమదిలో - గురుదోషమెన్ను
వారికి - గురునికన్నలజూచి - నరుడీతడెరుగడంచు - మొరుగుచు
తిరుగువారి కరుదు యీసద్బోధనొంద ॥ గురు ॥ 16

యోగసాధకులకు నొగిసాంఖ్యులకును
త్యాగభోగంబుల తగిలినవారలకు
బాగగునీబోధ పాడిగాదరయ.

బోధాతెలియదురోరన్నా - నిత్యముచదువు - కోగాతెలియదు
రావిన్నా - రాగమణచి చూపులోగానిలిపి - యంతర్యోగమునొందు
వారి కీగోప్యమరుదుతెలియ ॥ బోధా ॥ 17

అనుమానమింతైన నరసినలేక
తనువందుసుంతైన తగులాటలేక
కనవలెనని మదికాంక్షించువారి.

కనుసాజ్ఞ తెలియజేసితే - కనుగొనివేగ - తనసాజ్ఞననుగ
మించితే - తనయందుతానెదెలసి తానెతనయందునిలచి - తనకే
తానేమిలేక తానేమఋగిపోవు ॥ కనుసాజ్ఞ ॥ 18

వినుమోయి శిష్యుడ విశదంబుగాను
పనిబూనిముందరి పద్ధతినీకు
వినిపింతు వేవేగ విశ్రాంతినొందు.

అనుమానించెదవెందుకు - అజ్ఞనుమీరి - యజ్ఞానమును
జెందకు - వెనుకముందరలెన్న విభజించిగురిగాంచి - యనుమాన
మున్నచోట నడిగితెలిసికొనుము॥ అనుమా ॥ 19

యెరుగనేననిమున్నె యెరుగజెప్పితివి
యెరుగకున్ననుచాల మరపగుసుమ్మి
యెరిగియు నెరుగక నెరుకబోవలయు.

నెరుగుమెరుగుము దెలిపెదా - యెరిగినదాని - యెరుకా లోపలగలిపెదా - యెరుగకుండిన ముందు యెన్నో దెప్పరము లుండు - నెరుగుమింతలోనంత నేమిలేకుండనరుగు ॥ నెరుగు ॥ 20

నేనునాయదియన నేమనియెదవు
వీనులవినుదాని విధమంత దెలియ
నేనన యెరుకయె నీవుజీవుడవు

నేనే శిపుడంచు బలుకును - యాయెరుక నీవే నేనే యాత్మ నుచు బలుకును - నేనే నేననియెరుక నేనే నీవంచు దెలియ - మేనంచనియెడిభావ మెరుగజెప్పితినింక ॥ నేనే ॥ 21

నాదనుభావంబు నయమొప్పవినుము
నాదనయెరుకలో భేదంబుగాక
నాదనుదేహంబు బేదంబుగాను.

నాదీనాదనగబరగును - నాదనినతనువు - నాదీ నాదనుచు నెరుగును - నాదనువుతనువుమాయ - నాదన ప్రకృతి యెరుక - నాదనమరపుతెరవు నాదననీజగము ॥ నాదీ ॥ 22

తనువెరుకలనెట్లు - తగనుద్భవించె
తనువెరుకల కెట్లు తగులాటలాయె
తనువెరుక లెటుదోచి తగరమియించు.

ననుచు వేడెదవుగద - తెల్పెదదాని కనుగొనివిడువు - మామీద - కనుచున్నకలలోని తనువు తానెటులగలిగె - ననుమిది యాలాగనుచు ననుమానించకుమరల ॥ ననుచు ॥ 23

ఘనమగుసుప్తిలో గనరానియెరుక
పునరుద్భంబంది పరగినరీతి
కనఃట్లు బయలందు గల్గెనీయెరుక.

యనుచు నెంచుమునీలోన - వినికనియెరుక - దునుము చుండుముయాలోన - ననునీవడగినందు కనుకూలమగునటుల - వినజెప్పినాడగద వినెడిపద్ధతియిట్టి ॥ దనుచు ॥ 24

తనువెరుకలురెండు తగిలిమెలగుటలు
వినుముజెప్పెదగుడంబునను మాధుర్య
మెనరమధురమునంటి యొప్పియాగుడము.

యనుకూలముగ నుండిన - ట్లీమేనెరుకల - ట్లనుకూలముగ జూచిన - యొనయ నీకెరుకయగుదు నీవు నాకెరుకేదేహం - బనిమది యెరుగుమిట్టు లనుమానించకుమన ॥ లను ॥ 25

యెరుకమేనులకేమి యేర్పాటులేదు
యెరుగుమేనెరుకల యేర్పాటుసేయ
కెరుకకుచూడనీ యెరుగంగబడిన.

యెరుకకు తనువుమూలము - తనువునకెపుడు - యెరుక మోహమే మూలము - యెరుకలేకనుదేహ మెరుగంగరాదు దేహ - మరయలేకనుయెరుక నెరుగంగరాదుగాన ॥ యెరు ॥ 26

మేనుకుమూలంబు నేనని తెలిసి
మేనునాకునుమూల మనుచు నీవరసి
మేనెరుకలమూలమున నీవు కలసి.

మేనెరుకలకుమూలము - యేముందోలేదో - దానికనుచు జూడుము - గానమూలములేని మేనెరుకలభ్రాంతి - మానుము యిదివట్టి శంకలేనని తెలియుమిందు ॥ మేనెరు ॥ 27

ఇవియేమేనెరుకలు యివియె సదసత్తు
లివియె యాత్మానాత్మలివి యెరుకమరపు
లివికారణము కార్యమివె జీవజగము.

లివియే ప్రకృతిపురుషులు - యిహపరములివియే - యివియే సద్గురుశిష్యులు - యివియే సగుణనిర్గుణ - మివియే ప్రత్యక్పర మాత్మ - లివియే భావాభావము లివెబందమోక్ష మరయు ॥ లివి ॥ 28

యివిక్షేత్రక్షేత్రజ్ఞులివె చిజ్జడంబు
లివియె విద్యావిద్య లివెసుఖదుఃఖ
మివియెజ్ఞానాజ్ఞాన మివెపాపపుణ్య.

మివియేసాకారరూపము - నిరాకారమివియే ధర్మమధర్మము - లివియేద్రుక్కుదృశ్యము లివియేజ్ఞానఖర్మము - లివియే నీవును నేను యెరుగజెప్పితిగదా ॥ యివియే ॥ 29

యివియేమేనెరుకలు యెటులనోవచ్చి
యివియింతగాచాల నేమేమొజేశి
యివియివియే పిదపనేమియులేక.

యివియేయివియేగునెచటికో - యింతలోచిత్ర - మివియేమి యూయెచూచుకో - యివియిట్టీవనినీవే యెరిగితివేనిచాలు - నవల నీవులేకను యమరియుండువునీవే ॥ యివియే ॥ 30

యిటువంటి యాశ్చర్య మిటువంటిపూర్ణ
మిటువంటిబయలుతా నేవేళలందు
యెటుజూచినను గాని యేకమైయుండ

నెట్టతోవు యెరుకమరపులు - నిల్వకెచ్చటికో - మటుమాయ లాయరూపులు - పటుగతిపగలులోని బట్టబయలుబోలే - యెటు జూచిననుగాని యేకమైయలరుచుండ ॥ నెట్ట ॥ 31

ఆదళతోసర్వ మటువెళ్లిపోయె
నేదిగన్గొనుటకు నేమియులేదు
లేదుజీవేశులు లేదీవునేను.

లేదుభూతములైదును - తన్మాత్రలైదు - లేదుపంచావస్థలును - లేదుపట్టువిడుపు లేదులోపలబైట - లేదు సర్వములేదు - లేదు చూచుటలేమి ॥ లేదు ॥ 32

లేదు యుగజగము లేదనాత్మాత్మ
లేదు విద్యావిద్య లేదిహపరము
లేదు దేహముదేహి లేదుకాలంబు.

లేదు జ్ఞానాజ్ఞానములు - చిజ్జడములెపుడు - లేదుకారణ కార్యములు - లేదు పుట్టుపుచావు లేదుబంధముక్తులు - లేదుయిప్ప డప్పుడనుట లేకయున్నదిబయలు ॥ లేదు ॥ 33

అరయంగకలలోన నరుదెంచియెరుక
పరిపరివిధముల పట్టణగ్రామ
గిరిగహ్వరంబుల గృహవనక్షేత్ర.

గురుదారపుత్రమిత్రుల - తీర్థయాత్రల - వరపుణ్యకర్మ
వితతుల - నరసురతరుమృగ హరిహరబ్రహ్మ - కిన్నరుల గల్పించి
తుద కరిగినట్లనె దెలియు॥ గురుదార ॥ 34

తనకెతానేలేక తావచ్చియెరుక
ఘనమైనబ్రహ్మాండములను గల్పించి
దినమభివృద్ధిగా దోపింపజేయు.

దినముల పెంచుకోనేల - వీట్లనుజూచి - ఘనమనియెంచు
కోనేల - అనుమానించకసాజ్ఞ గనుమాత్రమునలేక - తనకైతానెగు
గాన ఘనమైనయోగమేల॥ దినముల ॥ 35

కాదుయోగంబిది కాదుజ్ఞానంబు
కాదుసత్పరమాత్మ కాదుబ్రహ్మంబు
కాదుచిత్పరహంస కాదనుభవంబు.

కాదానందము తత్వము - అట్లనేతెలియ - గాదాఖండమ
భావము - కాదుధ్యానంబుబిందు కాదునాదంబుకళ - కాదుపూర్ణము
బయలు కాదుతెలియునదియు ॥ కాదా ॥ 36

యేసాధనలులేక యేయుక్తులకును
యూహించకనుభవంబది పనికిరాక
నెనుశబ్దముచేత నెరుగంగరాక.

శచిపతిప్రముఖులకును - వర్ణింపరాక - సహజమౌవాక్కు
లకును - వచియింపరాకసదా శుచియై తనకుతానే - యచలం
బనుచునొప్పి యలయకనిలచియుండు ॥ శచిపతి ॥ 37

వున్నదియున్నట్టులుండగాగనుము
యున్నిత్రోవలబోవ నేలనోతండ్రి
అన్నిత్రోవల జాడలడవియేగాక.

యున్నదచలముజూడిమీ - యేత్రోవలులేదన్న - యెరుకను
వీడుమీ - యున్నదచలమనుచు మున్నెజెప్పితిచూడు - మన్నా
నన్నేలత్రిప్పె వన్నానామాటనిజము ॥ యున్నద ॥ 38

అతిసూక్ష్మముగదిని మతిలోనగన్న
యతులకుస్వేచ్ఛగా నతివేగతెలియు
నితరులకేనాటి కెరుగరాదనుచు.

మతివెల్లబల్కితిగాదా - ముందరనేనీవు - ప్రతిబల్కకుంటివి
గాదా - మతిగాంచునాతప్పులే దతిసూక్ష్మబుద్ధిచూడు గతిమంచిదిది
నీదు మతికందదేమిసేతు ॥ మతివెల్ల ॥ 39

చీకాకుతమలోనె చాలగానుంచి
చీకాకనుచు దీనిచేరకుండెదరు
చీకాకెయగుచీకాకిదౌనె.

చీకాకనియెందుకనెదవు - ఛీఛీ యెరుక - చీకాకెందుకు
గోరెదవు - కోకిలమునుజూచి కాకియంచనుకుంటే - కాకియగునె
యదియు కోకిలమెయగుగాక ॥ చీకాకనియందు ॥ 40

యెరిగిన నెరుగునీ వెరుగకమాను
యెరుగనని యెడివారి కెరుకసేయుటయే
గురుధర్మమదిగానగుప్తార్థమీవు.

యెరుగనని వేడినందుకు - తేటగదాని - నెరుగజెప్పితినింతకు - యెరిగితేపూనునీ వెరుగకున్నుమాను - యెరుకకేయెరుక లేదు యేదిందుమాకుదోషము॥ యెరుగనని॥ 41

స్వామియీబోధన సూటిగానాకు
నేమంబుతప్పకనిలచియున్నయది
యేమిమీరసినను యుక్తముకాని.

యేమియుదలపలేదిందు - అభిమానమనెడి - పామరము డిగెనాకిందు - యేమిబల్కినదాని యూహమింతయేకాని - నా మాటలింతేమిమ్ము నమ్మియున్నాడగాని॥ యేమియు॥ 42

యింతమాత్రమున కెయింతాయెనిపియు
యింతటసంశయం బిలలేకపారె
నంతింతయనరాని యచలమైయుండె.

నెంతనివేడుకొందును - యెంతైననింతే - యంతనివేడు కొందును - యెంతగలదోదాని సుంతైనాదాచక - నంతయుదెల్పుడు వినుటంతయుమేలేగాన॥ నెంతని॥ 43

రావోయినందన రారమ్ముతండ్రి
మావాడవైతివి మానుము శంక
నీవిట్టిఘనుడని నీకుజెప్పితిని.

యెవరైననిట్లు విందుర - వినిసంశయింప - కెవరైననిట్లు కందుర - సవరించుకొనుముబోధ వివరించినేజెప్పెద - నెవరేమ నినగాని యికనేలశంకనీకు॥ యెవరైన॥ 44

మొదలరయగలేకతుదిగానరాక
నిదియనియనుటకునేమియుతేక
కదలక వదలక మెదలకెప్పటికి.

యిదిగోయున్నాదిచూడు - యితరముదాని - కేదియులేకు న్నదిజోడు - పదిలముగనుదాని పాటించిచూచితేని - యేదినీ కంటరాదు యేమిలేదందుబయ॥ లిదిగో॥ 45

అదియెపరమార్థంబు నదియెగోప్యంబు
నదియెపరిపూర్ణంబు నదియేశాశ్వతము
యదియేవాగాతీత మదియేరహస్య.

మదియేనిర్గుణబ్రహ్మము - నిరుపాదిక - మదియెయచలభా వము - అదియేయీబట్టబయ లదియేయీసర్వశూన్య - మది యేవేదాంతసార మదిగుహ్యమదియేయాత్మ॥ యదియె॥ 46

పరిపూర్ణమునకునుపరగగనీకు
నరయగ భేదంబునగునుయెట్లనిన
గురుతెరిగెడియెరుక గుణమెభేదంబు,

యిరువురికినిజూడను - యెరుకయేగిన - పరిపూర్ణమొక టేజూడను - మరణజననముల నమరియుండునెరుక - మరణజనన ముల నెరుగకయుండుబయ॥ లిరువురికిని॥ 47

యెరుకచేష్టలరీతి యెరుకభావంబు
యెరుకాభిదానంబు లెరుకరూపంబు
యెరుకపుట్టువుమార్గ మెరుకసాహసము.

నెరిగింతునయ్యా చూడుము - యెరుకచేనెరిగి - పరిపూర్ణ
ముంటజూడుము - యెరుకచేతనేసర్వ మెరుగబడుః నుగాని - యెరుకే
తానెరుకయగుచు యెరుకయనుచుబల్కు ॥ నెరి ॥ 48

యెరుకమరపై యెఱుక మరపునుగూడి
యెరుకను విశ్వంబు నిట్లుగాగోరి
యెరుక యెరుగగనాకు వెరపెద్దియనుచు-

యెరుకే యడలుచునుండుఁగ - యెరుకకెయెరుక - కరుణ
మీరుచునుండగ - యెరుకేవేదాంతభావ మెరుగ బోధించి తుద -
కెరుకేయెరుకకులేక యెటుజూచి ననుబయు ॥ లెరుకే ॥ 49

యెరుకచేష్టలునీకు యెరుగజెప్పితిని
యెరుకాభిదానంబు లెరిగింతువినుము
యెరుకచిత్తముబుద్ధి యెరుకనహంకార.

యెరుకే యంతఃకరణము - అట్లనేమన - మెరుకేసంకల్ప
జాలము - యెరుకేయిచ్ఛాదిశక్తు లెరుకేమాయాదిమాయ - యెరుకే
శబ్దాదిరూప మెలమియంయుజూడ ॥ యెరుకే ॥ 50

యేనుచ్ఛభావంబు నెరిగింతువినుము
యేనబ్రహ్మంబను యేనయాత్ముడను
యేనయీశ్వరుడను యేనముక్తుడను.

యేనేపరమజ్ఞానిని - పరమహంస - నేనే స్వయంప్రజ్యోతిని - నేనే కారణమూర్తి - నేనే యోగీశుడనుచు - పూనినయుచ్చభావ మూనిపల్కును యెరుక ॥ యేనే ॥ 51

నేనీచభావంబు నీకుదెల్పెదను
నేనెజీవుడనంచు నేబద్ధుడంచు
నేనెపాతకుడంచు నేనెయజ్ఞాని

నేనే కామ్యప్రభావృడ - కించిజ్ఞ పురుషు - డేనేమాయా ప్రభావృడ - నేనే రోగినిభక్తు డేనేదాసుడననుచు - పూని నీచభావ ములూనిపలుకును యెరుకే॥ నేనే ॥ 52

యెరుక రూపములెల్ల యేర్పరించెదను
మరుదంతరిక్షముల్ మరియగ్నిపృథ్వి
గిరితరు మృగపక్షి గ్రామాటవులును.

నరనక్షత్రములెల్లను - సురాసురకి - న్నెరసూర్యచంద్రులెల్లను - పరికించిసర్వజగ మెరుక నిచూడువేరే - యెరుకయొక్కటి యరయ నేర్పాటుగానరాదు ॥ నరనక్షత్రము ॥ 53

మీరినయెరుక యెమ్మెయిపుట్టుననిన
దారువుననుతోచు పూరుషువలెను
సూర్యకిరణమునందు నీరమువలెను.

ధరవంధ్యాసూనురీతిగా - పరికింపనం . బరమందుసుమము రీతిగా - తిరిగిచూడగశుక్తి తరమైనవెండివలె - నరయదోచు నీయెరుక పరిపూర్ణమందులేదు ॥ ధరవంధ్యా ॥ 54

యిటువంటియెరుకను యెటునమ్మరాదు
కుటిలప్రపంచంబు గావింపుచుండు
నటుగానదానినియిటు బల్కవలసె.

మటుమాయలని తెలుసుకో - తెలిసినతెల్వి - నటువెనుక
నమ్ముకునుచుకో - యెటుజూడనెమిలేదు దిటవుదప్పకమరల -
తటుకూనబొడజూపు నెటనిల్వనీకుదానీ ॥ మటుమాయల ॥ 55

లేనెరుకను యెన్నిలేదనిజెప్ప
పనిబూనవల సెను పరిపూర్ణమందు
లేనెరుకనెల్లపుడు లేనెలేదనుచు.

అనుకొనవలసినందుకు - దృతితప్పక - కనుగొనవలసినం
దుకు - లేనిదనుచుజెప్ప లేనేలేదిందుతప్పు - లేనునీవనుదోష
మేమైనగలదిప్పు ॥ డనుకొన ॥ 56

సర్వకాలములందు సర్వదేశముల
సర్వవస్తువులందు చలియించకెపుడు
సర్వసంపూర్ణమై సరసతనుండ.

సర్వమేమియును లేదాయ - తెలిసితెలియని - సర్వమేమి
యునుకాదాయ - సర్వబంధముక్తులు సర్వాబద్ధములాయ - సర్వ
జనులకిది సమ్మతికానిదాయ ॥ సర్వమేమి ॥ 57

లేదురయికమాట లేదురతెల్వి
లేదురతెల్పుటలేదు తెలియుటలు
లేదురబ్రహ్మంబు లేదబద్ధంబు.

లేదులేదురమా యప్ప - లేదేననుట - లేదులేదురయిది తప్ప - లేదుయేమియునిందు లేదుమాగురునియాన - లేదందరికిదెలియ రాదుయిక్కడజగము ॥ లేదులేదుర ॥ 58

కాదులేదనుట లాకాశంబుగాదు
లేదుకాదనుటలు లేమిడికాదు
కాదుకాదనుమాట కలిమియుకాదు.

లేదేమంత్రంబుతెలియుమీ - ఆలాగెమరల - లేదేయోగంబు తెలియుమీ - లేదుయెన్నగభక్తి లేదుయెన్నగముక్తి - లేదుగురు కారుణ్యము లేదుసాధనముతెలియ ॥ లేదే ॥ 59

యీరీతినుండుట లెరుగంగలేక
నూరకవెతలలో నొగిఃజిక్కుకొనుచు
వారకనేత్రముల్ వలనొప్పమూశి.

గిరిగహ్వరములందున - అందునకొంద - రరయువాహీను లందున - నరులుకొందరు నిరాహారనిద్రలుమాని - పరిపరివిధముల బయలుగానకతాము ॥ గిరిగహ్వర ॥ 60

కొందరుయోగముల్ గావించువారు
కొందరుధ్యానము లొక్కందరుజ్ఞాన
మందులోకొందరు యనుభవంబులను.

కొందరు తత్వమందున - అందులోపల - కొందరు దాస్య మందున - కొందరేమిలేదని కొందరంతయుకల్దని - కొందరందున గురుని యందిసేవించువారు॥ కొందరు ॥ 61

నానావిధంబుల నటనలచేత
కానకయూతికే కదలిపోయెదరు
పూనితెన్నగతిరిగి మేనుతేనట్టి.

స్వానూనిసన్నిధిజేరి - పరిపూర్ణమైన - దాని గ్రహింపగాగోరి - మానాభిమానములు కానరాకుండజేశి - లోనతెన్నగదెలిసే వానికి దొరుకుగాని ॥ స్వానూనిసన్నిధి ॥ 62

అగణితంబైనట్టి యాశ్చర్యమెల్ల
జగదాదులైదగ సొగసుగానుండు
నిగమసమ్మతమని నేర్పులుమీర

అఘులుబల్కుదురుసుమీ - కనుగొనుమిదుగో - పగలు రేయును జూడుమీ - యగపడుననుచు బ - ల్కగలజెప్పినగాని - యొకలైననమ్మబోకు మకటావ్యర్థుడయ్యేద ॥ అఘలు ॥ 63

ఏమివిన్ననువేరె నెంచగాబోకు
ఏమిగన్ననువేరె నెరుగగాబోకు
ఏమిచేసినవేరె నెన్నగాబోకు.

యేమైన బయలేజూడుము - వింతలగని - యిదేమనిభయ పడకుము - నేమించినట్టుగ్రాడు పాముగజూచి భయ - మేమిపడకు దీని దింతేతెలియుమింతే ॥ యేమైన ॥ 64

అనఘులౌశివరామ దీక్షితులును
ఘనమంత్రములురెండు కల్పించినారు
అనుమానమింతైన నంటదుదాని.

ననుదినమునుదలచరా - నీభయములెల్ల - క్షణములోపల
దీరురా - జనులకందరకు చిజ్జడభ్రాంతితీరునని - కనిచేసినారు దాని
ఘనమతితోడమరువ ॥ కనుదినమును ॥ 65

తెలియజెప్పెదదాని తేటతెల్లముగ
నలయకనేప్రొద్దు బలుకుముసుమ్మి
మూలములేక తామేలుగానెరుగు

నలశరీరమునేమియు - లేదనిపలుకు - నిలషోడశాక్షరియు
కలలోనగనుగొన్న జగమేమిలేనియటుల - తిలకించిచూడ బహు
చులకనయీమంత్రము ॥ యలశరీరము ॥ 66

యిదియొకగురుమంత్ర మెరుగుమింకొకటి
పదిలంబుగనుదాని పాటించివినుము
మదినిసుమంతైన మరువకుదినము.

యిదియుత్తబట్టబయలు - యేమిలేదని - చదువుమురేయి
బవలు - నిదియేద్వాదశాక్షర మిది వేదాతీతమంత్ర - మిదినీకు
తెలియజెప్పితిక నీమనసుపొమ్ము ॥ యిదియుత్త ॥ 67

ఈమంత్రయుగళము నేవేళలందు
నేమంబుదప్పక నీవుసాధించు
పామరత్వంబెల్ల పారిపోగలదు.

యీ మంత్రములనువిడువకు - యితరులుబలుకు - యా
మంత్రములనునుడువకు - నీమమింతియెనీకు నిదురవచ్చెడిదాక-
నేమారకుండుము నీకేమి దోచదుమరల ॥ యీమంత్ర ॥ 6౮

దినదినంబిదినీవు దీర్ఘంబుగాను
మనమునవిరతంబు మరినిల్పుకొమ్ము
వినుచుమూర్కొనుచును తినుచునిట్లనుచు.

కనుచునుండెడివేళను - మార్గముబట్టి - చనుచునుండెడి వేళను - కనుపాటింతైనదప్ప కనుదినమునునిద్ర - జనుదాక నీదేహము చనుదాకసలుపుము ॥ కనుచునుండెడి ॥ 69

అహహాయిదియెంత యాశ్చర్యకరము
బహురూపములదోచి బయలాయెపిదప
యహమనియెడి యెరుకయడుగంటిపోయె.

సాహసమింతెదానిది - పట్టిదిదాని - యూహలుపనికిరానిది - ఇహపరములయం - దెంతగనరసియట్టి - మోహముజెందనీకు మొదటికెనిల్వదెరుక ॥ సాహసమింతె ॥ 70

మృగజలములఁజూచి ఖగములాసించి
యెగసిపానముసేయ నేగియటజల
మగపడకున్నను నావలజలము.

సొగసుగతోగచుచుండుగ - యెడతెగకదివి - కెగసియేగెడురీతిగ - జగముయెరుకలిట్లు యుగములైతోచుచుండు - సుగుణంబులేని యెరుక నగణితముగనమ్మ ॥ సొగసుగ ॥ 71

ఎరుకమేనులరెంటి కేర్పాటుకలదు
ఎరుకదేహంబుల కిసుమంతయైన
ఎరుకసంబంధంబు యెపుడులేదనుచు.

నరులుబల్కుచునుందురు - అలాగెతాము - యెతుకనెరుగుచు నుందురు - యెరుకవేరైనక్రియ లెరుకేజేయునుదేహ - మరయసేయ గనేల సరిగా దువారిమాట ॥ నరులు ॥ 72

జప హోమ నియమముల్ స్నానసంధ్యలును
తపముసల్కుటలు తీర్థమునకేగుటలు
నుపనయనవ్రతా ద్యుపవాసవిధులు.

విపరీతమైనఖర్మము - లాయెరుకతా - నెపుడుచేయగగానము - చపలమగునుదేహ మిపుడుచేయగమన - మెపుడు జూతుముగాన కపటము వారిమాట ॥ విపరీత ॥ 73

మేనెరుకలురెండు మరయగనొకటి
మేనెరుకకుభేదమును యెంచరాదు
మేనునుబాసితా మెలగదుయెరుక.

మేనుయెరుకనువిడియు - యుండదువేరే - మేనెరుకల జోడియు మేనుకన్నునున్ను గానమెరుకనెంచు - మేనుయెరుక లేనపుడు మెలగుట గనుగొనుము ॥ మేను ॥ 74

ఎరుకయహంబుల నెరుగుమొక్కటిగ
నరయుమహంకార మభిమానమనగ
మరియహంకృతియుండ మరిజగంబుండు.

మరణసుప్తులయందును - హంకృతియులే - దితరములేదు తలపను - తిరిగిపుట్టినసర్వ మెరుగబడునాలాగె - ధరలోనహము దునుము ధన్యత్వమదియేసుమ్ము ॥ మరణ ॥ 75

అన్నిదేహములందున్న యహంబు
నెన్నగానొకటిగా నెరుగుమీవిందు
నేనునేననెడి నిత్యానుభవంబు.

దినముగనుగొనగాలేద - కులమహమ్మనకై - మనము
వినుచుండగలేద - కనుమహంబొకటెదాని కార్యంబు లెల్లవేరు -
జనులకెల్లరకిట్లు మనగహమ్మేనులొకటే ॥ దినము ॥ 76

నేనుచండాలుడ నేనుపంచముడ
నేనురజకుడను నేకురుసాల
నేనువైశ్యుండను నేనుశూద్రుడను.

నేను బ్రాహ్మణజాతిని - క్షత్రియుండను - నేను బౌరాణి
కుండను - నేనురాజునుద్యోగి నేనుదాతనుచోరు - డేనుధర్మిని ఖర్మి
నేనేకీర్తిశాలిని ॥ నేనే ॥ 77

నాదియాగ్రామంబు నాదియాయిల్లు
నాదియారాజ్యంబు నాదియాచేను
నాదియాతోటలు నాదియాపశులు.

నాదియాధాన్యధనములు - పుత్రమిత్రులు - నాదియాకనక
వస్త్రములు . నాదినావారీరంచు నెదియెరుగునహ మాదియెనవి
యెల్ల యనుమానమేదియెరుకే ॥ నాది ॥ 79

యెరుకకెరుకకు తామెగురుశిష్యులగుచు
నరయనెరుకకు యెరుక యెరుకబోధించు
నెరుకనెరుక యెరుంగునేమియులేక.

నెరుకేయెరుకకులేదాయె - యెరుకతొజూడ - పరిపూర్ణమెరుక గాదాయే - ధీరతతోడనీవు సారెసారెకుదీని - మరవకుండితివేని మరి నీవేలేదుపిదప ॥ యెరుకే ॥ 79

లోకులమాటలు కాకులకూత
లేకాకుయదినీదు మదినమ్మబోకు
చీకాకుపడిముందు చెడిపోవగలవు.

లోకులీదెరుగరోయన్నా - యెరిగినవెనుక - లోకులుండగ బోరన్నా - పాకశాసనాదులు పాటించితెలియలేరు - నీకీవెట్టియెందుకు నేజెప్పినట్లుగనుము ॥ లోకులీ ॥ 80

నేనునీకొరకునై మేనుదాల్చుకొని
పూనివచ్చినవాడ వరముదెల్పుటకు
మేనుతోనున్నట్లు మరితోచువాడ

మేనునాకెపుడులేదన్నా - నీవుండువరకే - మేనునాకుండు నోయన్నా - మేనుతోనున్నవారి కేనుమేనుతోనుందు - మేనులేకున్న నీవు నేననుయెరుకేలేదు ॥ మేనునాకెపుడు ॥ 81

తనువుగల్గిన వారుతెలియంగలేరు
తనువుగల్గిన వారుతెల్పగలేరు
తనువుకుబయలుకు తగులెందులేదు

తనువులేకున్నవారిని - వెతకికన్గొనుము - తనువుతోనున్న వారిని - మనమునమ్మితేని మరికానజాలదెపుడు - తనువుతోనున్న యెరుక తొలగదుసుమ్మిదినమ్ము ॥ తనువులేకున్న ॥ 82

తనువునకొకవేళ తథ్యంబుగాను
ఘనమైనరోగంబు కాన్పించివేతలు
మనమునుజెందించి మరిగాసిజేసి.

తనకుతానేగువిధమున - నౌషధముచేత - కనరాకమాను విధమున - ఘనమైనబట్టబయల గనుపించినట్టియెరుక - ఘనుల కారుణ్యమున క్షణములోపలనరుగు ॥ తనకు ॥ 83

రాకపోకడలేకనేక స్థితిగను
జోకతోనుండెడి సొంపగుబయల
నేకాలముననహమిల బుట్టలేదు.

యీకాలముననులేదప్పా - ముందటికిలేదు - నీకునాకేమి లేదప్పా - నీకునీవునులేదు నాకునేనునులేదు - నాకునీవును నీకు నేనులేదప్పమాయ ॥ యీకాలమునను ॥ 84

పుట్టదుయదివేరె పుట్టింపబోదు
నెట్టనతనయందు నిల్పుకోదొకటి
గిట్టదుదేనిని గిట్టింపబోదు.

మాటతానాడదెవరితో - పల్కినవారి - మాటవినదు సొంపుతో - చేటుపాటులురెండు సిరిసంపదలుగాక - ధాటిగచట్టువలెను తానుండుబట్టబయలు ॥ మాటతానాడ ॥ 85

తనకుతాకలదని తలపదుబయలు
తనకుతాలేదని తగననుకొనదు
తనకువేరొండుండునని తెలియబోదు.

తనకంటేవేరెలేదని - తెలియంగబోదు - తననుతాతెలియదు
పూని - నేనుతానువేరంచు నేనుతానొక్కటనుచు - నేనుతాను
లేదను నిర్ణయమంతయెరుకే ॥ తనకంటె ॥ 86

యిదియెపరిపూర్ణంబు యిక వేరెలేదు
యిదివేదములచేత నెరుగగరాదు
యిదిభ్రాంతిరహిత సద్వ్రతులచేదెలియు.

పదిలపరౌచుండుమునీకు - పాషండమతము - మదినమ్మి
వదలుకోబోకు - పదుగురిలోదీని పక్వముగనుంచుము - వదల
జేతురుగాని వదలకనమ్ముకొనుము ॥ పదిల ॥ 87

కొందరుముద్రల గొనుమందురెపుడు
కొందరులక్ష్యములురి గాంచుమండ్రు
అందుకొందరు బల్కుచుందురుభూత.

మందువిచారించగను - తనుత్రయ - మందుపరిశోధించగను
కొందరుసత్తుచిత్తా నందైక్యమందుహంస - యందునటియింపజేతు
రంతటనెరుకేమాయ ॥ యందువిచారించ ॥ 88

తెలియంగవలెనన్న తెలియజెప్పితిని
తెలివిమాలిన వారితెలియజెప్పగను
తెలియదువారెంత ధీమంతులైన.

తెలుసుకోసూక్ష్మమిదియని - తెలియకనున్న - తెలుసుట
సాధ్యముదీని - తెలుసుకోదీనితెస్స తెలియజెప్పితిగద - తెలివి
లోపలిశంక తెగదీసితెగువజేసి ॥ తెలుసుకో ॥ 89

తెలివిచేతనుతెస్స తెలిసెడువేళ
తెలివిలోపలిశంక తెగకుండనేని
తెలియవేడుమునన్ను తెలియజెప్పెదను.

తెలుపుమటంచుయొరులను - వేడగబోకు - తెలివిజెరిచెద
రంతను - తెలియంగలేనివారు తెల్పుటలేమినీకు - తెలివినిల్పేరు
తుదను తెలివిదాటనివ్వరు ॥ తెలుపు ॥ 90

ఒకరిచేతనెదిని నొప్పగాతనదు
సకలసంశయములు జనుదాకదినము
వికలతలేకుండ విన్నవారలకు.

సకలంకమైనమార్గము - ప్రాకటముగ - నొకపైదోచును
వినుము - యొకరిచేవినుచు వేరొకరినివెదుకుచున్న - సకలజగ
ములతిరిగి సాధనలతుదిగానరు ॥ యకలంకమైన ॥ 91

యిదియుతెల్పుట కొక్కరిలలేరుసుమ్మ
యిదియుసద్గురునికే విదితంబుదీని
కథమానవాళీ కన్గొనలేరు.

మదిలోననమ్మమీమాట - సద్గురుధ్యాన - వదలకుండుము
మెచ్చొట - నుదయాస్తమానముల నుచితముగానుదీని - పదిలంబు
తోడనుంచు పరిపూర్ణభోధమిదియె ॥ మది ॥ 92

గురుడనంగనువాని గుఱియెరిగింతు
గురునకమేనెందు గలుగగాబోదు
గురుడునరుడుగాడు హరుడుతాగాడు.

గురుడుబ్రహ్మంబుగాడన్నా - హరిహరాదులు - గురుడు
సర్వంబుగాడన్నా - గురుడునరులకుదెలియ దరయసాధ్యుడుగాడు
- గురుభక్తులకేగాని గురునిగురిదెలియరాదు ॥ గురు ॥ 93

అట్టిసద్గురుమూర్తి ననుదినమునను
గట్టిగమదిలోన గనుగొనుచుండ
నట్టిమాయంబగు నెట్టనయెరుక.

పట్టువిడువాకనుండుమీ - విడువకనున్న - బట్టబయలే
చూడుమీ - యిట్టిసద్గురుభక్తి నిష్టముగాగొనుము - వట్టిసాధనలజోలి
పలదెందుకిదియేచాలు ॥ పట్టు ॥ 94

గురుసమ్మతంబగు గొనబైనతీర్థ
మరయంగగురునాజ్ఞ యగునుప్రసాద
గురుతరభక్తియే యుచితమౌ సేవ.

గురుడేసర్వసామ్రాజ్యము - భోగములెల్ల - గురుడేయానంద
రాజ్యము - గురునిధ్యానమేవేళ గురుతరతీర్థమిలను - గురునికన్నను
వేరే గురియెుండలేదుపుత్రా ॥ గురుడే ॥ 95

అండాండములలోన నరయగాగురుడు
పిండాండములలోన బెనసిసద్గురుడు
దండిబ్రహ్మాండముల దరచినగురుడు.

నిండియున్నాడుచూడుమీ - యెరుకవీడి - యుండెడివాని
చూడుమీ - ఒండురెండనుమాట లొకటైనలేదందుల - నెండమావుల
రీతినుండు బ్రహ్మాండమెల్ల॥ నిండి ॥ 96

కింకరత్వముచేయ కృపగలగురుడు
సంకలోకూనయై సరగబోదించు
కింకరత్వంబన్న పొంకము వినుము.

హంకారముడిగియుండుటే - అస్వాతంత్ర్య - నిర్హంకారముగ నుండుటే - హంకారముడుగకున్న నదిగాదుభక్తుత - నిర్హంకారముు నకన్న నధికమౌ భక్తిలేదు ॥ హంకార ॥ 97

హంకారముడుగుట యగుముక్తియనగ
హంకారముడుగుట యగువిచారంబు
హంకారముడుగుటే యర్థసాధనము.

హంకారముడిగియుండుటే - సర్వసులభము - హంకార ముడుగకుండుటే - శంకానివృత్తియదియె సంపూర్ణధ్యానగురు - కింకరత్వమునగాని హంకారముడుగబోదు ॥ హంకార ॥ 98

నేనునేననిబల్కు నేనుహంకార
మేనునీవనచెప్ప నిదియహంకార
మేనెయుండుననీవు గానవుపిదప.

నేనేలేదీవేయుండువు - ఇరువురములేదు - కానరాకవే యుండువు - పూనియిట్లహముబల్కు గానికొంచాన జనదు - తానుండిపల్కుగాదే తానేపోవలెనంచు ॥ నేనే ॥ 99

అందుకేకైంకర్య మమరజెప్పితిమి
సందువిడువకదీని సాధించియహము
యెంత్రలేదనజేసి పొందుదువుకొమ్ము.

పొందుమీగుహ్యమార్గము - లేదింతకంటే - యందమైనట్టి
మార్గము - నొందియహమునడుపు మోపుత్రయింతేజగ - మెందాక
దోచునో నీవందాక దాసుడనుము ॥ పొందుమీ ॥ 100

మందలించినయట్టి మంత్రద్వయంబు
లందెనుగదనీకు యవిమరువబోకు
మెందైనదప్పక నెదలోననుడుపు.

సందేహముండదోరన్నా - యుండదుమాయ - యెందైన
చదివితాగన్నా - సందువిడువకదీని సాధించుమెరుక - నీయందు
నిల్పదువిను మందునిందునబయలె ॥ సందేహ ॥ 101

ఆమంత్రయుగళంబు ననువుగానుండు
నీమలజెప్పెద స్థిరమతితోడ
నీమంబుదప్పక నీవుకన్గొనుము.

యేమారియుండబోకుమీ - మరపునజిక్కి - పామరమునకు
రాకుమీ - నీమమునసమాధి నీవుచేయకసర్వ - సామరస్యసమాధి
సత్యము మరువకున్న ॥ యేమారి ॥ 102

ఇదిగొదెల్పెదచూడు యిలసత్యముగను
మొదలనుతుదలను ముందుకన్గొనుము
నల్దిక్కులావల నడుమనుక్రింద.

నదిగోనీమీదనీక్రింద - సర్వజగముల - కిదిగోమీదనడుమను
క్రింద మొదలునీలేమిప్పుడు తుదనేమిగలదొచూడు - నిదురకాలము
నందు నిత్యమెయుగుదువీవు ॥ యదిగో ॥ 103

లోననులోననీలో నేమిచూడు
లోనుండివెలిలోన లోవెలిచూడు
పూనుమిచ్చెదబోధ పూర్ణంబుజూడు

మానాభిమానముంచకు - యుంచితివేని - కానవుజూడీ దెబ్బకు - లీనమైపొయ్యేదవు లేదులేదేమేమిందు - కానమావలిజాడ నేనునీవిపుడేలేదు ॥ మానాభి ॥ 104

ఎఱుపునలుపు తెలుపుకరువుల మెద
పరమాణువునుబోలె పటుగతిరంధ్ర
మరయనొక్కటియుండు నతివిచిత్రముగ.

ఆరంధ్రమధ్యమందున - నతిసూక్ష్మముగ - యెరుకమెలగు నాతావున - పరిపూర్ణమైనబయల పరికింపమొదలెలేక . తిరిగిన క్షణమునందే తివిరితోచునెరుక ॥ ఆరంధ్ర ॥ 105

తనమూలమింతైన తాతెలియలేక
తనకుతానేతెంచి తథ్యంబుగాను
ఘనమైనజగముల క్షణములోపలనే.

గనుపింపజేయుచుండును - తనకుతానే . కనరాకనఖగు చుండును - వడిగండ్లబాతినిట్లు వడిమంచుగమియుబోలె - కనుపించునంతలోనే కనరాకనేగుజగము ॥ కనుపింప ॥ 106

అదియెస్వయం రూపమదియెకారణము
అదియఖండజ్యోతి యానందమదియె
యదియెసత్తామాత్ర మదియెహంసాత్మ.

అదియేతారకలక్ష్యము - సాంఖ్యామనస్క - మదియేజీవేశ్వ రైక్యము - సదమలమదియెయనుచు సకలలక్ష్యజ్ఞులకు - విధవిధ ములుగాతోచి కదలిపోవుచునుండు ॥ నదియే ॥ 107

యెరుకధామము నీకుయెరుగజెప్పితిని
యెరుగుటలెరిగించు టెరుగంగబడియె
యెరుకయదియెజూడు మెటువిహరించు.

మరపుజెందకబోకుము - అలస్యమేల - నెరుకనిల్పగబోకుము - గురుమంత్రమనెడి పెద్దగొడ్డలిచేతబూని యెరుకనెరిగేటివేరు నెరిగి త్రవ్వుముయింక ॥ మరుపు ॥ 108

అదిషోడశాక్షరం బదిదానిగనుము
యిదిద్వాదశాక్షరం బిదిదీనివినుము
మదినితద్ధామంబు పదిలముగ గనుము.

వదవుచుసోహమేననుచు - తిరిగిసోహమును - వదలక హంసగాగనుచు - కదసియిట్లెరుకయెపుడు యెదుట నిల్వకతానె - కదలిపోయినజాడ గనుమిదెబట్టబయలు ॥ వద ॥ 109

గతిమతిరజ్జువు గనుగొనినిశిని
మతిలోనపాముంచు మరిభ్రాంతినొంది
యతిదూరముగనేగు నట్లీయహంబు.

సతతంబుదోచుచుండును - పరిపూర్ణమందు - మతిమాలి బుట్టుచుండును - అతులితమైనభక్తి అనుకూలముంచుకొని - పదములేకుండదాని పారదోలుముపోని ॥ సత ॥ 110

అదియెయీజగమున కనుకూలమగును
అదిజగమనుసరించగు పడుచుండు
అదిమాయతరపున కగువిత్తనంబు.

బుద్ధిలోదలచిచూడుము - అదినేనేయంచు - బుద్ధిగలిగి వీడుము - అదివెళ్లెనేనిసర్వ మపుడేదానందునణుగు - పొద్దువెంటనే రశ్మి పోయినరీతిగాను ॥ బుద్ధిలో ॥ 111

నేననేహంకృతి మాన్యులయందు
కానరాదదిచూడ కొంచమైనసుమి
నేనుతెలిసితటంచు గనవచ్చినపుడె.

ఘనమైపోవునుజూడుమీ - యేబుధులకైన - దినముపెరుగుచు నుండును - గనుకసామర్థ్యమిదిగాదు తెలియుటనగ - నేనుజ్ఞానిని యహము నిలుపకుండుటేయుక్తి ॥ ఘనమై॥ 112

కలలోననొకరాజు గల్గిచతురంగ
బలసమేతంబుగ నిలనెలనొక్క
డేలుచునుండదా నింపుతోడుతను.

తెలివిలేకనెవచ్చిరి - శతకోటిఋషుల - పలుకులువినుచు మెచ్చిరి - మూలమింతైనలేక మురియుచుజనుదెంచి - చాలరీతుల వచ్చి చనిరి మేల్కొనగనేడు ॥ తెలివి ॥ 113

కనుగొన్నకలలోని గతినియీయెరుక
తనమూలమేమిలేకనె తానువచ్చి
తనవంటివారిని తగజూచుకొనుచు.

కనుచువినుచుబాడుచు - పెండ్లాడిబిడ్డల - గనుచుతినుచు నుండుచు - ఘనమైనశౌర్యముల ఘనమైనయోగముల - ఘనమైన తపముజేసి కనరాక నేగునెరుక ॥ కనుచు ॥ 114

మరిమరియీగతి యెరుకనుమఱిగి
యెరుగనివారల నేనాటికైన
నరయుద్రిప్పుచునుండు నాసుకొయ్యవలె.

నెరిగినవారికెప్పుడు - నెల్లెడలలేక - నరుగుగాననీవిప్పుడు - గురునికారుణ్యమున గురుతుదెలుసుకదాని - నిరసింపజేసుకొమ్ము మరికానరాదుదాని ॥ నెరిగిన ॥ 115

దేహమునాదని దేహినేననుచు
మోహంబుతోడుత ముచ్చటాడుచును
దేహమే ప్రకృతి నేదేహిపురుషుడని.

తదహంబనుచుగూయుచు - నేనెవ్వడను - త్వమహంబనుచు గూడుచు - దేహిదేహమెరుంగు దేహముదేహినెరుగు - దేహిదేహిని దేహము దేహంబెరుగదిట్లు ॥ తదహం ॥ 116

యేమిజెప్పుదునయ్య యీబట్టబయల
నేమైనయనబోవ నెరుకజనించు
యేమియాశ్చర్య మిదేమిగన్గొనుము.

యేమినేనిపునేమాయె - నంబుధివాడ - నేముఱిగినట్లాయె - యేమిలేకుండాబయలు నిలలోనిజనులజూచి - నేమించు పెద్దలకు నేమోవింతగదోచె ॥ యేమినే ॥ 117

తెలియుటకీలాగు తేటతెల్లముగ
గలుగగనరులేల గనగలేరనిన
తెలియనుతెలివను తెరగల్గియుండ.

తెలియలజ్ఞానరుచూచుకో - తెలియదలచిన - తెలియనివ్వదు చూచుకో - తెలియనియహమను తెరదీయతక్షణమె - తెలియుట లేమిగొప్ప - తథ్యమీమాటనమ్మ ॥ తెలియ ॥ 118

తెలిసినవారికి తెలియనివారి
కిలనుబేధంబేమి కలదంటివేని
మూలముతెలియని మూర్ఖమౌయెరుక.

గలదుభేదములింతయే - యెరుకనెతెర - గలదుభేదము యింతయే - తెలివిచేతనుదాని తీసివేసినవెనుక - గలదంతటను తానే ఘనమైనబట్టబయలు ॥ గలదు ॥ 119

కనుగొన్న పురుషుడు జనసమూహమున
గనుపించగాబోడు గనలేరువారు
తనకిష్టమైనట్లు తానురమించు.

అనుమానముంచడెందును - కులగోత్రముల - అనుసంధానములందును - మానాభిమానముల మమతలదగులబోడు - తనను నితరులటంచు తలచకనుండునెపుడు ॥ అనుమాన ॥ 120

పట్టువిడుపులటంచు పాలించకుండు
నెట్టాడడొకరితో నేమాటవినడు
తిట్టినొకరితా దిట్టడుమారు.

పట్టాడొకరిసంగము - పట్టినతన - పట్టువిడనివిరాగము యిట్టి
దట్టిదటంచు నెంచగబోడుసర్వం - బట్టబయలటంచు బాధించు
నెందైనను ॥ పట్టాడొకరి ॥ 121

ఎంతజెప్పినగాని యింతయెసుమ్ము
యింతకంటెను వేరె యికలేదుపొమ్ము
యింతయంతనగల్గె నెదలోననమ్ము.

అంతయింతేమిలేదుర - సంతతముదీని - పంతము విడువ
కుండుర - అంతర్బాహ్యము సర్వ మరయ నేమియులేదు - అంత
యింతయెమాట లడచుమింతటిదెరుక ॥ అంతయింతేమిలేదు ॥ 122

ఎరిగితివాలేదయెరుక మర్మంబు
నెరుగజెప్పితిగద యేమియికగలదు
యెరుకగలదనుస్వప్న మెపుడైనగన్న.

గురుమంత్రము నను మేలుకో - యింతయేదీని - మరువ
కెప్పుడునుంచుకో - యిరుపురమేలేదు తెరువకక్షులుబోధ - నెరుగ
చేసెదచేసి తింతేసమాప్తము ॥ గురుమంత్ర ॥ 123

యీలాగుగురుశిష్య లెలమిగన్పించి
బలువగుగురుబోధ వాదముల్జేసి
నిలువకనేగిరి నిజముగపిదప.

చెలువుగవిన్నవారలు - యక్కడలేక - చలియించిగన్నవారలు - నిలువకేగిరామీద కలుగవ్రాసినవాడు - తెలియకుండనుబోయె నిలచియున్నబయల ॥ చెలువుగ ॥ 124

నాదిగాదిదిబయలు నేనుజెప్పగను
మీదిగాదచలంబు మీరువినంగ
వాదంబుగాదిది వదరుచునుండ.

వాదించువారిదిగాదు - వాదించుకొరకు భేదించువారిదిగాదు - భేదించేటందుకందు బయలుకేమిలేక - తనయందుతాలేక తన యందె తానున్నదెపుడు ॥ వాదించు ॥ 125

శాస్త్రసమ్మతిగాదు చదువుచుతెలియ
యస్త్రసమ్మతిగాదు యదివిచారింప
సూత్రసమ్మతిగాదు సోదించిచూడ.

గోత్రసమ్మతముగాదుగా - యాశ్రమములెంచ - యాత్రసమ్మతముగాదుగ - యాత్రంబులన్నిదిరుగ నేమిటనంటకుండు - గాత్రము లేనిగురుని గోప్యమింతయె కాని ॥ గోత్రసమ్మతము ॥ 126

అట్టిసద్గురుమూర్తి యనుమతివడసి
పట్టువిడుపులేని పరమార్థవాద
మిట్టిదనుచు వ్రాసితిందేమికోప.

మెట్టివాడనేనైనను - గురువాక్యబోధ - లిట్టిదనగజూడను ఒట్టిదుష్టుడేనైన నొప్పుచుండేటిగురు - డెట్టివారికినైన నిష్టుడుగా డేతెలియ ॥ నెట్టివాడనే॥ 127

ధరణిలోపలసర్వ తత్వార్థవేద్యు
లరయనాగమసార మరసినఘనులు
పరగశుకబ్రహ్మ పరమసన్నిభులు.

గురురామలింగయోగులు - నిరతముమోక్ష - పరకాంత సత్సంగభోగులు - పరమారూఢులువారి కరుణార్ద్రులగుచు దివ్య - పరదేశికార్యులు పరిపూర్ణోపదేశికులు ॥గురురామలింగయోగులు॥128

ఆపరదేశికు లతివివేకులును
రూపనామక్రియ ద్రోసినవారు
పాపపుణ్యవిచార పరమధురీణు.

నౌపుణ్యులింతెవాసులలో - సేవించికీర్తి - యేపునజెందె నీయిలలో - నాపాలిదేవుడతడే నాగనార్యులనంగ - పాపాటవికి నీరు పాపావలెనెయొప్ప ॥ నౌపుణ్య ॥ 129

నాగనార్యుల తత్వనైపుణ్యఘనుల
నాగమాంతార్థ నియమములసేవింప
రోగమౌషదముచే త్యాగమౌనట్లు.

వేగక్షుత్తన్నముచేతను - గాలిచేమేఘ - మేగినట్లగ్నిచేతను - యేగినచలియుబోలె నెట్టలేకనేగెనెరుక - యేగేనాయఘములెల్ల నేగేలేనెరుకతోడ ॥ వేగక్షుత్త ॥ 130

క్షితిలోపలను భీమసింగనఘనుడు
అతిభక్తిసంయుతుండా నందపరుడు
అతనికినిజపత్నియై వీరిమాంబ.

పతిభక్తిసేయుచుండెను - పెద్దలకృప - యతివగర్భము నందును - సతతముపెద్దలను సన్నిదిజేరికొల్వ - మతివెల్గబుట్టినట్టి బాలరామనెడువాడ ॥ పతిభక్తి ॥ 131

గురువరనీదగు కరుణచేనేను
ధరణిపైకృతిజెప్పి తగనొసంగితిని
కరుణతోడనుగొని యరమరలేక.

నరులెవ్వరైననుగాని - వ్రాసిచదివిన - యురువైనప్రేమను బూని - సిరియుసంపదలను సిద్ధింపజేసి - యుద్ధరనాచంద్రార్కముగ దగియుండజేయుమిది ॥ నరులెవ్వ ॥ 132

ద్విపదార్థదరువులు - సంపూర్ణం



శ్రీరస్తు

గీ త ప ద్య ము లు

శ్రీకరాద్వైతసద్బోధ సిద్ధినొసగు,
సద్గురుస్వామి శ్రీదివ్య చరణములకు,
వందనముచేసి రచియింతు నొప్పగాను,
గీతశతకంబు వేదాంత గోప్యసరణి,
కల్పనాతీతయోగాత్మ కేవలాత్మ ॥ 1

పలుకుపలుకన్న నేనేమి పల్కు టేమి,
పల్కుకున్నను నదిపరా ప్రకృతిగాదే,
పల్కులునుగాని పల్కునీపరఞరీతి,
పల్కెదనునీదు కరుణచే పరమగురుడ ॥ కల్పనా ॥ 2

పలుకులెల్లనుమాయకే పల్కుకున్న,
ప్రకృతియదిగాదు పరమాత్మ పదమువొక్క,
పల్కుటన్నదిలేకదా బరగుచుండు ॥ కల్పనా ॥ 3

పరముగుహ్యాకరంబైన పరమపదము,
సద్గురునిదివ్య కృపగాని సాధనములు,
యెన్నిచేసిన నదియేల నెరుగబడును ॥ కల్పనా ॥ 4

కేవలాత్ముండు తానె యా కలియుగమున,
కారణాచార్యులై వచ్చి కరుణ సేయు
నట్లుగాకున్న నరునిచే నరయనగునె ॥ కల్పనా ॥ 5

నిద్రలోపల నానావిచిత్రమైన,
మాయారూపంబులనుగాంచి మేలుకొన్న,
నొక్కటియులేని చందాన నొప్పుజగము ॥ కల్పనా ॥ 6

దేహవాసన వీడిన దేవుడౌను,
మాయవాసన విడిచిన మౌనియగును,
అఖిలవాసన లుడిగిన నాత్మయగును ॥ కల్పనా ॥ 7

ముట్టరాకను యేమిట పట్టుబడక,
చెప్పరాకనుయెవరిచే చూపరాక,
బట్టబయటనె విహరించు బ్రహ్మపదము ॥ కల్పనా ॥ 8

జగమనంగనుయెక్కడ యుగములెచట,
జీవుడనగను యెచ్చోట జన్మమెచట.
ముక్తి బందంబు సర్వము మాయసూవే ॥ కల్పనా ॥ 9

మొదటకాలేదుయిప్పుడు మొదలెలేదు,
ముందుగాబోదు విశ్వంబు మానసమున,
త్రాడుభుజగంబుచొప్పన తోచుగాదె ॥ కల్పనా ॥ 10

భ్రాంతిజీవుండు దేవుండు భ్రాంతియాత్మ,
భ్రాంతియుగములు జగములు భ్రాంతిగురుడు,
భ్రాంతిలేనిది యిదిమహా బట్టబయలు ॥ కల్పనా ॥ 11

సారములకెల్ల నుత్తమసారమడియు,
యోగములకెల్ల నదిమహా యోగమరయ,
ననుభవాతీతమైయొప్పు నాత్మపదము ॥ కల్పనా ॥ 12

తెలుసుటెవ్వడు యెయ్యది తెలియబడుట,
తెలివిగరపించువాడేడి తెలియగాను,
తెలివిలోపలపూర్ణుండు తానెయగును ॥ కల్పనా ॥ 13

కించదగ్నికణంబుచే గాలబడదె,
అతిమహాఘోర దుష్కరారణ్యమరయ,
గురునికృపచేత నిమ్మాయగాలిపోదె ॥ కల్పనా ॥ 14

తాననంగను యెవ్వడు తనదియేది,
తన్ను తెలియక తానన తగువుగాదు,
తన్ను తెలిసినవాడె పోతానెతాను ॥ కల్పనా ॥ 15

మేనుబుట్టకమునుపుదా మర్మమరయ,
మేనుగలిగుండువేళను మరియునరయ,
మేనుచనుమీదగనువాడె మర్మయోగి ॥ కల్పనా ॥ 16

పంచభూతంబులునులేవు యెంచిచూడ,
పంచవస్తులులేకనే పూర్ణబయులు,
పంచగగనాధ్యతీతమై పరగచుండు ॥ కల్పనా ॥ 17

యెందుజూచిననందెల్ల యేకమగుచు,
సందులేకను పరమాత్మ సమరసముగ,
పూర్ణమైయుండు వేరేమి ప్రకృతిలేదు ॥ కల్పనా ॥ 18

సర్వదేశంబులందును సర్వకాల,
సముదయమునందు సకల వస్తువులయందు,
యించుకైనను కదలక వదలకుండు ॥ కల్పనా ॥ 19

శాస్త్రసంఘములను చాల చదివిచదివి,
కర్మవశగతుడగుచును కానలేక,
మానవుడు యేలవూరికే మోసపోవు॥ కల్పనా ॥ 20

సూక్ష్మమార్గంబు గనుగొని సుఖియుగాక,
జపతపాదులు సలుపుచు జడతనొంది,
యేలజీవుండు యిటువంటి యెడరునంద ॥ కల్పనా ॥ 21

మాటలెన్నైనను బలుకుచు మురియవచ్చు,
పాటలనుబాడి జనుల మెప్పించవచ్చు,
నగణితానంద అనుభవంబరుదుచూడ॥ కల్పనా ॥ 22

ప్రాప్తముండిన నదియేలఫలముదప్పు,
పుణ్యముండిన దప్పునేపరమముక్తి,
గానసజ్జనసంఘంబు పూనవలెను॥ కల్పనా ॥ 23

ఆత్ముడనిపల్కుటదియెల్ల నమితమాయ,
ఆత్ముడనగను యెట్టిదో అదియుతెల్ప,
నల్లనెర్రన తెల్లనోనయముగాను॥ కల్పనా ॥ 24

ఆత్ముడనగను అగణితుండను పమాను,
డప్రమేయుండనంతుండు నఖిలసముడు,
అమితడనుభవవేద్యుండు అర్కవిభుడు ॥ కల్పనా ॥ 25

వటముబీజమునందున నొప్పుమాటికి,
కొండఅద్దంబులోపల గనెడుభంగి,
నాత్మయందునవిశ్వంబు నటులనొప్పు ॥ కల్పనా ॥ 26

నీళ్ళలోపల నగపడు నీడవలెను,
చిత్తమందునదోచునీచరమచరము,
చిత్తశుద్ధిగనుండుటే పరమపదము ॥ కల్పనా ॥ 27

కామ్యకారణ మెచ్చోటకలుగునణగు,
నట్టిదేశంబులోపల నతిశయిల్లు,
నదియెమోక్షంబు పరమంబు నౌస్థిరంబు ॥ కల్పనా ॥ 28

చూపులకుఁజూడ శక్యంబుసుళువుగాను,
చూపురూపులకెల్లను చూపునైన,
చూపులోపల గురుమూర్తిచెలుగుచుండు ॥ కల్పనా ॥ 29

గుండ్లమీదను వొకనాతిగూర్చునుండు,
నాతిమీదను నొకచిన్నకోతియుండు,
కోతిమీదను జ్యోతిలోగనుముబయలు ॥ కల్పనా ॥ 30

ఏమిహాశ్చర్యమిది చాలనెంతచిత్ర,
మేమియేమనుమాటందు యేమిలేక,
లేనిదేగాక నంతటగానబడును ॥ కల్పనా ॥ 31

ఆదిమధ్యాంతములనెల్ల ననుదినంబు,
నాదిమధ్యాంతరహితమై యాత్మతనకు,
తానెనిండుండమాయని తుచ్ఛనరుఁలు,
పల్కుటేమాయ మరిమాయ బరగలేదు ॥ కల్పనా ॥ 32

తన్ను తెలియకయుండుటే దనరుమాయ,
మాయయనవేరె వెతకగా మహినిలేదు,

యిట్టిమాయయు బలమైన నెట్లుదెళియు ॥ కల్పనా ॥ 33

లేకనేలేదు యేలన లేదనంగ,
కాకనేకాదు యదియేల కాదనంగ,
రాకనేరాదు యేలతారాదనంగ,
లేకకాకలురాకలు లీలగుణము ॥ కల్పనా ॥ 34

ఇప్పటికినేమి యప్పటి కెప్పటికిని,
యిందునైనను యందేమి యెందునైన,
పొందుబాయకనుండును పూర్ణయోగి ॥ కల్పనా ॥ 35

చేసిచేయడు చేయక జేయుచుండు,
చేయనేచేయుచేయడు చేయడొకటి,
చేసువిడుచుటనిర్ణయ సరణిలేదు ॥ కల్పనా ॥ 36

ద్వైతమన్ననుకాదు యద్వైతమదియు,
సగుణమన్ననుకాదది నిర్గుణంబు,
ననుచువాదించుటలుమాయయట్లుగాదు ॥ కల్పనా ॥ 37

ద్వంద్వదోషవిరహితమై యంఅదముగను,
ద్వంద్వవాక్కులదోషంబు పొందబడక,
ద్వంద్వములవీడి యనుభవానందముగను ॥ కల్పనా ॥ 38

అనుభవంబన్నమింగుట లదియుగాదు,
సచ్చిదానందమన్నను సుఖముగాదు,
అనుభవాతీతమైయొప్పు ననుదినంబు ॥ కల్పనా ॥ 39

జీవుడుండినదేవుండు సాక్షియుండు,
జీవశివసాక్షులుండిన జగములుండు,
జీవశివసాక్షిజగములు లేవటంచు,
నిర్ణయోనాస్తిసర్వదా యనునుశృతులు ॥ కల్పనా ॥ 40

స్వప్నరీతినిచనుదెంచి సర్వజగము,
స్వప్నరీతిననుండును సరసముగను,
స్వప్నమునుమేలుకొనునట్టి చందమిదియు ॥ కల్పనా ॥ 41

కలనుగనుపడుజీవుండు కాలచయము,
కలనుగనుపడునానంద తెలివిజూడ,
కలనుగనుపడుజ్ఞానంబు కారణంబు ॥ కల్పనా ॥ 42

కలనుగనుపడుగురువులు కలనుశిష్య,
డరయకలలోనిమోక్షంబు యనుభవంబు,
కలనుఆత్మండు కలమేల్క కేవలాత్మ ॥ కల్పనా ॥ 43

కలనుసకలంబుముచ్చట్లు కలనుసర్వ,
బ్రహ్మదేవాదిదేవతల్ పరమఋషులు,
కలనుజాగ్రత్తగానొప్పు కేవలాత్మ ॥ కల్పనా ॥ 44

జాగ్రతావస్థస్వప్నంబు జూడనిదియు,
రెండునొక్కటిగానొప్పు రసికులకును,
రెంటినడుమను నిజముగా నుండుబయలు ॥ కల్పనా ॥ 45

యోగియైననుతానేమి భోగియైన,
త్యాగియైనను నేమి విరాగియైన,
పూర్ణభావంబుబుద్ధిలో బొడమకున్న ॥ కల్పనా ॥ 46

వదలకనువేరెగదలక మెదలకుండు,
నెప్పటికినినొక్క రీతిగా వేరుగాక,
సర్వపూర్ణంబుమరిసర్వ శూన్యమగుచు ॥ కల్పనా ॥ 47

మొదలేశూన్యంబు యిప్పుడు వదరనేల
ముందునననేలనిరతంబు ముక్తమగుచు,
భావనాతీతమైయొప్పు కేవలంబు ॥ కల్పనా ॥ 48

వక్కటేబీజమందున లెక్కలేని,
జనితమగునట్లు తనమనోజన్యపాన,
నంబుచేతననేక నన్యంబునగును ॥ కల్పనా ॥ 49

రోగికౌషధమునయిచ్చు భోగికెపుడు,
భుక్తమునయిచ్చు నుండును బుద్ధునకును,
ముక్తమునయిచ్చు నారీతి మరగవలెను ॥ కల్పనా ॥ 50

తన్ను తెలియకనుండిన తనువునేల,
మర్మమరయకనుండిన మతమిదేల,
బ్రహ్మమెరుగకనుండిన బ్రతుకులేల ॥ కల్పనా ॥ 51

దేహజగములు నిజమనిదుష్టజనుడు,
మోహమునబద్ధుడై చాలమునిగితేలు,
మాయయనిగానడీవెర్రి మానవుండు ॥ కల్పనా ॥ 52

ఇప్పటిదెసౌఖ్యమునుజూచి యిచ్ఛయించు,
ముందురాగలచేటు తానెందు తెలియ,
డకటవెర్రిలో వెర్రియీఅల్పమతుడు ॥ కల్పనా ॥ 53

యప్పటికినైన చెడిపోక నొప్పునట్టి,
హరిహరుల కెన్నగణితంబైనయట్టి,
సుస్థిరపదార్థ సుఖమునుజూడలేరు ॥ కల్పనా ॥ 54

జీవరూపాత్మ సూత్రాత్మభావనాత్మ,
ప్రత్యగాత్మయు సత్యాత్మ పరమయాత్మ,
ఆత్మనాత్మలుయిది మాయతాత్మలన్ని,
కలకలలులేనిదే సర్వకేవలాత్మ ॥ కల్పనా ॥ 55

బీజమునులేని వృక్షంబు పెంపునొందు,
శాఖపల్లవఫలపుష్ప చయమునాస్తి,
యాకలేనట్టికాకంబు జోకనుండు,
ఇదిగదాజీవజగములయింపువిధము ॥ కల్పనా ॥ 56

యెరుకమూలంబునంత రింద్రియములు,
కొమ్మలును దృశ్య చయపత్రకుసుమమరయ,
వాసనలు సుఖదుఃఖములు నొప్పుఫలము,
లుట్టిసంసారవృక్షంబు నిలనుబరగు ॥ కల్పనా ॥ 57

మాయతరువును సద్గురుమూలమనెడి,
పొరచేబట్టియు తుగుతో పెరికివేయు,
నుత్తముడుదక్క నొప్పునేవోగులకును ॥ కల్పనా ॥ 58

నీటిలోపల తెరగల్గు నీటనణగు,
చాట్పునను మాయ తాబుట్టిచనునుతానె,
నద్వయబ్రహ్మపరమపూర్ణాబ్ధియందు ॥ కల్పనా ॥ 59

చెట్టుబుట్టినగిట్టిన క్షితియుదాని,
జాలియేలాగునెరుగదో జగములన్ని,
పుట్టుగిట్టులెరుగదు పూర్ణబయలు ॥ కల్పనా ॥ 60

సాధనములన్ని దొమ్మరిసాధనములు,
యోగములునెల్ల పిల్లిసంయోగములను,
జపములెల్లనుకొంగరిజపముగాదె ॥ కల్పనా ॥ 61

వ్రతములెల్లశునకంపు వ్రతమువలెను,
తపములెల్లను అజగరదపమురీతి,
తిరుగుటెల్లనులొటిపిట్ట తగవుగాదె ॥ కల్పనా ॥ 62

కూడులేకను కొండలోకూర్చునుంట,
బుట్టలోపలవసియించు బాముగాదె,
యిట్టిక్రియలను పరబావ్యమెట్లుకలుగు ॥ కల్పనా ॥ 63

కోర్కెలెల్లను పోదోలి కర్మనిష్ట,
గురుతులేకుండ దేహంబుగురునిపాద,
రక్షగాజేసిపరమౌసరక్షణమున ॥ కల్పనా ॥ 64

శ్రీగురునిపాద తీర్థంబుస్వీకరించి,
సకలసంశయములనెల్ల సమతబాసి,
యించుకైనను నిర్భయాత్మకరీతి,
నుండునచలస్వరూపుడై యుర్విలోన ॥ కల్పనా ॥ 65

చూపులేలేవు చూచియుచూడబడడు,
వీనులేలేవు వినుచును వినకనుండు,

జన్మమేలేదు చచ్చియుచావకుండు ॥ కల్పనా ॥ 66

తనకుతానేగియగ్నిలో తపనమౌను,
తనకుతానేటిలోబడి తేలుమునుగు,
తనకుతాఖర్మబద్ధుడై తానెపుట్టు ॥ కల్పనా ॥ 67

పుట్టదదివేరే యెవరినిబుట్టజేయు,
దుండదొకరినితనయందు నుంచుకోదు,
యెన్నికకురాకతానె తానున్నదెపుడు ॥ కల్పనా ॥ 68

నేనునేననువాడు తాలేకపోతే,
నీవునీవనువాడను నీదువెనుక,
లీనమైపోయెబయలు తాననకనుండు ॥ కల్పనా ॥ 69

యెంతచెప్పిన యీబయలింతయైన,
కదలకనుచట్టువలె కలకాలరహిత,
మగుచుదానుండు వకటైననంటుబడక ॥ కల్పనా ॥ 70

పర్వతముజూచి శునకంబు పలువరించు,
పగిదిమానసమునగూయు సిగ్గులేక,
గట్టువలెనుండువదలక బట్టబయలు ॥ కల్పనా ॥ 71

మరణమునమూర్ఛవేళనుమరపుచాత,
నూరకుండెడితరి నిద్రపోవునపుడు,
యేకమైయుండు బాధలునేమిలేక ॥ కల్పనా ॥ 72

సూక్ష్మమగుసొజ్ఞగనుదీని చూటిగనక,
బహుళములచేత పరిపరిబాధనొంది,

తుదకుఁగానక పోవునుతనకులాడి ॥ కల్పనా ॥ 73

దర్పణములోని ప్రతిబింబరూపకరము,
కానవచ్చును వెయ్యేలకట్టుబడదు,
తెలుపనిచ్చును తన్నుతాతెలియనీదు ॥ కల్పనా ॥ 74

భయములేలను తానికభక్తుడైన,
బాధలేలను జగతినిగాధవలన,
యేనుగయునెక్కి వెరువునే శునకమునకు ॥ కల్పనా ॥ 75

తాననంగనుతనకు తాలేనెలేడు,
తనకుదేహంబుగలదనే తెలివదేమి,
గానజూడంగతెలివియే కర్మరూపు ॥ కల్పనా ॥ 76

తానునిర్మలుడైయుంటె తనకులేని,
కర్మమేలని పీడించికష్టపరచు,
ధైర్యమునులేనివారల కార్యమింతే ॥ కల్పనా ॥ 77

పంచభూతంబులను మరిపంచకర్మ,
పంచజ్ఞానేంద్రియములును పంచవిషయ,
మంతరింద్రియములు గూడిలమరుపాయ ॥ కల్పనా ॥ 78

జీవతత్వంబుమీద దేవతత్వ,
మమరుదానికిమీదను యమలమైన,
సత్తమాత్రంబుగా వెల్గుచిద్భవంబు,
దానికవ్వలకేవల దర్శనంబు ॥ కల్పనా ॥ 79

సత్తుసత్తునుగాదదిచిత్తుగాదు,

సగుణనిర్గుణములుగాదు సాక్షిగాదు,
ద్వైతమద్వైతమునుగాని దివ్యపదము ॥ కల్పనా ॥ 80

స్త్రీనపుంసకముగాదు చరముగాదు,
పురుషుడునుగాదు యిహలోకపరముగాదు,
కాదుకాదనేభావంబు గాదుసువ్వే ॥ కల్పనా ॥ 81

ఎరుకమరువులకును జూడ యెరుకసాక్షి,
యెరుకకేవిశ్వమెల్లను యెరుగబడును,
గావునను యిట్టిమాయకు కారణంబు,
యెరుకయిదిగానిదే మహాపరమబయలు ॥ కల్పనా ॥ 82

ఎరుకటన్నుమరుపన మనసనంగ,
మాయయనబుద్ధిహంకృతి కాయమనిన,
జగముజీవుడనంగతానగుచునుండు ॥ కల్పనా ॥ 83

ఎరుకకేపుత్రమిత్రాది పరిజనములు
యెరుకకేశత్రు గోత్రాదివరవిచిత్ర,
మంతయెరుకేగదావేరెయనగబడదు ॥ కల్పనా ॥ 84

విశ్వమంతయు యెరుకందునుద్భవించు,
వృద్ధిబొందును యెరుకందునొప్పగాను,
యంత్యముననెల్ల నెరుకందునణగిపోవు ॥ కల్పనా ॥ 85

స్వప్నమందునసర్వాది సముదయంబు,
తనకునేలాగుదోచునో తథ్యమగుచు,
నట్లుదోచునుయెరుకందు నఖిలజగము ॥ కల్పనా ॥ 86

ముందువెనుకనుముదముతో మదినిదెలసి,
సందింబులువిడనాడి సద్గురువుల,
యందిసేవించిపొందును ననుభవంబు ॥ కల్పనా ॥ 87

దెలియవలెనన్న నదియెందు తెలియనీదు,
తెలివిదానైన నదియెట్లుతెలియనిచ్చు,
తెలియవలె దేశికేంద్రునివలనగాని, ॥ కల్పనా ॥ ౬8

గురువనంగను గురునికిగుర్తదేది,
మేనుతోనున్న గురుడేమిపనికిరాడు,
మేనులేకున్నరుగు వెవరోముక్తిదెలుపు ॥ కల్పనా ॥ 89

వున్నవారలునున్న దేవుండజూపు,
లేనివారలు లేనిదేలాగుదెలుపు,
వుండులేములు రెండునుయండమావు,
లదియదిగాకబోధను పదిలపరచు॥ కల్పనా ॥ 90

లోనవెలుపట సమరసలీలదాల్చి,
వెలియులోనను యింతైన వేరులేక,
నుండులోవెలిపూర్ణుడై యుత్తముండు॥ కల్పనా ॥ 91

నొవ్వకుండునుతావేరె నొవ్వజేయ,
డతులవిజ్ఞానవంతుడు ననవరతము,
మూగిబాలునివలెనుండు మేనుమరచి॥ కల్పనా ॥ 92

వేషములునెల్ల భువిలోన గ్రాసమునకే,
కాదుకాదదిబల్యంబు ఖర్మమునకు,

యిట్టికర్మంబుగోరిన నెట్లుదొరుకు॥ కల్పనా ॥ 93

బట్టబయటనె విహరించు పట్టరాదు,
కలసియుండును యంతట గానరాదు,
చూచుచుండునుయెచ్చోట జూడబడదు॥ కల్పనా ॥ 94

క్షణముక్షణముకుబ్రహ్మాండ చయములన్ని,
పొందుచుండునుగురునిలో ప్రియముగాను,
ఈటకటాజీవుడూరికె కలసుకోడు ॥ కల్పనా ॥ 95

ఒరులునేననియెంతగా నొనరుచుండు,
నొరులునెవ్వరు తానెవ్వరొప్పగాను,
తానెవ్వరొ నొరులతా తెలియలేడు ॥ కల్పనా ॥ 96

సూక్ష్మదృష్టికి నిదిమహా సౌజ్ఞయగును,
యట్లుగాకున్న తెలియుట నజునికైన,
హరిహరులకైనబొందగా నర్థమగునె ॥ కల్పనా ॥ 97

హరిహరీయనినోరూర ననగవచ్చు,
భక్తుండుగావచ్చు లెస్సగా భజనజేసి,
హరినివిమర్శించిదాహరియగుట అరుదు ॥ కల్పనా ॥ 98

బయలనంగను గగనంబు బయలుగాదు,
బదులులేకనుచప్పని బట్టబయలు,
అట్టిబయలెప్పటికిజూడ నంతటుండు ॥ కల్పనా ॥ 99

యిట్టియనుభవవేద్య సద్యోగరసము,
గ్రోలసజ్జనసద్భక్త సంఘమునకు,

గానిపామరజనులకు గోచరింపదు ॥ కల్పనా ॥ 100

మృతముగానట్టిసత్యరామృతముసర్వ,
జగమునంతటనిబిడమై జెలగుచుండు,
మెక్కువారికిజన్మాలు మహినిలేదు ॥ కల్పనా ॥ 101

తన్ను దెలిసినసర్వమున్ దెలిసినట్లు,
సర్వమునుతానెతనకంటె పూర్వమందు,
తానెతనయందులీనమై కానబడడు ॥ కల్పనా ॥ 102

గోప్యమనగుహ్యమనగను గుర్తనంగ,
గురునికృపచాలతనయందు గలిగెనేని,
నిమిషమాత్రంబులోనది యమితమగును ॥ కల్పనా ॥ 102

శ్రీగురుభ్యోనమోయని చక్కగాను,
వొక్కసారినిబల్కితే లేక్కలేని,
కోటిజన్మాలపాపంబుగాలిపోదే ॥ కల్పనా ॥ 104

ఆత్మయేసర్వమనిచూచు నతనిసుఖము,
చెప్పగానెవరికైనను శక్యమగునె,
యాతడేదేవదేవుండు నవనిలోన ॥ కల్పనా ॥ 105

బట్టబయలైన పరదేశమిట్టిదనుచు,
తనదురూపంబులో జూపు ఘనగురుండు,
యింటులోవిత్తమునుజూప కేలదెలుసు ॥ కల్పనా ॥ 106

చలియులేనట్టివణకులు చాలనేల,
పూరులేకుండ నృపతిని వెతుకనేల,

మాయలేకుండనేవట్టి మర్మమేల ॥ కల్పనా ॥ 107

రామలింగాఖ్యులకుచాలా ప్రేమశిష్యు,
డనగపరదేశికాచార్యు లతనిభక్తు,
డగుచునొప్పను నాగనయనఘుడగుచు ॥ కల్పనా ॥ 108

నాగనార్యులసత్కృప నాకుగలుగ,
పావనంబైతి యునుమును పరుసవేది,
సోకుగతిర్నావకాష్టంబు చొప్పుగాను,
నాదుభయములుగాలె ధన్యుండనైతి॥ కల్పనా. 109

అప్పుదీరెనువడ్డితో నొప్పుగాను,
తిప్పలికలేదుపత్రంబు తీర్పనాయె,
తీర్పుగాకున్నముందర తిప్పలుండు,
చించివేసినదెందున్న శంకలేదు ॥ కల్పనా ॥ 110

బాలుడనునేను పెద్దలభక్తియుతుడ,
బాలరామనువాడను భక్తితోను,
నూరుపద్యంబులనువ్రాసినయముగాను,
వప్పుజెప్పినదప్పులు తిర్పుజేసి,
ప్రేమగైకొనరయ్య సత్పురుషవరులు ॥ కల్పనా ॥ 111

శ్రీగురుస్వామి నీకటాక్షంబుగలిగి,
శతకమునుజేసి నర్పింతు సేవకుడను;
కృపనుజేకొని యీకృతి కుతలమందు,
చంద్రతారార్కమగునట్లు చలగజేయు,
కల్పనాతీతయోగాత్మ కేవలాత్మ ॥ 112

గీతపద్యములు సంపూర్ణం.

శ్రీసద్గురుభ్యోనమః

గుంటుపల్లి కోట్లింగయ్యగారు వచించిన గురుస్తోత్రం - పద్యములు.

చ॥ జగతిని విశ్వకర్మకుల సంభవుడార్త శరణ్యుడైసదా
విగతభవుండు సర్వమను విశ్వముసృష్టినొనర్చు దేవుడున్
అగణితుడేలుచూరి వంశాంబుధి చందురుడంతరాత్మ సం
ప్రకటితకోటి ఈశ్వరుని పాదయుగంబుల కేనుమ్రొక్కెదన్ ॥

ఉ॥ మూలములేని గుర్తెరుగు మూలశరీరములేకనున్న యా
కీలునెరుంగజేసి భవఖేదమునన్ బడకుండ జన్మనా
శాలనుబాపి యుర్కను విశాలముగానిపదంబునిచ్చి మ
మ్మేలెడికోటిఈశ్వరు గురుప్రభుకేను నమస్కరించెదన్॥

ఉ॥ ఎప్పటికొక్కరీతిగను ఎల్లడనిండి మరేమిగాక యీ
స్వప్నపురాకపోకలను జూడయెరుంగక నున్నపూర్ణ మం
దొప్పుగతోచి తాప్రబలిదూరి నశించు జగంబులున్ సుర
స్వప్నమురీతిగాని యిదిసత్యముగాదనిదెల్పె యేలు శ్రీ
యఃప్రతికోటి యీశ్వరుపదాబ్జములెప్పుడుదల్తునెమ్మదిన్॥

చ॥ మలుకలులేనియీఅచల మార్గము సూచనజేసి యుండమా
పులవలెదోచు నీజగతివుద్యమమెన్నడులేదదెట్లనన్
కలలోసమస్తచిత్రములు కనులకింపుగచూచి మేల్కనన్
కలమృషయైనరీతిని జగంబనిదెల్పెటి భ్రాంతిపర్వతా
కులిశము కోటియీశ్వరునిగొల్తు పునర్భవనాశసిద్ధికై ॥

చ॥ అరయగ కర్పూరంబు శిఖినంటినమాత్రములోన నేకమై
బిరబిరమండి యాపైనపేరుకునొక్కటియైనలేనియా
తెరగునశిష్యుడున్ గురునితేజముసూచన సోకినంతనే
ఇరువురులేక యుండినది యేమొబయల్ గనుమంచుదెల్పుశ్రీ
హరిహరవందనీయుడగు నాగురు కోటయధీరుగొల్చెదన్॥

శా॥ విశ్వకర్మకులోద్భవుండ స్వగురున్విశ్వాసతన్గొల్చి యీ
విశ్వమందున కోటిలింగయయనే విఖ్యాతినామంబునన్
విశ్వాతీతము నాశ్రయించి గురుచేవేదాంత సారార్థమౌ
సుశ్రీయోక్తులు దేశికప్రభువరుస్తోత్రంబుతద్భావమున్
పశ్చాత్తాపహరంపుపద్యములునేబాగొప్ప గల్పించితీ
సుశ్చారిత్రమునందుగల్గుపరమున్ శోధించుడీ సజ్జనుల్॥

ఉ॥ అంబుజ సంభవాక్య నమిశాంబుధికిన్ శశి గుంటుపల్లి శ్రీ
అంబరకేశుదూపబసవయ్యకు తన్నిజపత్నియైన భ్రమ
రాంబకు గల్గినట్టి సువిరాజితపుత్రుడ కోటయాఖ్యుడన్॥
శంబువరప్రసాదగురు సేవకుపాత్రుడనై రచించు ప
ద్యంబులు తప్పుదిద్దుడనియా సుకవీంద్రులకోరి వేడెదన్॥

గుంటుపల్లి కోటిలింగయ్యగారు వచించిన తత్వములు.

శుద్ధ సావేరి రాగము అటతాళం 1

పన్నాదిపరిపూర్ణమాయేయెరుకా యెన్నటికేమిలేదాయె ॥ప॥

పన్నుగనిజగురు పదయుగళము మది
సన్నుతిజేసియీసద్బోధనెరిగియు మన్ననతో బహుమాన్యుడౌ
గురుమంత్రసూచన గాంచి అనయము
వున్నదే బయలెరుకలేదన్ చెన్నుయిదిలేకన్నిదిక్కుల ॥పు॥

సాధనములు గోరుమదినిచాలా
బాధలొందక నిజగురుని బోధచెబయలునింపొందగాంచెరుకను
పోదోలుతెరగు సద్బుద్ధినెరింగిన నాదుకళబిందాదికములం
దేదిగాకను ఖేదమోదములాది మధ్యాంతరములేకను
అన్ని కాలములొక్క తీరుగ ॥వు॥

గొప్పకొంచెము లెంచబోక మదిని
తప్పు తోవలభ్రాంతిలేక తప్పకబయలున్న
దెప్పుడెరుకలేని చెప్పసద్గురుబోధ వొప్పునెరింగిన
స్వప్నరూపకమైన నేరా నప్పుడేనుజగంబులై యున్నప్పుడును
నేజగతియును లేనప్పుడిప్పుడు యెప్పటికి గలిగున్నాది
పరిపూర్ణమాయే ॥వు॥

భావాభావరహితుడైన గురుసేవయొనర్చి మోదమున
యీపుత్తబట్టబయలేమిలేదని దాని భావము గురునిచే
బాగుగనెరిగినిర్భావులై బ్రహ్మాండమెరుకల భావమని యీ
త్రోవచేతను కేవలముగనియెరుకవిడచే
కీలుదెలసిన నిండిఅంతటవున్నాది పరిపూర్ణమాయే ॥వు॥

మూలములేని గుర్తెరుగూ తనువే కాలమునులేనిమరుగూ
లీలగనిజగురు కీలుదెలిసినయెరుక మేలుకందున
కలమృషయైన విభామాని చాలాదెలసి యిప్పుడిరుకు
విశాలములుగా కచలగురుడౌ యేలుచురి కోటేశ్వరుండై
యచటజూచిన సందులేకను ॥వు॥

కాసుకైన కొరగాని యోగభ్యాసలక్ష్యమదిబూని
గాసిజెందక నిజదేసికేంద్రుని సేవజేసి బయలెరుకలజూచి
మానెరుకాను గ్రాసవాసవివర్జితంబవిలాసమాకైలాసమునుగని
భాసురంబుగ కోటిలింగయప్రకృతిద్వయదోషరహితుడై
నిలచున్నది ॥వు॥

కల్యాణి రాగం అట తా. 2

అహహా యేమిచిత్రము సద్గురుకరుణ హాశ్చర్యముగ దోచెను
అహహాయిహపరములకు మీరిన అచలమెఱిగిన గురుతుయెరిగే
బహుగనేనను ఈశరీరము బోయెనిముషములోనమృషయై ॥అ॥

ముందువెనుకమధ్యను గలిగియెడ సందులేకంతటను
వుందిబయలని వూహబొడమిన బంధమూలంబైనయెరుక
సందుసను లేకెందుబోయెను అందుదూరదుయిందునగుపడ ॥అ॥

మించినకృపచేతను అచలమును జూపించిన తరువాతను
పంచభూతాత్మకము నగునే గాంచుచున్న ప్రపంచమనుభ్రమ
ఎంచసూర్యునికింబములుగని మంచువిచ్చినమార్గమాయెను ॥అ॥

తుదమొదలునులేనిది బయలుమొట్టమొదలు మీకృపచేనది
ముదమునను దెలియంగభవసంపదలచేవిలసిల్లుమాయయు
కొదమసింహము స్వప్నమున గను
మదగజేంద్రము విధమునాయెను ॥అ॥

ప్రజ్ఞానరహితమను మీసూచన సొజ్ఞగనిన మీదను
ప్రజ్ఞచేజగములను లయ వుత్పత్తిగాంచెడి సాక్షినను నహ

మగ్ని హోత్రునిగనిన భల్లుకమదరిపాఠువిధంబునాయెను ॥అ॥

కలకాలమొకరీతిని నిలచిన బయలుగంటి మీదయమదిని
ఖిలకుకారణమగుచుననయము కలకలనుజెందించునెరుకయు
జలజమిత్రునిగాంచిచీకటి జనినగతిజనె యేమిజెప్పదు ॥అ॥

చేసినదయతోనను ప్రకృతిద్వయదోషరహితునిజేయును
వాసిగను వాక్యత్రయంబుపదేశమిచ్చిన వేదములు యితి
హాశశాస్త్రపురాణములు అరగాసుకునుకొరగాకపోయెను ॥అ॥

సాటెందులేకుండినా శ్రీయేల్చూరికోటేశకృప గనిన
కోటిలింగదుతోట్యనంత కోటిబ్రహ్మాండములు నెరుకయు
మేటిగురుశిష్యులు నుగలరను మాటపోచద దేమొగదయిక ॥అ॥

శ్రీరాగము చాపుతాళము 3

దయచేసెనమ్మా సద్గురుడింకభయమేమెకొమ్మా
భయదమౌసంసారభవకూపమెడలించి
ద్వయదోషరహితమౌ ద్వాదశాక్షరినాకు ॥దయ॥

యేలానీకనెనూ అష్టాంగయో గాలబోధలనూ
మూలములేనెరుక మేలుశరీరమే
కాలములేదని కిలైనషోడాశి ॥దయ॥

పంచభూతాదులెరుక ప్రపంచములేదు యెంచాగకలలో
యేతెంచినగతిదీని ద్రుంచునాయుధమని పంచాదశాక్షరి ॥దయ॥

పుట్టువంధ్యకునుయన్నదుసుతుడు పుట్టినట్లుగనుబట్టబయలులోన

ప్రపంచమెన్నడు పుట్టలేదని దానిగుట్టుస్పష్టముగను ॥దయ॥

శివరూపప్రభుడూ శ్రీయేల్చూరి శివకోటీశ్వరుడూ
స్వవిశేషత్రివిధప్రసాదములొసగి కృప
భువినికోట్లింగయ్య కవినేలు గురుడిట్లు ॥దయ॥

కల్యాణి రాగము యేక తా. 4

సాధింపనలవికాదు గురుకరుణ కేదియిల సమములేదు
ఆదిమధ్యాంతంబులనుమాటలేనిదది
ద్వాదశాక్షరివస్తు ద్వయదోషరహితమది ॥సా॥

హేతువేమియు లేనిది అది పంచ భూతాత్మకముగానిది
నూతిమధ్యనువెల్గు జ్యోతియనరానిదది
ఖ్యాతికై వదరు దుర్నీతులకు మదినియిది ॥సా॥

అంతయింతనరానిది ఒకరీతి సంతతము నిలచున్నదీ
పంతంబులాడదది భ్రాంతిలేకుండు నది
అంతటను నేబ్రహ్మమను పలుకువారికిది ॥సా॥

నేను నీవనరానిది సర్వమును తాను నేననకున్నది
రానిపోనిది సచ్చిదానందరహితమది
పూనిగురుకనుసొజ్ఞ గనని మనుజులకునిది ॥సా॥

యెరుకమరపులులేనిది అనిశమును పరిపూర్ణమైయున్నది
గురుగోప్యమగుచునది గురుతులేకున్నది
తెరవు గానక సత్యమెరుక యనువారికిది॥ ॥సా॥

జ్ఞానకర్మలు లేనిది యిట్టిదనగానశక్యముగానిది
మానుగ బ్రహ్మాండమవలిదై బరగునది
తానుతానైతినను తత్వవాదులకునిది ॥సా॥

మహిమలేమియుఁలేనిది అది షణ్మతంబులును గాకున్నది
మోహిగాకున్నదది వూహగాకున్నది
సాహసంబున శాస్త్రవేత్తలనుదినముమది ॥సా॥

పుట్టుచావులులేనిది యేవేళఁబట్టబయలై యున్నది
అట్టిట్టుకవలనిది ఆకారరహితమది
ద్రష్ట నేనిత్యమను దుష్టమానవులకది ॥సా॥

మూటినంటకయున్నది శివజీవ కూటస్థులునుగానిదీ
మేటి శ్రీయేల్పూరి కోటేశుపదము మది
కోటిలింగయగన్న సూటిదెలియక నది ॥సా॥

ఆనందభైరవి రా అడి తా. **5**

పరిపూర్ణమింతాని తెలియరాదురా నిజగురురూపమై
యున్నదెమొచూడరా నిరుపమముగుచునిలచి అనయమును
యెరుకమరపులకుపరమైయుండిన ॥పరి॥

శ్రు॥ యతో వాచోనివర్తంతే అప్రాప్యమనసాసహానిర్బంధం
నిర్మలం నిత్యం నిశ్శబ్దమనుమవ్యయం॥
కలకాలమొకటీగనున్నాదిరా యాడ ముట్టగుచ్చేటందుకు
సందులేదురా పలుకులకందాకనేయున్నాదిరా మనసు
తలపులచేదెలియగరాదురా కఁజాగ్రతలకవలనైయనిశము

పలుకులేకనిర్భయత్వైయుండిన ॥పరి॥

శ్లో॥ మాయాకార్యమిదంనాస్తి యహంనాస్తిపదాస్తితం
అంతర్బాహ్య సదాలింగం నౌమిసర్వమయంగురుం
లోవలబయట నేసొజ్ఞ లేదురా నామరూపాదికులగోత్రములు
గాదురాచూపు రేపుమాపుప్రాపుగాదురా సర్వమాపోజ్యోతి
మాయనమ్మరాదురా రూపరహితమైలోపలివెలి నిర్వ్యాపక
మంతటనిండిన అచలము ॥పరి॥

శ్లో॥ పూర్ణాత్ పూర్ణేతరంనాస్తి పూర్ణమధ్యే జగన్నహి
అణొరరియతంనాస్తిమహతో మహిత వర్జితః
సాకారనిరాకారములుకాదురా గురుతులేకనున్న దేమియన
రాదురారాకపోకలను జెప్పరాదురా భూమిఆకాశాది
భూతములుగాదురా లోకంబులు తనలోనదిరుగగను
జోకమీరనాజోలెరుంగని ॥పరి॥

శ్లో॥ రక్షకోవిష్ణు రిత్యాది బ్రహ్మసృష్టిస్తుకారణం సంహారో
రుద్రయిత్యేవం సర్వమిథ్యేతి నిశ్చితం
పుత్పత్తిస్థితినాశములులేదురా జగదుత్పత్తికచలముకర్త
గాదురా చిత్ప్రకాశమున్నదనరాదురా సదసత్ప్రకాశమునకు
ఆదిలేదురా సత్వాత్రులకీసరణినరయ కర్తృత్వ
సర్వసాక్షిత్వరహితమగు ॥పరి॥

శ్లో॥ మాయాకార్యమిదంనాస్తి మాయానాస్తి భయంనహి
గురుశిష్య ద్వయంనాస్తి హ్యుపదేశః కథంభవేత్
పరమపదమునందు జగతిలేదురా మోక్ష నరకస్వర్గమరణజనన
మేదిరా యెరుక బయలునందు పుట్టలేదురా శిష్యగురువులనే

గుర్తుగానరాదురా పరమాత్ముండైబరగు నచలసద్గురువరు
డేల్చూరి కోటేశ్వరుడగు ॥పరి॥

శ్లో॥ మూలాభావమిదంజ్ఞాతుం నశరీరం కిమస్తిన స్వప్నే
ప్రతీయమానాని రూపాణియథాతథా
బట్టబయలుపుట్టెననరాదురా యెరుకపుట్టుటకు మూలమేమి
లేదురా గుట్టు గురుడుదెల్పకున్నగాదురా స్వప్నమెట్టిదో జగ
మట్టిదేమిలేదురా గట్టిగగురుపదకమలములనుజేరి కోట్లింగయ్య
మదిగ్రోలురసాంమృత పరిపూర్ణమింతాని తెలియరాదురా॥

కేదారగౌళ రా. అట తా. 6

గురుసార్వభౌముని గొలచినందుకు మోహ పరితాపమెడలించెనే
గురురాయులు పరిపూర్ణ మెరిగించెనే శరణుజొచ్చిన నన్ను
వెరువకునిక దరిజేర్తు నిన్ననిజెప్పెనే దయగుప్పెనే
పరమపదమొకటియును లేనిదె యెరుకయును గల
దరసియాలేనెరుకనిడు సంశయమునికనిన్నెన్నటికిబాధింపదనెనే
॥గురు॥

సాధనములచేత సాధింపరాదు యీ బోధమర్మమనెనే
గురురాయలు కాదుమోక్షము అరకాసుకైనను కొర
గాదీయోగములనెనే వినుమాయనెనేబాధకములేమియునులేని
పరమపదమార్గమున నినుబహు వేదనలచే నీవ్యథవేగమున
బరిమార్తుననెనే ॥గురు॥

అంతర బాహ్యములందున పరిపూర్ణ మనువుగ జూపించెనే
గురురాయులు భ్రాంతిరూపకమైన బ్రహ్మాండమెరుకల

భ్రాంతివిడుమంచనెనే నిజమిదెననెనేఅంతటనునిండున్నచలము
నందునను యెరుకేమీలేదీ వింతజగములు స్వప్నమని
నన్నెంతటను లేకుండజేసెనే ॥గురు॥

మంత్రములేకున్న తంత్రముచేతను సంతుగాదనిచెప్పెనే
గురురాయులు మంత్రతంత్రములలో మఱగుదెలియకున్న
మాయపీడదనెనే యిదిగూడి జగమనె
మంతనంబునదెలసి నీవీ మంత్రమును నీశేమమునకై
తంత్రరూపకమైన యీ మొలత్రాడు లేన్గోచెట్టుమనెనే ॥గురు॥

యెరుకమరపులుగాని పరిపూర్ణములజగతి యెన్నడులేదనెనే
గురురాయులు గురుకృపయనుమేల్కగని చూడకలరీతి
గృంకిపో నిదియనెనే మరువకిదియనెనే సారదికన్నులజూడగ
కర్పురమునగ్నియు గలసివెలిగేకరణిజనునిట
గురువుశిష్యుడు యిరువురును లేరనుచుదెల్పెనే ॥గురు॥

మేటియౌఆలవాల పాటియీపురిగురు సూటియిదేననెనే
గురురాయులు కోటిమాటలకిదిగురు తెరుగు మికదీని
సాటేదిరావనెనే భ్రమదగులదనెనే యేటికిక కల్పములు దబ్బర
యేలుచురి కోటేశుకృపమది సాటిఅన్యము నెరుగకుండిన
కోటిలింగయ దృఢమిదనెనే ॥గురు॥

బేగడ రాగం అట తా. 7

సిగ్గులేదటెజీవమా నిజగురు పాదయుగ్మము మదినమ్మమా
సిగ్గులేదటె నీకు శ్రీగురుసూచన సొజ్ఞనంతటనున్న సత్యము
నెరిగిన స్వర్గనరకము చావుపుట్టులు నిగ్గనేరని వనుచు సదురు

యాజ్ఞచేతను తెలిసివిడువక అహమె(బహ్మంబనుటకింతట ॥సి॥
మూలమేమియునులేని యీగురుతెరిగే కీలుబొమ్మలుమిథ్యని
పాలుమాలకదీని పఠియించుమని సామికీలుదెలసితివేని
చాలువేవేళకు కలలోనవాంతర పిశాచాలునగు యీ జగము
నెరుకల జోలిదలపకుమంచుసార్యులు జూతిచే(ప్రహరించిరంతట
॥సి॥

కామాదులనుబెంచకే (బామికపరభామలపైనుంచకే
యేమిలేనిసకల యీనిర్ణయములన్ని తామునిశ్చయమని
దలచుటకల అన్యకామినితో రతిజేయువిద్యయు స్ఖలనమై
మేల్కన్ననచ్చట భామయున్నదె తెలియుమిక
యీ (భాంతివదలక నాశపడుటకు ॥సి॥

మాటలు వేయెందుకు యూథిగరాజబాట దెలసినందుకు
కోటివిధములకుయీ సూటీ విడువకు మీయే చేటుజెందక
నేల్చూరి కోటియీశ్వరుజేరుమిక పరిపాటిచే నుండేటి మనుజుల
పలుకరించెద వెందుకిక ఛీ ॥సి॥

రేగుప్తిరాగము ఆది తా. **8**

మృషరాయీ జననమరణము మేల్కొసినకలగతి ॥మృ॥
పాసగవుత్తది పరిపూర్ణ మేమిలేవని విషరహితబోధ
విధములేవేగమున అసదృశుడగు గురుకృపచేననుపమైనిలచియు
నీ దశదిశలను నిండిన ద్వాదశి నిమిషమున నెరంగినది ॥మృ॥

అరవః రతేమిలేకనూ అద్యంతమగునది విరహితమగుచు
నెందునూ నిరతమొక్కటిగాను నిలచియున్న బయలును
నిరిహేతువౌ గురుని నిజసూచనెరిగిన లేని యెరుకయు

దార్పురుషుడు నంబరకుసుమంబటదెచ్చియు ధరమిథ్యనబరగిన
దొరకు దొరకన్నదురు యిచ్చెననిన తెరవుననిధి ॥మృ॥

సందియములను మానుముసంకల్పవర్జితముంది వేగమునగానుము
ముందువెనుకమధ్యమునందు నిండుతత్వము బంధముక్తి
రహితవరునిచేగన్న తేలివంధ్యాసుతుడు మృగజలముల
బిందెలగొనితెచ్చియు మొదలెందులేని ప్రభువున
కానందముగను తృష్ణదీర్చెననినగతినిది ॥మృ॥

అజహరిసురులకైనను అయ్యాచలమునుగన అలవిగాకున్నదౌవిను
గజముకంఠీరమును కలలోగన్నట్లుగాను నిజగురుకృపతోను
అజునిగన్నమిథ్యాను రజ్జుసర్పముగరచిన గజిబిజియై
యాత్మజుడీల్గిన అజనితునకు తల్లిదండ్రులు
అసురని యేడ్చిరనినగతి ॥మృ॥

యిరుగుతరుగులులేనిదది యెల్లప్పుడు నిలచినపరమాత్ముడైన
సుస్థిరగురు శ్రీయేల్చూరి కోటీశ్వరుడీదారిపర కోట్లింగయ్యా
చారి కిరుపుగదెల్పి కడతేరసుస్థిరమతియై పరిపూర్ణము
నెరిగెరుకేగెను ధరణినరశృంగము మృగమరణ
మమరజేసెననిన గతినిది ॥మృ॥

సావేరి రాగం చాపు తా. 9

దేవానీదు నిర్దేహమిట్టిదియని తెలియశక్యము గానిదీ
భావజారిపద్మ భవహర సురులకు పరిశీలింపగ రానిదీ
తిరముగనున్నదీ పాపయువరహితమైయంతట

సార్వకాలము నొక్క రీతిగ కేవలంబుగ బట్టబయలై
కిమ్మనగరాకుండు నిజగురు ॥దే॥

జననమరణములను జెందాకసతతము జగదాతీతమైయున్నది
కనురెప్పపాటున ఘనగురుసూచన గనువారిభాగ్యమది
తనువెరుకలేనిది అనయమొకటిగ ద్వాదశనుమంత్రార్థమై
నిండుంది సద్గురు ననువుగనుగొల్చిగననేరని
మనుజులకు నణుమాత్రమైనను ॥దే॥

సత్తుచిత్తులు సర్వసాక్షి జ్ఞానానందసముదాయములుగానిది
సత్తుగసద్గురు చరణసేవకులైన సాధులకును సొమ్మది
నిత్యమైయున్నది గుర్తుయెరుగు శరీరములకును
కొంతమూలములేదటని గురుడంతుజెప్పిన యెరుకలేకను
వుత్త పరిపూర్ణమైయున్నది ॥దే॥

ద్వయితాద్వయితములను దగులాకమిగులాక తానేమిగాకున్నది
నయముగ యెరుకైన నాదుబిందుకళలనంటక నిలచినది
అయమచలమగునది అయిదుభూతము లైదుకోశములాత్మ
జీవుడు జగముగాండి మైదుస్వప్నము వంటిదనుగను
మాన్యులకు గాకితరులకు గురు ॥దే॥

నిరతిశయంబగు నిర్వాణపదమైన నిర్బాహ్యమైయున్నది
గురువరుడేల్చూరి కోటేశుప్రభుడయ్యు గురుతింపరాకున్నది
పరమపదమైనది సరగునను శ్రీకోటిలింగయ సద్గురు కృపచేత
గాంచియు పరమ పురుషుండైన బయలది
పామరపు పాండిత్యులకు గురు ॥దే॥

శహన రా. అట తా. **10**

యీ మూలములేని గుర్తెరుగుశరీర మేమిలేదనిచెప్పెనే
గురురాయులుభామరొననుకోటి పర్యాయములకు యీ భావము
గనుమనెనే గురురాయులీ ॥మూ॥

దయచేసిసూచన ద్వయదోషరహితమౌ ద్వాదశాక్షరిదెల్పెనే
అయమాత్మయనుటుళ్ళక్కియు నిజమీ బట్ట
బయలున్నదెరుగుమనెనే గురురాయులీ ॥మూ॥

సకలవేదపురాణ శాస్త్రాదివిద్యలు వికలములనిచెప్పెనే
ప్రకటముగాబట్టబయలుగాంచెరుకను యికదలంచకుమనెనే
గురురాయులీ ॥మూ॥

పుట్టుచావులులేని బట్టబయలునయెరుక పుట్టలేదనిచెప్పెనే
కట్టడిజగములు కలదోచురీతియో గుట్టుదెలియుమనెనే
గురురాయులీ ॥మూ॥

సదయుడై అచలము ముదముమీరగమొట్ట
మొదలునాకుదెల్పెనే విదితముగ యెరుక వివరించి యెరుకను
విడిపించి వ్యథమాన్పెనే గురురాయులీ ॥మూ॥

సత్తుచిత్తులతోటి సర్వమునెరిగేటి సాక్షినీవని చెప్పెనే
సత్తుచిత్తులు జగత్సాక్షి యీ బయలున
సర్వదాలేదనెనే గురురాయులీ ॥మూ॥

సాటిలేనేల్చూరి కోటేశ్వరుడులేని చోటులేదనిచెప్పెనే
మేటిగుంటుపల్లి కోటిలింగయ్య రాజబాట
సూటిదియనెనే గురురాయులీ ॥మూ॥

పంతువళి రాగము ఆది తా. 11

యేమనిజెప్పుదునూ గురుకృప యెంతనిజెప్పుదునూ
నామరూపక్రియనటనవికారము లేమిలేకనిరామయమగునది ॥యే॥

మేలుకీడులందు దగులని మేటిబయలునందు కాలత్రయముల
కడునెరుకయులే దేలపెక్కలీ కీలుదెలియుమిక ॥యే॥

సర్వకాలములను నిజముగ సర్వావస్థలను నిర్వాణునిలో
నెరుకపుట్టులే దవ్వలస్వప్నము తనకుదోచదిక ॥యే॥

చావుపుట్టుకలేని వదిగురు సేవలేకదాని భావముదెలియుదు
బ్రహ్మాదులకును కేవలముగ పరభావమైనబయ ॥లేమ॥

యేడినిశ్చయముగా గనుముపదేశమపద్ధముగా అనవిన
గురుశిష్యాదులులేరని పెనగుచ్చెరుక మునుపేలేదిక ॥నేనేమని॥

నిరుపమ సద్గురుని శ్రీ యేల్చూరికోటీశ్వరుని
కరుణను కోటిలింగకవి నెరుకయు నిరసనము
సుస్తిరదరిమదికా యేమనిజెప్పుదును గురుకృపయెంతనిజెప్పుదును॥

శుద్ధసావేరి రా. ఆట తా. 12

యెందెందుదిరిగిన యేమిలేదు ముక్తి యిందేయున్నది చూడరా
యిదిగోముక్తి యిందేయున్నది కానరా అందముగా గురుని
పొందిక దెలియక మందబుద్ధినిదిరిగే అంధూలకెల్లను
అందరాకను సందులేకను యెందుజూచిన నిండియున్నది
పొందుగను పరిపూర్ణముగను చందమెరుగక లేక గురువుల
నిందజేయుచుముందెగానక పొంతకేగెడు పందమనుజులు ॥యెం॥

క్రొక్కి సద్గురు సేవ మక్కువతో జేసి ముక్తి ముందటగానకా
అహమునుబాపే దిక్కు నీవనివేడకా యెక్కువ తక్కువ
లెంచుచుకుజనులై కక్కసపడువారి కెక్కడదిరిగిన
చిక్కబోదది చక్కగావిను దిక్కుదిక్కులనిండియున్నది
వుక్కుమీరియు నక్కడిక్కడమిక్కిలిగ యిహపరమునేరని
నిక్కి సద్గురుజేరనేరక టక్కులాడెడి కుక్కలకు భువి ॥యెం॥

ప్రార్థించి గురుపాదతతీర్థముగ్రోలక వార్థిక్యులైమదిని అవనితిరిగి
శ్రద్ధలేక తుదిని అంతరార్థముదెలియక వ్యర్థులైభువిలోన
తీర్థయాత్రలు యెంతతిరిగి నిరర్థులయ్యేడి లుబ్ధమనుజు
లెదార్థముగ నిలచున్న బయలును సద్గురుకృపచేతగాంచి
యనర్థమీ యెరుకనుచు విడువనిగార్ధభములకు ముజ్జగంబుల
॥యెం॥

కడువడిబయలు యెల్లెడలనిండియున్న దెడతెగకదిగానక
అభిమానము విడచిగురుపగూడక తడివస్త్రములుగట్టి
మడిమాయలెంచేటి మిడిమాళనరులకెక్కడ దొరకుమోక్షము
కడుముదంబున దేశికేంద్రుని అడుగులకు ప్రణమిల్లిముక్తిని
తడయకిక కనురెప్పపాటున బడయలేకను పుడమియందున
వడలుబెంచుక తిరుగుచుండెడి జెడమతుల కీయడవిమూర్ఖుల ॥కెం॥

పాటులేనిసంత కూటముస్థిరమని నీటుగదిరుగుచును
పెద్దలచెల్లాటలమీరుచు వాటముగాగురుని సూటిదెలియలేక
బూటకములుబల్కి ఘూటాలకెల్లను యేటికబ్బను
బయలు దేల్చురి కోటిలింగేశ్వరునిగొల్చె సూటిగనుగొనకున్న
నిజమిది కోటయాఖ్యుడు సాటిజెప్పక మేటిబయలునుగానకను
తాటోటిమాటలు బలుకువారికి ॥యెం॥

కమాచి రాగం చాపు తా. 13

విడిపోకుండునెయెరుకా వేవేగమెవిడిపోకుండు నెయెరుకా
కడువడిగుకనిపోబడి గనుంగొని తానెన్నడుగాని
పరిపూర్ణునుగన్న మీదటఅడుగుజరపక రాకనెప్పుడు ఘడియు
నిలువగరాగనెప్పుడు బయలునను చొరబడుటకవకాశంబులేకను
వడిగసింహము గనినకరిగతి ॥విడి॥

రాగద్వేషములుమాని సతతము నిగమార్థముగనుగొని
ప్రాగర్థచరమార్థ యోగములకును సంయోగమైన బోధ
శ్రీగురుకరుణించె బాగుగనువిని జగమునెరుకల వేగమునవిడి
ద్వాదశాక్షరి యేగులేకనెరింగి యిహపర
త్యాగులైయున్నట్టివారిని ॥విడి॥

పంతములనుదొలగి నడినాళమం దంతరంగమునెరిగి
భ్రాంతులకదిమూలబలమని సద్గురు చెంతజేరి యెరుకనెంతలో
వదలియో కొంతమూలంబైనలేక ద్వంతమెరుగనదేమిలేదన
వంతుకెక్కిన షోడశాక్షరి సంతతము పఠియించువారిని ॥విడి॥

వంచనేమియులేకను చిజ్జడముల ద్రుంచి నిశ్చయముగను
పంచభూతాత్మ ప్రపంచముమిథ్యగనెంచి సద్గురుని సేవించి
బయలునుగాంచి మించిగుర్తెరిగేటి ద్వివిధప్రపంచములు
వేయంచులునుగల పంచదశియనుఖడ్గమును
ఖండించిమించిన వార్నిసతతము ॥విడి॥

వగపుజెందబోకను తనువెరుకల దగులకరానీకనూ
అగుపడుచున్నయీ జగముతామృగ తృష్ణయగును

నిశ్చయమని మదిలోనదలచుక సగుణ నిర్గుణ రహితుడేల్పురి
స్వామికోశేశ్వరునిపదము పగలురాత్రులు హృదయమున
యెడతెగక గొలిచేవారిననిశము ॥విడి॥

సాటిలేకభువిని గురుకృపమది పాటులేకమదిని చేటుపాటులరెంటి
జెందాకనిజగురు సూటిచెనిల చెరుకమాటలేకుండీయు
వాటముగ పరిపూర్ణ జలనిధి గాటముగమథియించి అమృతము
తేటగాపానంబుజేసెటి కోటిలింగయబోటివారిని ॥విడి॥

ముఖారి రాగం చాపు తా. **14**

యేమిగాకున్నదది సద్గురుకృపా యేమాని అనరానిది
కామమోహ క్రోధములలోగలయకనిశము నొక్క్రరీతిని
నామరూపక్రియలులేక నిరామయుంబై నిలచిఅంతట ॥యే॥

ఆదిఅంత్యములేనిది కలగుణబిందునాదాములును గానిది
వాదభేదములుడిగి సద్గురు పాదములు మదినమ్మికొని
తద్బోధజెంది కృతార్థులయ్యేడి సాధుజనకైలాసమదితా ॥యే॥

మంచిశ్రభలులేనిది వసుదాదిభూత పంచకమునుగానిది
అంచితంబుగ రేయిబగలం చెంచరాజన్మాది మయమౌ
పంచకోశాత్మకములేనిది కొంచమిది గొప్పనగరానిది ॥యే॥

చూపులకందనిపి యెన్నడు పాపపుణ్యములునుగానిది
యేపురేగండత్రయంబు యెరుపునీలము తెల్పులనియెడి
రూపవర్ణ త్రిపుటిరహిత నిర్మలంబైనిండి అంతట ॥యే॥

గాత్రవర్జితమైనది అదినిజగురు సూత్రమందకగానిది
నేత్రజింహ్వఘ్రాణత్వక్కు శ్రోత్రయింద్రియములుగాదది
పాత్రులకు భువిద్వాదశాక్షరి మాత్రమైయున్నదదియేమో ॥యే॥

పలుకుల కందనిది కలకాలము నిలకడైనిలచున్నది
చలికి యండకు వానగాలికి నలయకను నిబిడీకృతంబై
తలపుమూలము లేకనెరిగెడి చలన దేహద్వయము లేనిది ॥యే॥

జననమరణము లేనిది దానందెరుక జగమున్నదనరానిది
అనయమును పరిపూర్ణ నిర్గుణ అచలపరశివుడైనయేల్చురి
ఘనుడు కోటేశ్వరుండయ్యును గనగశఖ్యముగాకయున్నది ॥యే॥

మూటిలోవెలినున్నది జీవేశ్వర కూటస్థులునుగానిది
మేటియగుధర గుంటుపల్లి కోటిలింగయకెపుడుస్వర్గము
తేటగాబయలయ్యె నిజగురు సూటిరస్తాబాటవంటిది ॥యే॥

పంతువరాళి రా. జుల్వ తా **15**

గురుడెదైవమనుచుజూడరా జీవాత్మదెలసి ॥గు॥
గురుడెదైవమనుచుజూడు యెరుకమరపులేమిలేని
మరుగుగన్నవారికెప్పుడు మరణజననమేమిలేదు దురుసుగుణము
లెల్లమానరా పరిపూర్ణమునకు గురువరునకు వేరులేదురా
యరుగుతరుగు పరుగులేక నిరతమొక్కరీతి జగమునెరుకగాక
నిలచియున్న పరమపురుషుడైనసత్య ॥గు॥

అంగలింగ సంగమెరుగరా లింగాంగ మెరిగి
లింగదేహ భంగమరయరా అంగలింగమూలమధ్య

సంగమైన గురుతువిడచి సంగరహితమైనబయలు సంగతెరిగి
రంగుమీరి పొంగకుంగకున్నదరయరా అదినిత్యమనుచు
భంగపడకు భ్రమదొలంగరా యింగితంబు నెరిగిదేశిక
పుంగవునిగలసితేని అంగరహితమైన
పూర్ణలింగమనుచు నిండియున్న ॥గు॥

మిన్నుమన్నుసున్నశాయరా హృత్కమలమందు
నున్నదీని చిన్నెలెరుగరా యెన్నబోకు జగమునందు
అన్నిరూపులైసయెరుక మిన్నుగానుజూడు
మూలమెన్నడేమిలేదుదీని కున్నదియున్నట్లుదెలియరా
యీలేనియెరుక యెన్నడచలమందులేదురా యెన్నటికిరాకపోక
లన్నమాటలేక నిలచివన్నెలన్నిటిని మీరివున్న వస్తువైననిత్య ॥గు॥

ఖేదమోదములు మానరా నిశ్చలుడవగుచు
వాదభేదములు వీడరా వాదులనుజేరి నీవు కాదుయనకు
మిధ్యరయిది నాదుబిందు కళగుణముల పాదువదలిగురునిచే
ప్రబోధజెంది అచలమెరుగరా యిలనీవుగాక వేరులేదటంచు
దెలియరా యేదితేలుచున్నదో అదేమిలేదనుచుదెలిసి
సూదిమోప సందులేని ఆదిమధ్యాంతరహిత ॥గు॥

మూలమాయ నెగరజిమ్మరా గురుకరుణసర్వకాల మొక్కరీతి
నుండురా మూలమేమిలేనియెరుక మేలుదేహములులేక
కలకాలమొక్కరీతినున్న పలుకులేనిఅచలమెరిగి కీలుదెలసి
తాలుబుచ్చరా జగమెరుకలనెడి చాలువిడువు మింతెచాలురా
మేలుకీడులేని బ్రహ్మమగుచు నిలచికదలకున్న యేలుచూరి
కోటియాశలైన పూర్ణనిత్యసద్గురుడెదైవమనుచుజూడరా ॥గు॥

బూటకములు జెందబోకురా హరిగన్నగజము పాటియెరుక
నిల్వబోదురా వాటమైన గురునికరుణ తోటిబయలుగాంచి
నిల్వచోటులేక సర్వము తన తోటిరాగలేచియును
యెచ్చోటికోనేగుచూడరా దానందుదూర తూటులేకసమసి
పోవురా మేటియైనగురునివాక్కు సూటిదప్పకిదియెమదిని
కోటిమాట్లకెరుగుయెరుగు కోటిలింగయాఖ్యపరమ ॥గు॥

పంతువరాళి రాగం జుల్వ తా. **16**

బ్రహ్మమనగ బట్టబయలురా సద్గురుడె పరబ్రహ్మమనుచు
మదినిదెలియరా బ్రహ్మమనగ బట్టబయలుజన్మమరణ
మేమిలేదు కర్మజ్ఞానములునుగాదు నిర్మలంబైన పర ॥బ్ర॥

యంతవారి కలవిగాదురా యిదిసద్గురుని చెంతజేరువారి
కబ్బురా దొంతిమీదయున్నయట్టి ముంతకండ్లమధ్యసన్న
కంతలోన నున్నదీని వింతలెరిగి రంతుమాను ॥బ్ర॥

యెరుకభ్రమలకెల్ల మొదలురా సద్గురునికృపను యెరుకలేని
మరుగుగానరా సరసిజాదులెల్లదీని మరుగుదెలియలేక జనన
మరణవార్ధిమునిగినారు పరుగుయిరుగుతరుగులేని ॥బ్ర॥

అహంభావమేలేదురా అద్యంతరహితమైన అచలమిదియె
చూడరా సోహమనుచుచూచుచుండి కోహకస్వమనుచుగూయు
దేహిదేహమూలరెంటి తెలియకున్న నిర్గుణపర ॥బ్ర॥

నాదుబిందుకళలుగాదురా గురుకరుణదీని పాదుదెలసి
బోధజెందరా రాదుపోదు అదియునేమిగాదు సర్వమైన
యెరుకలేదు సార్వకాలమున్న దేదొనదియెకేవలపర ॥బ్ర॥

నిత్యముక్తిలేమిలేదురా అదినీవటంచు సత్యముచ్చరించ
రాదురా సత్యముగను స్వప్నరీతి జగమునెరుక మాయయనుచు
నిత్యమానందరహిత నిత్యనిరంజనుడుపర ||బ్ర||

సత్తు చిత్తులేమిలేదురా యీపంచభూతాత్మ జగంబెపుడు
గాదురా గుర్తునెరుగుశరీరంబు గుర్తుగాను సత్యమరయ
సత్యసర్వగతస్థాణు నీవునేనుగానిపర ||బ్ర||

పుట్టుచావులెరుగకుండురా దానందుజగతి పుట్టనేలేదుచూడరా
అట్టికోటిలింగమూను గుట్టుదెల్పి రట్టుమాన్పి
నట్టియేలుచూరి కోటేశుడైననిర్గుణి ||బ్ర||

నాదనామక్రియ రా. జుల్వ తా. **17**

యెంతగోప్యమైనది బ్రహ్మకెరుగరాకనున్నది వహ్వా ||యెం||
అంత్యమాదిలేనిది యేభ్రాంతిలేకనున్నది వహ్వా ||యెం||

ఒంటి జంటలేనిది యెపుడొక్కరీతినున్నది
తంటమారి పండితులకు తరముగాకనున్నది వహ్వా ||యె||

యేమిగానిదౌనది యిదియేమిలేకనున్నది
నామరూపులేనిది సనాతనమైయున్నది వహ్వా ||యె||

యెరుకమరపుగానిది తనకెరుక లేకనున్నది
పరమగురుని కరుణఇది యిహపరములకు మీరున్నది వహ్వా ||యె||

పుట్టుచావులేనిది అదియిట్టిదనగరానిది
గుట్టుబట్టబయలుదేల్చరి గురునికోటేశుండది వహ్వా ||యె||

అనగవినగరానిది అది అంతటనిండున్నది
అనయముమది కోటిలింగయ కచలముస్థిరమైనది వహ్వా ॥యె॥

నాదనామక్రియ రా. ఆది తా. **18**

తెలియరాదుసుమ్మీ నిజగురుమహిమ తెలియరాదుసుమ్మీ
కలజాగ్రతలొక్కటియని తెలసితె
నిలకడబయలు నిజముగ యున్నది ॥తె॥

పిండమనగరాదు అది బ్రహ్మాండఖండననరాదు
ఖండాఖండము గాకనంతటను నిండియుండిన నిత్యమితరులకు ॥తె॥

తత్వాతతిగాదు యింద్రియముల మొత్తమనరాదు
సత్తుచిత్తులను సాక్షిగాదు సర్వోత్తములకుగాకిత్తెరవరులకు ॥తె॥

స్థూలమనగరాదు సూక్ష్మ కారణస్ఫూర్తిమూలములుగాదు
కలకాలంబొకగతినుండిరుకు విశాలంబును గాదిదియెవ్వరికి ॥తె॥

నిర్ణయములేదు రక్త శ్వేత వర్ణములుగాదు
సూన్యసూన్యవివర్జితంబగు పరిపూర్ణంబిది యిలదుష్టులకు ॥తె॥

స్ఫురణయనగరాదు యెన్నడు జననమరణములులేదు
ఎరుకమరపులుయేమిగాని సద్గురువరు డేల్చారికోటేశ్వరుకృప ॥తె॥

బూటకములుగాదు జగమెరుకలనెడి మాటవినరాదు
మాటికిదబ్బరపాటిలేమిటికి కోటిలింగమయగోప్యముజనులకు ॥తె॥

మారువ రాగము ఆది తా 19

యింతింతనరానిది నీకరుణేమందును గురురాయ
పంతములుడిగినీ చెంతజేరగ అంతావుత్త బయలాయె ॥యిం॥

స్థూలసూక్ష్మ కారణములనగ భ్రమలీలవట్టిదేమాయ
మూలములేనిగుర్తెరుగు శరీరంబులు యేమిలేదాయె ॥యిం॥

ఖండితముగ యీ అండపిండబ్రహ్మాండంబులు మాయ
నిండుప్రేమ నీకరుణఅంతట నిండిబట్టబయలాయె ॥యిం॥

సతులుసుతులుసోదరులు జ్ఞాతులు యీసంసారంబులు మాయ
సతతమునినుమది హితవుగగొలచినఅతిహితవేబయలాయె ॥యిం॥

సురచిరముఖకేచరగిరి తరుమృగచరాచరంబులు మాయ
గురువర మీకీరుణైనబయలుకును యిరుగుతరుగులేదాయె ॥యిం॥

యిలతోచిన సర్వంబుచూడగా యేమొస్వప్నంబాయె
కలనీకరుణను మేలుకొన్ననిది గలుగుటయే మిథ్యాయె ॥యిం॥

పన్నగద్వాదశిగన్నను లోకములన్నియు సున్నయిపోయె
చెన్నుమీరగ కోటిలింగయకు జన్మము రహితంబాయె

శ్రీరాగం ఆట తా. 20

చెప్పిచూపరాదు సద్గురుని కరుణకు గొప్పకొద్దియులేదు
చెప్పిచూపగరాదుయెరుక యెప్పుడచలమునందులేదని
తప్పకను తనులేకచూచిన చప్పుడేమియులేనిబ్రహ్మము ॥చె॥

వాదభేదములేదు శాస్త్రోక్తర్క వాదములనగరాదు
ఆదిదేవుండైన సద్గురు పాదపద్మము నమ్మికొలచితె
రాదుపోదదిలేదుగుర్తె ఖెదమోదము లేనిబయలును ॥చె॥

కులగోత్రములులేదు గురుతెరుగుదేహములును యేమిలేదు
పొలుపుగను చలిఎండవానల కలకదదిగాఢాగ్ని గ్రాలక
నిలకడైనిలచుంది భయములకులికిపడదీ కేవలాత్మను ॥చె॥

నామరూపములేదు ప్రకృతి ద్వయదాదిగుణములుగాదు
యేమిలేనిది యేమిగానిది యేమొయేమనరాకయెప్పుడు
ఆముకొని అంతటనిండి నిరామయంబై నిలచియున్నది ॥చె॥

యిరుగుతరుగులేదు దేశికునిచే సత్కరుణనొందకరాదు
అరుగకను పెరుగకను తరుగక మరుగకను కరుగకనుయెప్పుడు
మొరుగకను తిరుగకను నంతటతిరముగను నిలచున్నగురుకృప ॥చె॥

పుట్టుగిట్టుటలేదు లేనెరుకబయలున పుట్టెననియనరాదు
దిట్టముగ సద్గురునిగలసి గుట్టుదెలిసినయంత స్వర్గము
బట్టబయలైయుండు యేల్చూరి ప్రభువు కోటేశ్వరునికరుణది ॥చె॥

యేరూపములుగాదు సాధలదీని జూడదెలియగరాదు
నేడుజూడుము కోటిలింగయులేదు అంతట నిండియుండినవాడనే
యీజాడరాకను ఆడిపాడక నిలచియున్నది ॥చె॥

ముఖారి రాగము ఆది తా. 21

యేమిలేదనుచు దెల్పెనమ్మ సద్గురురాయులెంతో
మహానుభావులమ్మ నామరూపులచె నటియించెడిగుర్తు
యీ మూలములేక నెరుగుశరీరము ॥యే॥

భ్రమలెల్లదీసివేసెనమ్మ పరిపూర్ణబోధ క్రమమెల్ల
బోధజేసెనమ్మ యీనరకూపపు సంసారం బనియెడి
శ్రమవిడిపించను నిమిషములో గురు ॥దేమి॥

చూపిచెప్పగరానిదనెనే పరిపూర్ణమునకు
రూపునామములులేవటనెనే చూపరానిదానిచూపి
యీ యెరుకను చూపి చూచినదిరూపణచును యిక ॥యే॥

అన్నిరూపములు యెరుకేననెనే హృదయ కమలమునం
దున్నాదితెలివిజూడుమనెనే యిన్నిభ్రమలకును
యిదిమొదలనుచును వన్నెలమీరినవస్తువజూపిక ॥యే॥

సత్తుచిత్తులుయెరుకేననెనే ఆనందమెరుకే
వుత్తాదిబట్టబయలుండనెనే చిత్తశుద్ధిని జేయుఘనులకు
హత్తిన వైకుంఠంబదిగాకిక ॥యే॥

తెలివివిడచి చూడుమనెనే తెలిసేటిదల్లా
కలవంటిలేని రూపాలనెనే కలకాలము యేకంబైనిలచిన
పలుకులకందని బయలులోన గురు ॥దేమి॥

చావుపుట్టుకలేదటనెనే పరిపూర్ణభావ
మందినవారికెప్పుడనెనే లేనిజగంబులు యేవిధంబులకు
దేవుడు బయలని తెలియుమంతటికి ॥యే॥

గురుమంత్రమెపుడు మరువకనెనే మరచితివేని
నరకమే సిద్ధమౌచుండ నెనే దురుసుగుణము
విడదోలుమింకమది పరమపదంబున ప్రపంచకమెప్వ ॥దేమి॥

గురుడేపరశివుడు సుమ్మియనెనే యేల్చూరికోటేశ్వరుడే
పరమాత్ముడనుకొమ్మనెనే యెరుకను నమ్మిన
వెర్రిమనుజులకు దొరకదుమోక్షము తొలుగకు ॥జగమేమి॥

చేటూపాటూలజెందకనెనే కోటిలింగయ యీ
సూటివిడువకు ముమ్మాటికనెనే తేటపరచి యెరుకేమి
లేదనుచుదెల్పె అచలముస్థిరమని సుమ్మి ॥యే॥

కల్యాణి రా. ఆట తా. **22**

యేమిజెప్పుదునమ్మా సద్గురునీ నేనెట్లుజూపుదునమ్మా
యేమిజెప్పుదునమ్మ యెట్లుజూపుదునమ్మ
నామరూపములేని స్వామిసద్గురుని నే ॥నే॥

తానేమిగాకున్నాడు విశ్వములోన తనుత్రయము:ల
నంటడూ పూనుకనంతట మేనుకులో వెలి
దేనికంటనియు పరదేశికనాధుని ॥యే॥

చూపించరానివాడు యెల్లప్పుడు నిరూపమై
నిలచున్నాడు చూపిచెప్పగరాడు యాపరమాత్ముడు
యేపట్లజూచిన యెడతెగకున్నాడు ॥యే॥

పిలచితె పలుకబోడు సద్గురుమూర్తి తలచితే
మదికందడూ కలకాలమొకరీతిగా నిలచి అంతట
ములుగ్రుచ్చ సందు లేక నిండియున్నాడు ॥యే॥

బూటకములజెందడు యెరుకగు బొమ్మలాట లెరుగ
కున్నాడు హాటకగర్భునకైన శఖ్యముగాడు
కోట్లింగయ్య నేల్చూరి కోటేశ్వరునికృప ॥యే॥

శుద్ధ కాంభోజి రా- అట తా. 23

వట్టిదేరా జననమరణము నిజబోధచే కన్పట్టదు
యీబంధమోక్షము వట్టిదేర జననమరణము పుట్టిగిట్టని
బయలుగనలేకట్టిభ్రాంతేగాని యెన్నడుపుట్టనేలేదు ప్రపంచము ॥వ॥

కర్త లేనికయ్యమేదిరా కర్త లేకను వర్తమానము దెలియ
బోదురా మూర్త కాలములోన సద్గురుసూత్రమెరిగినవారి
కెప్పుడుఅర్ధక్షణమున గజముకలలోపచ్చికనుపడిమేలుకొనువలె ॥వ॥

పుట్టివచ్చెచోటుగనరాదు సకలంబుతనతో పాటురేటే
బాటయునులేదు యెట్లివెతికిన స్వప్నరీతిని యట్లనేతనుదాను
వచ్చెను తట్టునను నిజగురుకృపచే బట్టబయులదిసూచనైతే ॥వ॥

తనకుమూలము యేమిలేదురా తనభ్రాంతిజన్యము
తానునేనని జూచుచుండురా గానుపించితె స్వప్నవింతలు
కాల్పలంబులనేకకోటులు లేనిదియీరీతిగాను
అయోని సంభవమైన జగమిది ॥వ॥

చిత్రరూపులు తోలుబొమ్మలు అచలాబ్ధిలో మృత్పాత్రలు
యీకీలుబొమ్మలు చిత్రరూపుల తోలుబొమ్మల
చేష్టరహితంబైన గురుకృప పాత్రులగుచును
షోడశాక్షరి సత్తుగాపఠియించుచుండిన ॥వ॥

దురుసుగుణముల క్రుళ్లుచున్నాది అరనిమిషబ్రతుకు
తరుచుపేళ్లు బెట్టుకున్నాది గురుతుదేహము యేమిలేదని
గురునివాక్యముచేత నంతట నిరతముండిన
అచలమందున నెరుకనేతెరదీసివేసితె ॥వ॥

నీవునేనని నిక్కుచున్నావు నీకు దశదిక్కులనిండియున్నది
యెరుగకున్నావు కేవలము మనలోను వెలుపల
స్థావరంబగు బయలుగాంచిన నీవునేనిక
నిల్వబోమీ భావమందున సార్వకాలము ॥వ॥

పంచభూతాధారమైనది మంచిశబ్దలు కొంచమయినా
యెంచకున్నాడ వంచనేమియులేక సద్గురు
పంచజేరియు గురుకృపచే పంచదశియను
శస్త్రమును సంధించి కలమేల్కాంచితే యిది ॥వ॥

మూటిలోవెలినిండియుండిన పరమాత్ముడేల్చురి
కోటియాశ్వరు కరుణజెందిన మేటియగు శ్రీగుంటుపల్లి
కోటిలింగయ స్వానుభవమీ సూటిగనుగొని
యెరుకవిడచిన సూరిజనులగు వారికెల్లను ॥వ॥

రేగుప్తి రాగం ఆట తా. **24**

లేనిదెన్నటికేమిలేదు వున్నదానినేమని యనరాదు
యీనిజసూచన నెరిగిసద్గురు కృప
బూనితనువెరుకల మానినవారికి ॥లే॥

బలుశాస్త్రసముదాయములను వేదపఠన మహావాక్యములను
తలపగబ్రహ్మము తానైతిననుమాట
యిలబొంకులచలము నెరిగినవారికి ॥లే॥

ధీసాక్షి నిశ్చయమనుచు దెల్పె దేశికుడిలచోరుడనుచు
దోసద్వయములేని దోవదెల్పెటి నిజ
దేశికు కృపనెరుక దీసినవారికి ॥లే॥

మేరుశాస్త్రము జూపితిరిగే మేరుపొందికకనుమనెపాపి
గారడికనుపించు కనుకట్టువిధమాని
కూరిమిబయలును గురుకృపచేగన్న ॥తే॥

ధరవంధ్యసుతుని కూతురుని దారుపురుషుడుపెండ్లాడుగతిని
పరికింపబయలున యెరుకజగములు నా
తెరగుననుండుట తెలసున్నవారికి ॥తే॥

సోహంసోహంబనెదేది దాని కూహకమణచనింపాది
అహమైనవిశ్వమది స్వప్నగతియాని
ఊహచే పరిపూర్ణముండజూచితెమునుపె ॥తే॥

నిజసాక్షివర్జితపూర్ణభావు భగవంతుడేల్వారి ప్రభువు
కోటేశునీపాదయుగళముమదినమ్మి
నిరతము గురుకృపై నిలచున్నవారికి ॥తే॥

యెరుకమరపులులేనిచోటుదెలియ పరమపదమురాజబాట
సరిగాయిాభువి గుంటుపల్లి కోట్లింగయ్యా
గురుకృపచేగన్న పరిపూర్ణమెరిగితె ॥తే॥

నాటనామక్రియ రా. అది తా. 25

రమణివాకిలిదియ్యగదవే వేగముగాశార్వాణి
వాకిలి దియ్యగదవే రమణివాకిలిదియ్యవె
రాజమార్గము గనవె భ్రమమూలమైన
హృదయపద్మమందున్న దెరుకె ॥ర॥

వాకిలిదియ్యుటకు వైపుదెలియదుమాకు
వైపుదెలియదుమాకు జోకమీఱగ మీకృపలేక
ప్రాణనాథా నాథావాకిలిదియ్యవేర
మ్రొక్కెద భూతనాథా ॥వా॥

నేనా నేతలుపుదియ్య మేనునిర్మలమగు
మేనునిర్మలమగు మానిని రానిపోని దానినీవెరిగేవేగ ॥ర॥

నేనా నేతలుపు దీసె నేర్పుదెలియతరమా
నేర్పుదెలయతరమా పూనివిధాతకైనగాని నీకృపయులేక ॥నా॥

అజ్ఞానమనెడిగొలుసు హంకారమనెడి తలుపు
హంకారమనెడితలుపు ప్రజ్ఞానగంధితాళం విజ్ఞానమనెడిచాత ॥ర॥

విజ్ఞానమనెడిచెయ్యి వేగదయచేయుమాకు
వేగదయచేయుమాకు ప్రజ్ఞానముడిగినేను
పరముజెందెద ప్రాణనాథా ॥నా॥

యిదిగో నిజగురుసూత్ర మిందులోనీవునేను యిందులోనీవునేను
పదపడి బ్రహ్మాండములు పరిహరించి అవ్వలచూడు ॥ర॥

యేమనరాని గురుస్వామి యేల్చూరి గురుస్వామి యేల్చూరి
కోటేశ్వరుని సత్కృపనాకు సమకూడె పరపదము ॥నా॥

బోటిఅంతటనున్న కోటేశ్వరుని యేల్చూరి కోటేశ్వరునిదెలియ
పాటిమీరగ పరబ్రహ్మమైయున్నడదిగో ॥ర॥

సంగరహితుడౌ కోటిలింగమునకు కోటిలింగమునకెగాక
దొంగయోగులకెల్ల దొరకాదీత్రోవప్రాణ ॥నా॥

మేలుకొలుపు భూపాళం ఆట తా. 26

మేలుకనరా జీవజగముల మేల్కొగన
కలనిజవనట్లికిలుగురుపదమరసి బయలును కేవలముగాంచి ॥జీ॥

యాలనీకి యెరుకదుర్భము మూలమెన్నడులేకకలగతి
లీలదోచుప్రపంచమిది మృష చాలగురుకృపచే ॥జీ॥

నీకుకలజగమంత మేల్కొను నీవు నీకలలేనివిధమున
యేకమైనిలచున్న బయలును కేవలముగాంచి ॥జీ॥

దర్పణాంతరమందుబింబము తనకగనపడి చూడమిథ్యగు
చొప్పనిదిగురుకరుణ బయలును చూచివేగిరమూ ॥జీ॥

లేనిమృగతృష్ణికల నుదకముగానుపించినవిధము గనుపడు
మేనుజగములుమృషని నిజగురుధ్యానమొనరించి ॥జీ॥

గరిమవంధ్యకు గలడు సుతుడని నరసిచూచినలేని తెరగున
యెరుకపుట్టుకపద్ధమని నీవెరుగు శీఘ్రముగా ॥జీ॥

శాస్త్రవాసనజిక్కియాత్రలు చాలదిరుగుట గాదుమోక్షము
పాత్రుడై గురుసూత్రమందియు బయలుగాంచికను ॥జీ॥

యీషణత్రయబద్ధమెందుకు యిదియుక్షణభంగురము
యీద్వయదోషరహితముగాంచిగురుచేతొలగుమీకలనూ ॥జీ॥

జననమరణభ్రాంతిచేతను చచ్చిపుట్టుచునజసురాదులు
నిర్మలము గనలేకపోయిరి నీవు నిజముగను ॥జీ॥

యింతవింతలు యెరుకముచ్చట యెంతజెప్పుదు స్వప్నవార్తలు
భ్రాంతిరహితపు గురునిపదముల చెంతకటుజేరి ॥జీ॥

ధరణికోట్లింగయ్యనేలిన గురువరుడు యేల్చూరి
కోటేశ్వరునికృప పరిపూర్ణభావము జెందిమోదమునా ॥జీ॥

బిలహరి రాగము అట తా. **27**

మంగళమనిపాడరే అంగనులారా మంగళహారతులివ్వరే
మంగళంబనిపాడరే సత్సంగముంగము మదినినిల్పి
సంగాసంగములువిడి నిస్సంగులై గురులింగనికి ॥జ॥

అన్నిదిక్కులయందున యెడతెరపిలే కన్నికాలములందున
మిన్నుమన్నగ్నియును జలమునుమారుతము లేమియునుగాకను
వన్నెలన్నియుమీరి అంతటనున్న పరశివమూర్తికిని ॥శుభ॥

ఆకారరహితునకు సాకార నిరాకారహీనునకు
రాకపోకలులేకచెప్పగ రాకచూపగరాకనంతట
యేకమైవిలసిల్లు రాగవిరాగవర్జితునకు ॥జ॥

ఖేదమోదములేకను సదసత్తులందేదిగాకెప్పుడును
ఆదిమధ్యాంతములు సూన్యంబగుచుననయము నొక్కరీతిని
పాదుగనిలచుండి కదలని పరమసద్గురుమూర్తికిని ॥శుభ॥

పుట్టుచావులు లేకను గుంటుపల్లికోట్లింగయ్యనుతాకెను
యిట్టిదట్టిదటంచు దెలియక నెవ్వరికి శఖ్యంబుగాకను
బటబయలైయున్న యేల్చూరిప్రభువు కోటేశ్వరులకును ॥జ॥

బిలహరి రాగం అట తా. **28**

తరుణిమంగళమనరే గురువరునకనిశము ॥తరుణి॥

నిరుపమంబగుపరునకు నిఖలమాయాహరునకు
యెరుకమరపులుగాని పరసత్పురుషునకు నిజపరమగురునకు ॥త॥

లక్షణాతీతునకు జగదాంత విలక్షణఖ్యాతునకు
లక్ష్యలక్షణహతునకు అక్షయాపరమాంమృతునకు
రక్షశిక్షారహితునకు అలక్ష్యునకు సర్వార్ధగతునకు ॥త॥

జ్ఞానవిదారునకు సాక్షిసచ్చిదానంద దూరునకు
నేనుగానిస్థిరునకు నిత్యపరాత్పరునకు మేనెరుకలులేని
యజునకుగానశక్యముగాని గురునకు

జగదాతీతాచారికి కోట్లింగయ్య జన్మమరణహారికి
విగతభ్రాంత్యశరీరికి విజయవిమలాకారికి సగుణనిర్గుణ
రహితుడేల్చురి సద్గురు కోటేశశూరికి ॥త॥

సురటి రాగము అట తా. **29**

ధీరసంతత నిర్వికార నిర్మల నిర్విచార నిత్యనిరాకార
అశరీర సారవిహీన సంసారదూర
యవికార నిర్విషయ ప్రచార నిరాధార మంగళం మంగళం
సద్గురుదేవా మంగళం మంగళం॥

పుట్టిగిట్టకయున్న యట్టివ్యయరహితమైనట్టి
ద్వాదశవస్తుగుట్టు దయబుట్టి అట్టెశిరమున చెయ్యిబెట్టి
జన్మముకడముట్ట యెరుకను విడగొట్టిన ప్రభురాయా ॥మం॥

కాలాకాలమునొక్క లీలనిలచియున్న చాలాకలయెరుకల
కవలయ్యె వేళ మూలములేనిగురుతెరుగు శరీర
మేకాలములేకున్న కీలుదెల్పినతండ్రి ॥మం॥

యెన్నడేమియుగాకున్న బయలందెరుక యున్నదన్నమాటనున్న
పరిపూర్ణమున్నాది స్వప్నమందెన్నోదోచినరీతి
యున్నాడీజగము లేదన్న సద్గురుమూర్తి ॥మం॥

సాటిలేనికృపతోటిబయలునుజూపి పాటియెరుకను గోటమీటి
ధరమేటి కోటిలింగయకు యీసూటినెరిగించిన
దీటులేనేల్చూరి కోటేశ్వరప్రభో ॥మం॥

తత్త్వము 30

యేమిజెప్పదు పరమతత్త్వం బె-దుదోచకయున్నది
యేమిలేకను యేమిగాకను యేమొ యేమనరానిదీ ॥యే॥

వున్నదున్నట్లున్నవారికి వున్నదేతానున్నది
వున్నదేమొవున్నది అది వూహనాశంబైనది॥ ॥యే॥

తానుద్వాదశిగూడిమిగులక తగులబడి తానున్నది
యేదిమరచిన మరచిపోనిది యంతసిద్ధంబైనది॥ ॥యే॥

చూపులేనిది రూపులేనిది సుఖము దుఃఖములేనిది
చూపుచూడక చూచువారికి సులభమైతానున్నది ॥యే॥

శ్రీ సద్గురుభ్యోనమః

అర్ధ కందార్థములు

సద్గురుమూర్తినిగొలచిన సద్గతిజెందుదురు భువిని
సకలజనంబుల్ నిద్దంపుభక్తిచేతను పెద్దలసేవించి గురునిపంచకూ
చేరరసుద్దులెంచకూ బయలందుయెరుకనుంచకూ
గద్దరితనమున కాలముగడుపుచు యిద్దరియెరుకనువిడచి
గురునిపంచకూ చేరారసుద్దులెంచకూ
బయలందు యెరుకనుంచకా॥ 1

యెక్కడగలడు గురుండని కక్కసపడి వెతుకనేల
కలదతడైయా అక్కరకురానితనువుల చక్కగవెలినిండియుండె
సాక్షిగాయీజగము తనకుకీగా యుండియున్నాడా
జాక్షిగా గ్రక్కునయుగములు గడచిపోవగను
చక్కగచూచుచువక్కడెనిలచెసాక్షిగా యీజగము
తనకుకీగా యుండియున్నాడా జాక్షిగ॥ 2

పరిపూర్ణతత్త్వమిదియని అరమరలేకుండజూచి ఆనందముగా
మరపుగల యెరుకలేదని మురియుచుండుమనేమేటిరా
సద్గురునికెవరు సాటిరా చూడరత్నాలమూటరా
గరము శిరముననుఘనముగ మోపియు స్థిరముగయెరుకను
దీసివేసినమేటిరా సద్గురునికెవరుసాటిరా
చూడరత్నాలమూటరా॥ 3

నిత్యంబు ద్వాదశాక్షరి సత్యంబనినమ్మిమనిన సద్గురుమూర్తిన్
మెచ్చుదురె తుచ్ఛజనులును కుచ్ఛితముగ
సాధుజనులమెచ్చునా కుక్కకుళ్ళాయిమెచ్చునా

నక్కనమ్మివెంటొచ్చునా యిచ్చకమాడక యిదినిస్సంకమొ
బొంచున్నదియని బొంకకపలికినమెచ్చునా
కుక్కకుళ్ళాయిమెచ్చునా నక్కనమ్మివెంటొచ్చునా॥ 4

కలగన్నవిధము జగమని యిలజనులకు జెప్పబోవ
యిదినమ్మదురా కులసతిని యింటనుంచుక అలపరసతిపొందు
మోసమందురా తల్లితండ్రిమాటయిందురా
తలదగిలేదాకకందురా పొలుపుగ సద్గురుబోధజెందియిట
సలలిబుద్బుదము సంసును మోసమందురా
తల్లితండ్రిమాటయిందురా తలతగిలేదాకకందురా 5

తనకులసతిరూపంబును ఘనమతులైనట్టి తనదు
తనయులగుణములల్ తనయూరి సాధుజనులను తనసంపద
తనకుజూడ అందమా జనులార గురునికందమా
ఘనవాహనునిచందమా తనపెరటిలో చెట్టిరువుగమందని
ఘనుడు అహల్యనుపొందడె శశివిభుకందమా
జనులారగురునికందమా ఘనవాహనునిచందమా 6

వాటముగ అజునిజంపియు తేటపడగవిష్ణుజంపి తేజముమీరగ
మేటైనశివునిజంపియు ధాటిగశివయోగియైన మేటికీ
బూటకజగమేటికీ సూటిగనుముమ్మాటికి
కోటిమణులకిరీటము తలనిడి దీటులేనిదొరవై వెలిగేటిమేటికీ
బూటకజగమేటికీ సూటిగను ముమ్మాటికి॥ 7

రాజైనిలచినప్పుడు భూజనములవారుజేరి పూజించుగతిగ
తేజముమీరగ సద్గురుబోధనుగని మ్రొక్కిబోధజెంతరా
యెరుకమాన్పేటిమందురా బయలుగనుబోధముందురా

యీజగములలో రాజయోగివై తేజరిల్లుదువు
దేశికుబోధజెందరా యెరుకమానేప్పటిమందురా
బయలూగనుబోధముందురా॥ 8

యేటికిచెడిపొయ్యేదరిల కూటముమానింకనైన
గురిగా యేల్చురి కోటేశుజేరి కొలువుము బూటకములు
జెందకున్న మేలుగా జయమందెదవుచాలగా
యిదిమాయశరీరాలుగా నాటకుడితడిని నమ్మికొలచినను
కోటయాఖ్యుని కోర్కెలెల్ల బహుమేలుగా
జయమందెదవుచాలగా యిదిమాయశరీరాలుగా॥ 9

యెరుకభ్రమచాతనూరక పరిపరివిధములను ఘోరబంధకములచే
పరితాపమందనేటికి పరశివుడైనట్టి గురునిపాదము
చెంతాకుజేరబోదము తీరుసంసారఖేదము దారిగానకను
తప్పులుబల్కెడు క్రూరజనులు కడతేరరు
గురునిపాదము చెంతాకుజేరబోదము తీరుసంసారఖేదము॥ 10

గురుబ్రహ్మ గురుడువిష్ణువు గురుడుపరాత్పరుడు
దేవగురుమూర్తియు సద్గురుడు పరమాత్ముడనుచును
గురుసేవయు మదినినిజముకోరరా సద్గురునిచెంతజేరరా
నీచింతలెల్లదీరురా అరమరశాయక పరమపదము
నీకెరిగించును సద్గురునికరుణమదీ కోరరా
సద్గురునిచెంతజేరరా నీచింతలెల్ల దీరురా॥ 11

గురువరుసత్కృపగలిగిన పరిపూర్ణముజూపిలేని
యెరుకనువివరిం చెరుకనెడల్పయుమది సుస్థిరముగ
పరిపూర్ణబోధజేసురా భవబంధములు గోసురా

భ్రమదీసిపారవేసురా నిరతమొకటిగా నిలచియున్నయా
పరమపదంబేబయలని బోధజేసురా భవబంధములుగోసురా
భ్రమదీసిపారవేసురా॥ 12

వున్నదిబయలందున గురుతెన్నడులేనిదని యూహనెరిగి
గురునిచే మిన్నయగు బోధగొను సంపన్నుడెధీరుడిది
నోటపాడరా తిరిగీపుట్టబోడురా అశరీరి కానరాడురా
మన్ననతో గురుమంత్రమెపుడు మదినెన్ను ఘనునికిక
జన్మములేదనిపాడరా తిరిగీపుట్టబోడురా
అశరీరి కానరాడురా॥ 13

యెరుకేలోకములెల్లను యెరుకేకులగోత్ర రూపులెరుకేసకలం
యెరుకేభ్రమలకుమూలము సురచిరముగ యెరుకవిడచె
సూత్రమూచేకొనుగురుమంత్రమూ జగముత్త మాయతంత్రము
పరమాత్ముండగు గురుకృపచే యీమరుగెరింగినను
తిరిగిరాని గురుసూత్రము చేకొనుగురుమంత్రము
జగముత్త మాయతంత్రము 14

దీపమురీతిగ నీకనుపాపలో వెలుగుచున్న పరమాత్మఖిల
వ్యాపకమదెకనుమందురు రాపులమారిదిదినమ్మరాదురా
నిజముగ నిల్వబోదురా పరిపూర్ణ మెపుడుకాదురా
తేపకుబ్రహ్మం బాపోజ్యోతనకీ పరగోప్యము నెరిగిదినమ్మరాదురా
నిజముగ నిల్వబోదురా పరిపూర్ణ మెపుడుకాదురా 15

యెందుకునిటువెతబొందుట సందియములుమాని వేగ
సద్గురుకరుణంజెందిన స్వర్గము సుజనుల కందముగాసుండి

ముందుగానరా హంకారమెల్లమానరా
సద్గురుడెదైవమానరా యెంధుజూచినను యేకముగా
నిలచుంది బయలుదా నందులెవరుగానరా
హంకారమెల్లమానరా సద్గురుడెదైవమూనరా॥ 16

యెప్పటికినొక్క రీతిగ తప్పకనిలచున్న పూర్ణతత్వమదియునీ
విప్పుడు గురుకృపచేగని తప్పనసేగుమదిమాయాతంతురా
స్వప్నముదోచినంతరా మృగజలమునిజమైనంతరా
వొప్పగసూచన రెప్పపాటునను చొప్పగదెలసిది
చూడకుమాయాతంతురా స్వప్నముదోచినంతరా
మృగజలము నిజమైనంతరా॥ 17

పుట్టనిబయలందున గురుతెట్టులజనియించుదీని గుట్టుగురునిచే
దిట్టముగానెరిగరుగుము తట్టునసేతోడనన్నితప్పకా
పోవునులేచిచెప్పకా యితరులబోధలొప్పకా
పుట్టువంధ్యకును పుట్టినకొమరుడు పట్టణమేలినపగిది
నెరుగుమిదితప్పకా పోవునులేచిచెప్పకా
యితరుల బోధలొప్పకా॥ 18

కర్పూరముశిఖినొకటై గప్పమనుచుమండిమారు
గతిగురుశిష్యుల్ చొప్పదెలసి యెరుకజగం
బప్పుడెవిడనేమిలేకపోయెరా అచలమెసత్యమాయరా
వుపదేశమిదియెచూడరా యెప్పడొకటిగా తప్పకున్న
యిదితప్ప యెరుకతానెప్పుడులేకపోయెరా అచలము
సత్యమాయరా వుపదేశమిదియెచూడరా॥ 19

గురుసూత్రంబిటులుండగ వరయోగులమనుచు యుబ్బి

యోగములెపుడుఁ ధరియించుక పెద్దలమని వరలుచు
భువియందు దిరుగువారలు గురుతెరుగుమింక చోరులూ
బహుమాయవేషధారులూ బారడేసిజడలూరకె బెంచుక
దారెరుగకనే ధీరులమనియెవారలూ గురుతెరుగుమింక
చోరులూ బహుమాయ వేషధారులూ॥ 20

వారలు అచలంబెరిగిన యూరకనే బ్రహ్మననుచు
యుబ్బుదురెభువిఁ క్రూరులువారలు గురునింజారక
నిజగురునిచెంతజేరరా కాసుకైతిరిగేవారురా
భ్రమవర్జితులుకారురా దారులువాచ్యార్థులవినీమదిగోరక
అచలచార్యునిచెంతజేరరా కాసుకైతిరిగేవారురా
భ్రమవర్జితులు కారురా॥ 21

కపటాత్ములు కొందరుగురు వుపదేశముఁచేయుచుందు
రుర్విని తమరీ వుపమానసూచనెరుగక నిపుణులనుచు
నిజముదెలియనేరరూ యెందునకడతేరరూ నిజగురునిజేర
నేరరూ వుపదేశము గురుకృపసూచన రెంటుపము
నెరుంగని చపలులుదెలియనేరరూ
యెందునకడతేరరూ నిజగురునిజేరనేరరూ॥ 22

మంత్రమున సంతుగాడిది మంతనమున దెలసిబుద్ధిమంతులు
నివియూ సంతతనిర్గుణ కందార్థంతరమరసినను
దెలియనందురా తెలియకముక్తిజెందరూ యెరుగారీ
మరుగుకొందరూ తంత్రముఁవడిగల మంత్రమెరుగుకను
యెంతవారలకు యెరుకయు విడిపోదందురూ తెలియాక
ముక్తిజెందరూ యెరుగారీ మరుగుకొందరూ॥ 23

గురుడనగతంద్రిగద తత్ప్రరశిష్యుండన కుమారువలెనిత్యముయా
మరియాదదప్పకను సుస్థిరుచెంతకుజేరి ముక్తిజెందరా
మహదుపదేశమందరా బయలదిగో నీకుముందురా
నిరతమొకటిగానిలచి సద్గురుని చరణకమలములు
మరువకముక్తిజెందరా మహదుపదేశమందరా
బయలదిగో నీకుముందురా॥ 24

పరమపదంబునుదెల్పె వరదాకను జేరిభక్తివందనములుయా
మరుగెరిగి ధిక్కరించిన వరలుబ్దుని దుష్టుడనవచ్చునూ
తలచినదోషమొచ్చును ద్రోహియైమణగిచచ్చునూ
గురునియాజ్ఞమదిగొని విహరించక గురువంచకుడగు
నరునిభ్రష్టుడనవచ్చునూ తలచినదోషమొచ్చునూ
ద్రోహియైమణగిచచ్చునూ॥ 25

దేశికుడెదైవమనుచును యాశ్రితులును బల్కుచుండ
నదిగానక యాదేశికుతిరస్కరించిన దోషాత్మునకెట్లు
భవముతొల్గునూ బద్ధుడైచాలనల్గునూ వానికిసిరితొల్గునూ
దేశికేంద్రునెదిరించపరమ నిర్వాసనైన నిరతిశయమార్గం
తొల్గునూ బద్ధుడైచాలనల్గునూ వానికిసిరితొల్గునూ॥ 26

ఘనగురునిజేరికుమతులు వినయంబున గొలచి
బోధవినిపించవె మాకనిప్రార్థించియు సద్గురుఘనసూత్రంబెరిగి
దూరగర్వులూ భువిలోనక్రూరకర్ములూ
మానారువిషయపర్వులూ వినుగురుడేమెరిగించె దీనినాకును
మున్నెరుగుదుననియెడి చిత్తగర్వులూ భువిలోన
క్రూరకర్ములూ మానారువిషయపర్వులూ॥ 27

యేటికి మనకికసుద్దులు మేటిపరాత్పరుడునైన మేలగుయేల్చురి
కోటేశుచరణయుగళము మాటునవిలచుండి మోక్షమందుమూ
పరిపూర్ణబోధజెందుమూ నిర్దేహులమైయుందుమూ
తేటుగుంటుపల్ కోటిలింగమయ సూటిదియచలాబాటను
మోక్షమందుమూ పరిపూర్ణబోధజెందుమూ
నిర్దేహులమైయుందుమూ॥ 28

సమాప్తము

శ్రీ సద్గురు భ్యోనమః

సదానందయోగి శతకము

గీ॥ దరణి లోపల నలరారు తత్వములకు
నవ్వలైయున్న తత్త్వంబు నెవ్వడెరుగు
శివుడు గురురూపమున వచ్చి చెప్పకున్న
నవ్యతరభోగి శ్రీ సదానంగయోగి

గీ॥ సకల శాస్త్రము లెల్లను చదువువారు
చదువ కున్నట్టి వారును సమముగాదె
గురుముఖంబున ననుభవం బెరుగకున్న
నవ్యతరభోగి శ్రీ సదానందయోగి

గీ॥ సద్గురువు గల్గునట మీద చదువులేల
నిజము నెరిగిన పిమ్మట నిష్ఠయేల
సర్వమును తానెయైయున్న సమముగాదె
నవ్యతర భోగి శ్రీ సదానందయోగి

గీ॥ వేడుకై యుండు ముందర విషయసుఖము
వెనుక బడద్రోయు సంసారవనధిలోన
కాదు సుఖమిది మీసాల మీదితేనె
నవ్యతర భోగి శ్రీ సదానందయోగి

గీ॥ యేమతంబున నుండిన నేమితప్పు
ముక్తి గనువారి కొక్కటి ముద్రపదము
తాను సంకల్ప రహితుడైతేను చాలు
నవ్యతర భోగి శ్రీ సదానందయోగి

గురుగీతలు

క॥ గురుడె బ్రహ్మని విష్ణని
గురుడే రుద్రుడని యాత్మగురుడే యనుచున్
గురు జేరి నమ్మియుండెడి
పరిపూర్ణుల పాదములకు ప్రణమిల్లెదనె

గీ॥ ఆత్మగన్నట్టి దీరుఅహర్నిశాదు
లేమిజేసిన యచటనున్న యెట్లుచనిన
నఘములంట వదెట్లని యంటివేని
నాలుకను నంటునే జిడ్డు నలిననేత్రి

గీ॥ ఆదియునే కావలెననెడి యిచ్ఛకనవద్దు
కాకపోతినను విచారంబువద్దు
అయితిననియెడు దబ్బరలాడవద్దు
మతిని గురువాక్యమెప్పుడు మరువవద్దు

రామస్తవరాజము

సీ॥ సద్గురు ధ్యానాత్మ సంపన్నుడగువాని
  సరికాలి వ్రాత నెవ్వనికిలేదు
శ్రీ గురు శిశ్రూష జేయ నేర్చినవాని
  కొనగోరు బోల నెవ్వనికిలేదు
దేశిక ప్రీతిగా దిరుగ నేర్చినవాని
  చరణ రేణువు సమంబెవరురారు
సతతంబు కారణాచార్యు జేరినవాని
  సరి సహస్రాంశ మెవ్వరునుగారు

గీ॥ దాన మాన చందాయన ధ్యానవిధిత
మంత్ర తంత్రాధ్యయన జపతప
మర్మకర్మ తీర్థయాత్రాదికస్థాన
దివ్య ధర్మలై ఆచార్యు జేరినవాని సమమౌ

సీ॥ బయసిహీనము దుఃఖ బహుళ మాకారంబు
  యెంగిలి మంగళం అంగభూమి
తరనవ్వుల పోతు దేహ స్వరూపంబు
  రోగాల పుట్ట యీ రోత కొంప
భయముల పుట్టిల్లు, పాతకంబుల బొందె
  యము బారి గొట్టె యీ మొలతి యొడల
మల మూత్ర రక్త మాంస మీచెడు డొక్క
  కసుమాల బాములీ కష్ఠ తనువు

గీ॥ తోక పురుగుల గుంట యీతోలుతిత్తి

యిడుము పాటుల కొడిగట్టు యీ శరీర
మందులా కాంచ సౌఖ్యంబు లందగోరి
శుద్ధ పశుప్రాయులైరి యీ జనులు ధాత్రి

సీ॥ తామ్రమృణ్మయ శిలాదారు రూపంబుల
 భావించి పూజించు పామరుండు
పిన్నపెద్దలటంచు వేర్వేర పౌరుస
 సన్మానించి హర్షించు మధ్యముండు
తారతమ్యము లేక దైవమందరియందు
 నున్నవాడని చూచు నుత్తముండు
నీ యుత్తమ శ్లోకు నీశ్వరు దర్శించు
 కన్నవాని నతండు గాంచుచుండు

గీ॥ నట్లుగాదని తోచు నీయఖిల జగము
లందు వేరులేకయునుండు
నా విధము నీవు తెలసి కృత
కృత్యుడవు గమ్ము దీర హృదయా

సీ॥ బ్రహ్మంబు నేనని పలుమారు ననవచ్చు
 బ్రహ్మ బోధ నెరుంగు భావమరుదు
వేదాంత శాస్త్రముల్ విభజింపగావచ్చు
 నాత్మార్థముల్ దెల్పుటవియునరుదు
సర్వంబుయును రోసి సన్యాసిగావచ్చు
 శూన్యమార్గంబులో జూచుటరుదు
అవి బంధమోక్షంబులని చెప్పగావచ్చు
 దానుగా నిలకడ దనరుటరుదు

గీ॥ తనువు నర్థంబు గురునిది యనవచ్చు
దారిమొనసిన లోభంబు దనరు టరుదు
మనసు సామార్థ్య మెరిగెడి మర్మమరుదు
అంత తానయ్యు గాకుండుటదియునరుదు

సీ॥ తెల్లవారగ తొల్లిచల్లని నీటిలో
వాయుకో నొడలెల్ల వనుకువారు
నీరుకావులు గట్టినీళ్ళు దర్భలచేత
సవ్యాప సవ్యముల్ చల్లువారు
బిగుసుగ ముక్కులు బిగియించి గొణుగుచు
మాగను వేయుచు తూగువారు
సాముజేసినయట్లు సాగిలిపడిపడి
ప్రొద్దుకెదురై నిల్వబోవువారు

గీ॥ బిరబిర చెట్లచుట్టును దిరుగువారు
నెయ్యి జిడుగులు నగ్నిలోవేయువారు
వైశ్యదేవాది పూజల వలయువారు
కీర్తనల జేయువారల క్రిందివారు

గీ॥ తల్లిదండ్రి గలరు తగ జన్మజన్మాన
నరయ బంధుమిత్రులట్లుగలరు
తన్నుదెల్పుగురుడు తగదొరకడు భువి
దొరుకుటెల్ల ముక్తి దొరుకుట ధిపా

క॥ యిది బ్రహ్మవిద్య సూత్రము
పదిలంబుగ దీని నెరిగి భావమునందున్
చెదరక మదినే చిత్తము
కుదురుగనే కొల్వనీదు కోర్కెలుదీరున్

గీ॥ కంటి దృష్టిచేతకను విశ్వమెల్లను
దర్పణంబువల్ల తన్నుగనును
ఆత్మతత్వమార్గ మారీతిగనవలె
నార్యదర్పణము నందుభూపా

క॥ ఆలున్ బిడ్డల కొరకై
జాలింబడి ధనముగూర్చి చచ్చినదనుకా
వేళాకోళము నొందును
స్త్రీలోలుండైన వాడు చెడిపోవాడై

గీ॥ చీమునెత్తురుల చేతను చితుకుచుండు
మూత్ర మల సంయుతముపై మురికితోలు
కండయమ్ముల ప్రేవులు నిండియుండు
యిట్టి దేహంబు, అందవస్థేమి చెపుమా

పద్మగురు చరిత్రము

సీ॥ అష్టాంగ యోగంబులన్ని వాచావిన్న
యోగమెచ్చట కామభోగమెచట
ముద్రలైదును వ్రాతమూలముగా విన్న
ముద్రలెచ్చటాత్మ భద్రమెచట

షట్శాస్త్రములు చాల చదివి సంతోషింప
    శాస్త్రమెచట చిత్తచలనమెచట

గీ॥ కాన కారణ గురువర్యు కరుణలేక
గొఱ్ఱెకొదమును చంకలో గొల్లడుంచి
మందవెదకిన చందంబు మహినియందు
పద్మగురుమిత్ర సుచరిత్ర పరమమిత్రా

వెంకటాచల మహాత్మ్యము

సీ॥ పుడమెల్ల దిరిగిన బూడిద బూశిన
    జడలు ధరించిన జపితయైన
నిండారు శాస్త్రముల్ నేర్పుతోజదివిన
    కుంత గోలయు బట్టి మొండియైన
బహువిధద్వరములు ప్రౌఢతజేసిన
    మహిమలు జేయ సమర్థుడైన
భుజతప్త ముద్రలు పొసగధరించిన
    విజన కందరరాశి వెలయునైన

గీ॥ క్రమము తోడుత లింగంబు గట్టుకొన్న
నఖిల బహుమంత్ర సిద్ధుడై యలరియున్న
కర్మ సంసారహేతు వాకరముగాని
నిర్మలంబైన పరమాత్మ నెలవుగాదు

సీ॥ మౌనులైకొందరు మాటలాడనివారు
    కొందరు మంత్రముల్ గొణుగువారు

కొందరు తీర్థయాత్రలందొరగువారు
కొందరాకలముచే గుందువారు
కొందరే ప్రొద్దు లోకులకేడ్చువారును
చలికి వానకు గొందరలుకువారు
తపసులై కొందరు తల్లక్రిందగువారు
ముక్కులు కొందరు మూయువారు

గీ॥ నిన్ని తెరగుల నెందరు నెన్నిపాట్లు
బడ్డ సంసారమేగాని బ్రహ్మబోధమార్గ
మిదిగాదు సర్వంబు మరచితన్ను
సద్గురూక్తంబుగాగన్న జ్ఞానయోగే

సానందోపాఖ్యానం

సీ॥ సంచిత బీజాంశ సంతాపహేతువై
వృక్షంబు నిలచె సమృద్ధిగాను
గునములు క్రూరముల్ కొమ్మను రెమ్మలు
యింద్రియములను ముండ్లు నిమిడియుండు
కరణముల్ పాదముల్ కాంతిగలదలములు
విషయాదులను చిగురు వెలశియుండు
ప్రేమాతిశయమను పెల్లుపూపిందెలు
ప్రారబ్ధమనియెడి ఫలములంద్రు

గీ॥ మొదలు మీదై వృక్షంబు మొనశియుండు
పరమ గురుశస్త్రంబు బట్టిమిగుల
కోర్కెలనియెడి వేళ్ళను గొట్టివేయ

చిత్తమను సంచితమునకు చేటువచ్చు

గీ॥ పెద్దలనగవేరే పెనుగొండ లంతేసి
వారుగారు నట్టివారుగారు
తన్ను తానుగన్న ధన్యులెవ్వారైన
వారెపెద్దలనగ వసుమతీశ

గీ॥ జపతపంబులు వ్రతములు స్నానములను
వైభవంబంది మోక్షంబు వడయలేడు
పిసిరికాయలో పురుగు సంపత్కరంబు
గాను నిర్మించి నశించు కరణినుమ్మి

గీ॥ వలదు దానంబు ధర్మంబువలదు తపము
వలదు జపనిష్ఠవలదు సర్వంబువలదు
కాయ సంతాప మొనరించుగాని
దానముక్తి గలుగునే శంకరభక్తి లేక

ప్రభులింగ శతకము

సీ॥ స్నానంబు జేసినంతనె ముక్తిగల్గునే
నానవే నీళ్ళ మీనంబు లెపుడు
తలక్రిందుగానున్న తప్పునే భవములు
కడుబేల్లు వేలవే గబ్బిలములు
జ్ఞాన మౌనముల మాయాపాయ మగుటెట్లు
వదురునే మత్స్య మచ్చికవికంబు
చలపట్టి శాస్త్రముల్ చదువంగ పనియేమి
చిలుకలు చదువవే చెప్పినట్లు

గీ॥ గాలిగ్రోలంగ నందులోగలదె ముక్తి
పరగవాయువు గ్రోలవే పన్నగములు
కావున గురుకీర్మ సంకల్పకాయులకును
పుడమి నేరీతి నెరుక దానెడశిపొవూ

నవ్యవాడ కోలాహలము

సీ॥ శాస్త్రముల్ చదివినా చదువుగాకేమి
యాశాస్త్రముల్ చిలుకలు చదువవెట్లు
ధరయెల్ల దిరిగినా దిరుగాకేమి
యత్రిమ్మట మృగములు దిరుగవెట్లు
కుడుపు దానుడిగిననుడుగుగాకేమి
యాకుడుపు పరాకెయు లుడుగకెట్లు
యాకాశ పరుడైన నగుగాక యేమి
యా యాకాశమున పక్షులరుగవెట్లు

గీ॥ గాన భక్తిహీనుడైన వాడెంతవాడైన
వాని మానుషంబు లెల్లమిథ్యగాదె
యేకాంబ్ర గురుపాదనలిన
భృంగ సోమనాథలింగా

సీ॥ మాగ్రనిచుట్టుదిరిగి మంచిదనినుతియింప
గానుగ యెద్దేమి గనియె తిరిగి
స్నానము శుచిజేయునేని యేశుచియయ్యె
నిత్యంబు గున్నంకి నీళ్ళనుగ్రుంకే
తలబోడియెనను తత్వజ్ఞుడేనియు

తలబోడిపడుచు తత్వజ్ఞురాలె
సతిగూడమి బ్రహ్మచర్యమే శిఖండి
సతిగూడమి బ్రహ్మచారియగునే

గీ॥ యేమిజెప్పుదు భక్తిపోవ వ్రతంబులు
అగ్నిలోగన నెయ్యి బోసినట్లు
యెన్న నేలనింక నేకాంబ్రు గురుపాద
నలిన భృంగ సోమనాథలింగా

భద్రాద్రి రామశతకము

సీ॥ జలజపత్రమునందు సలిలమంటనియట్లు
అద్దమందున రూపమంటనట్లు
బురద యాకుమ్మరిపురుగు కంటనియట్లు
నాలుకపై జిడ్డునంటనట్లు
భువి చింతపండులో బొప్పరంటనియట్లు
బలుచల్ల వెన్నలోగలయనట్లు
చిత్రభానుండును చీకటంటనియట్లు
ఆకాశమున వాయువంటనట్లు

గీ॥ బ్రహ్మవేత్తలు మాయా ప్రపంచమందు
నఖిలవ్యవహారము జేసినంటకుంద్రు
రమ్యగుణధామ భద్రాద్రిరామ సత్యకామ
కరుణాలలామ లోకాభిరామ

సీ॥ సుతులు లేకుంటె సద్గతులు లేవనిరిగా
తానుధన్యుడైతె తనయులేల

శుకమునీంద్రుడు భార్యసుతుల నార్జించక
వ్యర్థుడై పోయెనా వసుధలోన
ధృతరాష్ట్రునకు దండిసుతులు నూరుగురుండి
తాముద్ధరించిరా తండ్రినెల్ల
భక్తులైనటువంటి భాగవతోత్తముల
కేమిలేకున్నను ముక్తిగద్దు

గీ॥ భార్యపుత్త్రుల పైనింక భ్రాంతియేల
నీపదధ్యాన పరులైన నిర్మలులకు
చక్రధర ధర్మపురిధామ సార్వభౌమ
నరహరీభక్త జనకల్పనాగతల్పా

సీ॥ తొమ్మిది బెజ్జాల తోలుతిత్తె గాని
కాంతిగుల్కెడు వజ్రఘటముగాదు
కడుపులోపల దుర్గంధ వస్తువులెకాని
చందనాగరు సువాసనలు లేవు
నిత్యనిత్యము బాన నీచులూరునెగాని
పునుగు కస్తూరీలు పుట్టబోవు
యిట్టి నీచపు దేహమెల్ల కాలంబు
దాచుకోలేడెంత ధన్యుడైన

గీ॥ యింత మాత్రానికే మూఢులంత పొడవు
నిక్కెదరు నీల్గెదరు మేమెయెక్కువనుచు
చక్రధర ధర్మపురిధామ సార్వభౌమ
నరహరీ భక్తజనకల్ప నాగతల్పా

కౌన్య నవనీతము

గీ॥ సురబోసినకుండను సురతోగడిగిన
శుద్ధిగానట్లు నరుడు కర్మేంద్రియమైన
వాక్కుచే నారాయణ కృష్ణరామ
గోవింద యనిన పాపముల్ బోవునే

ఉ॥ చంకన జింక చర్మమును చక్కనిబెత్తము పావుకోల్లు పై
కుంకుమరేఖ భూతియును కూరిమితోకడుకాయ వస్త్రముల్
సుంకరికొండని రీతినిటు సుందరవేషము దాల్ప నేటికో
పొంకము మీద పద్మగురుభోక్త సుబోధ నెరుంగుచిత్తమా

సముద్ర మదనము

క॥ ఇన్నేల జెప్పవలయును
తన్నే తానెరుగు కొరకు తన కన్యంబై
కన్నది యంతా దబ్బర
నిన్నే నీవెరుగు కొరకు నిక్కంబధిపా

భారతము

గీ॥ తల్లిదండ్రి ఋణము దైవఋషి ఋణంబు
తన్నునెరుగ దీరు తత్వమందు
పరమగురుని సేవ పాటింపకుండెనా
ఋణము తీరదండ్రు రూఢిమునులు

జ్ఞాన మేధ సార సంగ్రహము

చ॥ పశువులు నూరుకోటులును, భవ్యతురంగము లైదుకోటులున్
పసిడియు మేరువంత, కలభంబులు నాలుగు కోటులున్
మహాపురుషులగు విప్రకోటికి, నయముగా దానమొసంగు
పుణ్యముల్
పశుపతి నొక్కసారిగని ప్రస్తుతి జేసినవారి కబ్బగా

పరబ్రహ్మానందబోధిని

క॥ దేహాభి మానభంగము
దేహికి పుట్టింది మిగుల దిరుగుచునిలలో
దేహాది కష్టసుఖములు
దేహికి లేకుండయుండు తెలియుములలన

ఉ॥ కోరికదీర లోనిదురగూరికి, నెమ్మదినుండు చిత్తమె
వ్వారిది వారిదేసుఖము, వాస్తవమున్ మరి అన్యులెవ్వరు
పీరికి సాటిగా బల్కు వెర్రితనంబు, బ్రహ్మతొల్లిబో
ధారతు శిష్యపాద్ములు ధర్మముగా శిరసావహింపడే

శ్రీ కాలవ కోటయ్యగారి పద్యములు

క॥ గురుదూషకు డగువానిని
గురుపుత్త్రుడు గన్నయపుడె గురువరు కరుణన్
పరగగ నాత్మస్నానం
ధరనటు సలుపంగవలయు ధన్యులుమెచ్చన్

సంపంగి మన్న శతకము

కII వినవలె సద్గురువులచే
గనవలె నరచేతి యుసిరికాయయు వలెనుదా
మనవలె బ్రహ్మము దానై
సనకాది ముని ప్రసన్న ! సంపగిమన్నా

కII సన్న్యాసుల మని శాస్త్రో
పన్న్యాసము సేయనందు ఫలమేమి? మన
స్సన్న్యాసము దొరకని యా
సన్న్యాసము కూటికన్న ! సంపగిమన్నా !

కII భావమునం గననేరని
జీవులకిది బీరకాయ చిక్కగు దెలియం
గావశమె సద్గురు దీ
క్షావిధి యొనగూడకున్న సంపగిమన్నా !

కII గురువట యెవరికి గురువో
హరిహరి తన్ను దెలియలేని యాతడు గురువా?
గురువనగా సిగ్గుగదే
శరణాగత సుప్రసన్న ! సంపగిమన్నా !

కII వేషాలెల్లయు భువిలో
గ్రాసాలకే కాక ముక్తి కాంక్షకునేలా
వాసి గలుగు యోగి యథే
చ్ఛాసంచారుఁడు గదన్న ఘనసంపన్నా !

కII తానైనం బరిశుద్ధుడు
మేనైనన్మట్టి బొంకె మేనో తానో
పూనిక జేసెడి తీర్థ
స్నానంబిక నెవరికన్న సంపగిమన్నా!

కII బోధింప దగిన గురువుల
శోధించి తదంఘ్రిజేరి సుస్థిరమతియై
యా ధేయము నాధారము
సాధించిన ముక్తుడౌను సంపగిమన్నా!

శివ ముకుంద శతకము

కII తాటాకులు ద్రిప్పుచు పది
కోటులు చదువంగనేమి గురువాక్యంబుల్
బాటించి తెలియకది యే
ర్పాటౌనా శివముకుంద పరమానందా!

కII ఇది కల్లర ఛీ యన్నా!
వదలక యీ మాయ కడియవచ్చిననేమో
ముదిలంజె వలపు చాలును
పదివేలిక శివముకుంద పరమానందా!

కII తలపున గలిగిన బంధము
తలపున నూడంగ గొట్టి త్రామించవలెన్
ములు ముంట బుచ్చు విధమున
బలి బంధన శివముకుంద పరమానందా!

శ్రీ పోకల శేషాచలార్యుల పద్యములు

గీ॥ యెరుకచేతను, గురుశిష్యులెన్నవలయు
యెరుక తెరదియ్య, గురుశిష్యులెవరు లేరు
జ్వాల కర్పూర న్యాయమై, చనుదలంప
అసి పదాతీత శేషాచలార్య వర్యా.

గీ॥ దేవతార్చన జపహోమ తీర్థయాత్ర
దానధర్మాది క్రతు ముఖ్యతపము జేయు
పుణ్యముల కంటె గురుజేరపూర్ణఫలము
అసిపదాతీత శేషాచలార్య వర్యా.

గీ॥ తనువు గల వారికీ బోధ తరముగాదు
తనువు గల వారికీ బోధ తగదు మరియు
తనువు లేనట్టి వారికీ తత్వబోధ
అసిపదాతీత శేషాచలార్య వర్యా.

గీ॥ దశమి యేకాదశి యను వ్రతము జేయ
మెతుకు దినకున్న దుర్గుణమేలమాను
పుట్టపై గొట్ట నురగంబు గిట్టు టెట్లు
అసిపదాతీత శేషాచలార్య వర్యా.

కుమతి శతకము

క॥ కలకాల మొక్క రీతిగ
జలజాక్షున కైనగాని జరగదు జగతిన్

గల వెన్నెలైన నుండదు
కలకాలము దీని తెలసి గడుపుర కుమతీ.

క॥ నీవకటి దలచి యుండిన
దైవంబింకొకటి దలచు తథ్యముగాగన్
నీ వెపుడు ఫలము గోరక
నీ విధి నెరవేర్ప మేలు నీకగును కుమతీ.

శ్రీ కృష్ణ రుక్మిణి సంవాదంబను సుజ్ఞాన శాస్త్రము

సీ॥ అలకాశి యాదిగా నఖిలతీర్థములకు
గురుపాద తీర్థమే గొప్పగాగ
వరస్వర్గ కైలాస వైకుంఠముల కంటె
గురునిలయమె మహాగొప్పగాగ
హరిహర బ్రహ్మాది సురసంఘమున కంటె
గురుమూర్తియే మహాగొప్పగాగ
ధర సమస్త ప్రసాదంబుల కంటెను
గురును ప్రసాదమే గొప్పగాగ

గీ॥ ఐరమ గురుమూర్తి సేవించు భక్తునకును
బదవు లేటికి మూర్తుల భ్రాంతియేల
సకల తీర్థంబులేటికి జన్మదెచ్చు
జన్మ రహితంబు గురుపద సంభవంబు.

చ॥ గురుడు ననుగ్రహంబొసగ గోరినకాలము బుచ్చరాదు స
త్వరగతి నీయకుండినను దత్తర బెట్టగరాదు సూగురుం

డిరవుగ బోధజేయునెడ నెంతటి కార్యములున్న బోవరా
దరయగ దెల్పకుండినను నాతని నొక్కగరాదు శిష్యుడున్

గురు గీతలు

ప్ర॥ శ్రీ సద్గురు దేవా శిష్యుడు యేవిధంబున గురుసన్నిధిన వుండి చేయవలశిన క్రమంబెట్టిదో దయచేసి శెలవు నొసంగుదురని ప్రార్థిస్తూయున్నాను.

జ॥ 1. ఓరీ శిష్యరత్నమా! గురువు నిత్యము చెప్పినను చెప్పకున్నను ప్రతిదినమును వేదాంత విషయముల యందును గురుహిత కార్యముల యందును ప్రయత్నము చేయవలయును.

2. శిష్యుడు దేహమును బుద్ధిని ఇంద్రియములను మనస్సును బంధించుకొని దోశిలి యొగ్గినవాడై గురువు యే వేళకు నేమి చెప్పునో యని యాతని మోమునే చూచుచు నిలువబడి యుండవలయును.

3. గురువు సన్నిధానమందు గురువుకంటె హీనమగు ఆహారమును బట్టలు వేషము గలవాడై యుండవలయును. గురువున కంటె ముందు నిద్ర లేవవలయును. అతని కంటె వెనుక పరుండవలయును.

4. శిష్యుడు పరుండికాని కూర్చుండిగాని భుజించుచుగాని పెడమోముతో నుండి కాని గురువు మాటకు బదులు మాటనుగాని ముచ్చటనుగాని చేయరాదు.

5. ఆసనమున గూర్చుండి గురుఆజ్ఞ యిచ్చిన యెడల శిష్యుడు తాను నిలబడియు, నిలబడి యిచ్చిన యెడల దా నెదుర్కొనియు బరుగిడుచు నిచ్చిన యెడల దాను వెంబడి బరుగిడుచును దాని గైకొనుటగాని సంభాషణముగాని చేయ వలయును.

6. పెడమోముతో నుండినచో దానెదురేగియు, దవ్వున నున్నచో దాను దగ్గరియు బరుండియున్నచో నమస్కరించియు, నిలబడియున్నచో దాను దాపున నిలువబడియు గురునాజ్ఞను జేయుటగాని మాటలాడుటగాని చేయవలయును.

7. శిష్యుడెల్లపుడు గురుసన్నిధియందు తగ్గిన యాసనశయనము లందుండ వలయును. గురువు కనుబడు చున్నప్పుడు కాళ్లు చాచుకొని కూర్చుండరాదు.

8. గురుని పైన వాదము పెట్టుట, అతని దూషించుట యెచ్చట జరుగునో అచ్చట తాచెవులు మూశికొనవలయును. లేదా వేరొక తావుకు లేచి పోవలయును.

9. శిష్యుడు గురునిపై నపవాదము మోపుటచే గాడిదెగను గురునిందచే కుక్కగను గురుధనానుభవముచే క్రిమిగను, గురుద్వేషముచే కీటకముగను జన్మించును. క్రిమి చిన్న పురుగు. కీటము విషపురుగు.

10. శిష్యుడు రోగాదులచే నస్వస్థుడై యున్నప్పుడు తప్ప తక్కి నప్పుడు గురువునకితరులచే శుశ్రూష చేయించరాదు. తాను కోపముతో యున్నప్పుడును గురువు స్త్రీ సమేతుడై యున్నప్పు

డును అతనికి బూజింపరాదు. బండియందు పోవునప్పుడు పీఠముపై నున్నప్పుడును అచ్చటినుండి దిగి గురువున కభివాదము చేయవలయును.

11. ఎదురు గాలి వీచునప్పుడును డిగుగాలి వీచునప్పుడును సమానాసనములతో గూర్చుండరాదు. గురువు విననప్పుడు అతనిని గూర్చిగాని ఒరుల గూర్చిగాని యేమియు మాట్లాడరాదు.

12. ఎడ్లబండి, గుర్రపుబండి, ఒంటెలబండి, మేడబండ, చాప, రాయి, పలక, నావ వీనిమీద మాత్రము గురువుతో సమానముగా గూర్చుండవచ్చును.

13. గురువునకు గురువు వచ్చినప్పుడు తన గురువు నందువలె నభివాద క్రియను చేయవలయును, అట్లె గురువునింట నుండునప్పుడు తన తల్లిదండ్రులు మొదలగువారు వచ్చిరేని గురువు నానతి లేక వారికి నభివాదము సేయరాదు

14. విద్యాతపములచే గొప్పవారియందును, తన కంటె పెద్దలగు గురుపుత్త్రులందును, గురువుబంధువులందును, పిత్రవ్యుండు మొదలగు తన బంధువులందును గురువు నందువలెనే నడుచుకొనవలయును,

15. గుద్దలితో బావిని త్రవ్విన మానవుడు నీటిని బొందినట్లు గురుశుశ్రూష మొనర్చువాడు గురువు కడనుండు విద్యను బడయును.

16. తల్లిదండ్రులకును, గురువునకును నెల్లప్పుడు ప్రీతిని గలుగ జేయవలయును. వారు ముగ్గురు తనివి నొందిననే సకల తపంబును పూర్తియగును.

17 వారికి ముగ్గురికి శిశ్రూషయే యుత్తమ తపంబని చెప్ప బడినది. వారియనుమతిలేక యే ఇతర పుణ్యకార్యమును చేయరాదు.

18. మాతృభక్తిచే నీభూలోకంబును, పితృభక్తిచే నంతరీక్షమును గురుశిశ్రూషచే బ్రహ్మలోకంబునే పొందుచున్నాడు.

19. శ్రద్ధ గలవాడు తన కంటె తక్కువయైన వారి కడనైనను నుత్తమవిద్యను గ్రహింపవలయును. అంత్యజుని యొద్ద, నుండియైనను నుత్తమ ధర్మమును నేర్వవలయును. తక్కువ కులము వారి నుండియైనను స్త్రీరత్నమును గ్రహింపవలయును.

20. చతుర్విధ శుశ్రూషలు అనగా దేహశుశ్రూష, స్థానశుశ్రూష భావశుశ్రూష, ఆత్మశుశ్రూషలు.

21. గురుపాదోకం పీత్వా, గురోరుచ్ఛిష్ట భోజనం గురుమూర్తి సదాధ్యానం, గురుమంత్రం సదాజపేత్ – అను విధమున గురుపాదోదకమును బానము సేయుచు గురోరుచ్ఛిష్టమును భుజించుచు, గురువును సదా ధ్యానించుచు, గురు మంత్రమును సదా జపించు చుండవలయును.

22. సర్వదేవ స్వరూపుడైన సద్గురువును స్మరియించి ఆ సద్గురు పాదోదకము వలన బుట్టిన యుదక ధారచేత లేక సద్గురు ధ్యాన్నమనెడి గురుపాదోదకముచేత దేహము యొక్క భాహ్యాంతరముల యందలి మైలను కడిగి పోగోట్టుకొని నిర్మలుడై శిష్యుడు స్ఫటిక మణితో సమానుడగుచున్నాడని గురుగీత చెప్పబడెను.

శ్రీ సద్గురు భ్యోనమః

మానసబోధ

1. బంగరువంటిదేహమిది బగ్నముగా మును నీదుముంగిటన్
నింగితెరంగు నిష్కళత నిండివెలింగెడు నాత్మగానకన్
నంగజు బానకీలలకు నార్తివహింపుచు నెల్లకాలమున్
భంగము చెందనేల శిశువౌ పరతంత్రుడవైన మానసా!

2. చదువులు యెన్నితా జదివి సన్నుతికెక్కననేమి యోగముల్
వదలక సల్పితేమి వశుధాదిపదంబు వహించితేమి
సత్క్రతులు సల్పితేమి మనిమాది క్రియ మొనరించితేమి
పదియును రెంటిపైననయు బ్రహ్మముగను వెర్రి మానసా!

3. కలిగిన యంత యాచకుల కన్నము బెట్టుము సర్వజీవులన్
తెలియుము నీవటంచు పరదారల మాతృసమానమెంచుమా
మెలుగుము సాధుసంగముతో వోర్పరివై కుజనోక్తులందమై
చలియకు రేయును బవలు చర్చ నోనర్చు గురోక్తి మానసా!

4. పెక్కు భవంబులన్ కలగి ప్రాకృత పుణ్యవశంబు పెంపునన్
చక్కని మానవాకృతియు సద్గురుస్వామి నొసంగె నిద్ధరన్
మక్కువ దీని తెలసి నిజమైన పదంబెరుగంగ లేక యీ
టక్కరి మాయజాలమున తామునుగంగపనేమి మానసా!

5. నిలకడలేని కాయమిది నిత్యమంచును నమ్మి మానవుల్
ఫలితము బొందగోరి పశుప్రాయులైరి రేపగలొక్క రీతిగ
నిలకడమాని దుర్విషయ నిందిత కార్యము లాచరించుచున్
అలశుడవై కాలకింకరుల గానల పాలగుచుందు్రు మానసా!

6. అరును యేడుమూడు పదియారును ధూమ మెలుంగజేసి సా
కారుడవైయ్యు నాల్గు పరిపాకము గుర్చిచ్చి విరాగమానుడై
ధీరము తోడనైదు పడద్రుంచియు నష్టమతంబు
వారలన్జేరక శ్రీగురానుమతి చింతయెనర్చవె భ్రష్ఠ మానసా!

7. ఋణభయంబు వార్ధక్యము రోగము బీదతనంబు దాస్యమున్
తననిజదేశత్యాగమును తానొరుచేత పరిగ్రహంబు నీ
యెనిమిది తాపముల్ నిలచి యెప్పుడు స్వానుభవంబు
నందు యిం
పెనయగ నీవుజేరిగను మేర్పడు మోక్షపదంబు మానసా!

8 కంటికి కానరాదు నటుగాంచిన నిట్టి దనంగరాదు దా
నంటిన వారులేరు మరి యంటిన నిట్లని చేప్పలేరు సూ
దంటను చోటులేక సకలాండములన్నియు తానెయయ్యు
ముక్కంటికిపై నిరంతరము కాపై వెల్గుచునుండు మానసా!

9. యేడును యేడుయేడుపడచండి పరాక్రమవం తుడయ్యు నీ
వోడకమూడు మూడుమరిమూడును తాడనముంచి ధీరతన్
వీడక ముక్తిసాధనము ధీమతి మోక్షప్రియాంగ నందయ
గూడి చరించుచున్ ధరలోగోప్యముగా పడియుండు మానవా!

10. తనువున దేవునిన్ గనక తాజనుటేలను దివ్య దేశముల్
తన నిజమాదిగా దెలసి మది తత్పరతన్ చలనంబు లేక
ననయము నాత్మసన్నిహిత మారయజేసి చిదంబరంబునన్ చ
లనము లేక తాలిమితో మార్గము చూచు చుండు మానసా!

11. యెరుక శరీర మిట్టిదని యేర్పడ నీమదిలోన గాంచి యా
యెరుకను సన్నుతించి నిజమిచ్చట గన్గొని నిర్మలుండవై
యెరుకను బారజిమ్మి గుణమేమియునులేని పదంబునందు నే
మరకన్ మౌనివై నియత మార్గమునందు చరించు మానసా!

12. చచ్చిన వారికేలనిక చావక నుండెడి వారలేడ్చిరో
యెచ్చట నుండి వచ్చె తగనచ్చటికేగక నుండ నేరుదురో
నిచ్చయ మార్గముల్ దెలసి నిజవ సత్వము నెందుగల్గనో
నిశ్చలతన్ తగనచ్చట న్నిలచి గనుంగొను ముక్తి మానసా!